# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, ఆగస్టు 25, 2014

**MONDAY, THE 25TH AUGUST, 2014**

14వ శా.స. 2 వ సమావేశం, వాల్యూం–2 నంబరు–6

**14TH L.A. II– SESSION, VOL— 2 NO -6**

శక సంవత్సరం–1936, భాద్రపద – 3

**3- Bhadrapada, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(14వ శాసన సభ)
(రెండవ సమావేశము :  ఆరవ రోజు )

**సోమవారం, ఆగస్టు 25, 2014**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

--------------

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| | | | పుట సంఖ్య |
| 1. | సభ సమావేశం (ఉ.9.00 గం.లకు) | .... | 5 |
| 2. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానములు | .... | 6–38 |
| 3. | జీరో అవర్ | .... | 38–46 |
| 4. | 2014–15 ఆదాయ–వ్యయాల పట్టిక (బడ్జెట్) పై చర్చ కొనసాగింపు | .... | 46–99 |
| 5. | సభ వాయిదా | .... | 99 |

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**MONDAY, THE 25TH DAY OF AUGUST 2014**

**(THE HOUSE MET AT 9.00 A.M WITH**
**HON'BLE SPEAKER IN THE CHAIR)**

*  *  *

శ్రీ భూమా నాగిరెడ్డి (నంద్యాల) : (మైక్ లేకుండా) అధ్యక్షా, ఒక చిన్న విన్నపం.

మిస్టర్ స్పీకర్ : చెప్పండి.

శ్రీ భూమా నాగిరెడ్డి: అధ్యక్షా, గతవారం రోజుల నుంచి సభలో వేడి వాతావరణం కనిపిస్తుంది. సభ ఇలా జరగాలంటే మాత్రం రాబోయే రోజుల్లో చాలా కష్టంగా ఉంటుంది. ఈ సభకు వారు వచ్చినా, మేం వచ్చినా కూడా ప్రజా సమస్యలను చర్చించడానికే ఇక్కడికి వచ్చాం. మీరు కూడా ఇంతకు ముందు బాగా నవ్వుతుండేవారు. మీరు స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత ఇటువైపు నవ్వు మొఖమే పెట్టడం లేదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నేను అప్పీల్ చేస్తున్నాను. అప్పీల్ చేయడానికి కూడా మీరు అనుమతించరా? నేను స్పీకర్ గారిని కోరుతున్నాను.

(ప్రభుత్వ చీఫ్ విప్ నుంచి అంతరాయం)

తప్పులు అటువైపు నుంచి, ఇటువైపు నుంచి జరుగుతున్నాయి. ఇరు పార్టీల సభ్యులను కూర్చోబెట్టి చర్చ కొనసాగేలా చూసే బాధ్యత స్పీకర్‌గా మీపై ఉంది. ఇరు పక్షాలను ఒక తాటి మీదకు తెచ్చి ఇరుపక్షాలనూ కూర్చోబెట్టి సభ సజావుగా నడిచే బాధ్యత మీరు తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: నాగిరెడ్డి గారూ, నాకు కొంచెం బాధ ఉన్న మాట వాస్తవమే. మీరు సహకరించి సభావ్యవహారాలు సజావుగా జరుపుకొనేందుకు, సభ హుందాగా నడిచేందుకు నేను పదే పదే అప్పీల్ చేశాను. మీరు కూడా నా ఛాంబర్‌కు వచ్చారు. చాలా సార్లు ప్రత్యేకంగా పిలిపించి మాట్లాడాను. అందుకని అటు వైపు, ఇటువైపు పొరపాట్లు జరిగాయంటున్నారు. అలాంటి పొరపాట్లతోబాటు ఏమైనా అన్‌పార్లమెంటరీ కామెంట్స్ ఉంటే రికార్డుల నుంచి తొలగిస్తామని, సభ జరుపుకొందామని చెప్పాను. కానీ కొన్ని సమస్యలు వచ్చాయి. Let us

forget it. సభావ్యవహారాలలో క్వాలిటీ, క్వాంటిటీ ఉండాలని, ప్రజాసమస్యలకు సంబంధించిన అంశాలు కాబట్టి మీరందరూ సహకరిస్తే బాగుంటుంది. It will be good for everybody.

శ్రీ భూమా నాగిరెడ్డిః అధ్యక్షా, రాబోయే రోజుల్లో తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

మిస్టర్ స్పీకర్ః మీరందరూ సహకరించండి. అందరం కలసి సభను సజావుగా జరుపుకొందాం.

శ్రీ భూమా నాగిరెడ్డిః అధ్యక్షా, ప్రొసీడింగ్స్‌లో ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం రానందుకు కొంత బాధాకరంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ః ప్రొటెస్ట్ చేయడానికి మీకు అవకాశమిచ్చినా కూడా ప్రతిపక్ష నాయకుడి చుట్టూ మీరందరూ ఉంటే ప్రొటెస్ట్ ఎలా చేస్తారో చెప్పండి. మీ నాయకుడు మాట్లాడడానికి కూడా మీరు అవకాశం ఇవ్వకుంటే ఎలా? Recollect the past. మాట్లాడడానికి మీరంతా సహకరించాలి. House should be in order. Let us forget it. Everybody has to co-operate with the business of the House. Now, we will go to the Question Hour.

(Interruptions)

అది మీ పొరపాటు. So, let us go to Question Hour.

**Q. Nos. 99 (51) and 72 (52) have been postponed at the request of the Members.**

**Now, Q. No. 215 (53) Minister for Transport, Roads and Buildings.**

ప్రశ్న నెంబరు.215 (53)

**సర్వశ్రీ ఆదిమూలపు సురేష్, గొట్టిపాటి రవికుమార్, పోతుల రామారావు, ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 2012లో ప్రమాదాల వల్ల, రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్యలో రాష్ట్రం మూడవ స్థానంలో ఉందన్న విషయం వాస్తవమేనా; జిల్లా వారీగా అట్టి ప్రమాదాలు, మరణాలు సంఖ్య వివరాలు ఏమిటి;

ఆ) దేశ వ్యాప్తంగా ఆటో రిక్షా ప్రయాణికుల ప్రమేయం ఉన్న ప్రమాద మరణాలు 25 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయన్న విషయం వాస్తవమేనా;

ఇ) ఆటో రిక్షాల ఓవర్‌లోడింగ్ అనేక ప్రమాద మరణాలకు దారి తీస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) ఈ బెడదను అరికట్టడానికి ప్రత్యేకించి ఆటో డ్రైవర్లపై రవాణా శాఖ అధికారులు ప్రారంభించిన చర్యలేమిటి;

ఉ) రాష్ట్రంలో ఇప్పటికీ బస్ అనుసంధానం లేని గ్రామాల సంఖ్య ఎంత; జిల్లా వారీగా ఆ వివరాలు ఏమిటి?

**రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ సిద్దా రాఘవరావు) :**

అ) 2012 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ రోడ్డు, రవాణా, రహదారుల (ఎంఓఆర్‌టిహెచ్) మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం, రోడ్డు ప్రమాదాల సంఖ్య పరంగా దేశంలో తమిళనాడు, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక తరువాత ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉంది. మొత్తం మరణించిన వ్యక్తుల సంఖ్యలో ఉత్తరప్రదేశ్, తమిళనాడు తరువాత ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉంది. జిల్లా వారీగా అట్టి ప్రమాదాలు, మరణాల సంఖ్య వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, 2012లో ఆంధ్రప్రదేశ్‌లో మరణించిన 14,964 వ్యక్తులకు గానూ, ఆటో రిక్షాల కారణంగా 2,139 మంది వ్యక్తులు మరణించడం జరిగింది. ఇది 2012లో మొత్తం మరణాలలో 14 శాతంగా ఉంది. ప్రమాద మరణాల విధాన వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. శాఖ వద్ద జిల్లా వారీ వివరాలు లభ్యంగా లేవు. పోలీసు శాఖ డేటాను నిర్వహిస్తున్నది.

ఇ) అవునండీ

ఈ) రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను నివారించే ఉద్దేశంతో, ప్రభుత్వం అనేక ప్రారంభ చర్యలను తీసుకుంటున్నది. వీటిని సభా సమక్షంలో ఉంచడమయింది.

ఉ) ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 19,625 గ్రామాలకు గానూ, రాష్ట్రంలోని 5,790 గ్రామాలకు బస్ అనుసంధానం లేదు. జిల్లా వారీగా అనుసంధానం లేని గ్రామాల సంఖ్య వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

**శాసనసభ ప్రశ్న నం.215లోని (అ) ఖండానికి సమాధానం**

రోడ్డు ప్రమాదాలుః వాటా శాతంపరంగా అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలు

| **మొత్తం ప్రమాదాల సంఖ్య** | | |
|---|---|---|
| వరుస సంఖ్య | రాష్ట్రం/యుటి | 2014 |
| 1. | తమిళనాడు | 13.8 |
| 2. | మహారాష్ట్ర | 13.5 |
| 3. | మధ్యప్రదేశ్ | 10.4 |
| 4. | కర్ణాటక | 9.1 |
| 5. | ఆంధ్రప్రదేశ్ | 8.7 |

| మొత్తం మరణించిన వారి సంఖ్య | | |
|---|---|---|
| వరుస సంఖ్య | రాష్ట్రం / యుటి | 2012 |
| 1. | ఉత్తరప్రదేశ్ | 11.7 |
| 2. | తమిళనాడు | 11.7 |
| 3. | ఆంధ్రప్రదేశ్ | 10.8 |
| 4. | మహారాష్ట్ర | 9.6 |
| 5. | రాజస్థాన్ | 6.9 |

ఆధారంః 2012, కేంద్ర ప్రభుత్వ రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ

అవశేష ఆంధ్రప్రదేశ్‌లో జిల్లావారీగా ప్రమాదాల వివరాలు క్రింద విధంగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదాలను తెలిపే పట్టికః

| వరుస సంఖ్య | జిల్లాలు | 2012 | | |
|---|---|---|---|---|
| | | ప్రమాదాలు | మరణాలు | గాయపడినవారు |
| 1. | శ్రీకాకుళం | 987 | 296 | 1634 |

| | | | | |
|---|---|---|---|---|
| 2. | విజయనగరం | 1109 | 313 | 1513 |
| 3ఎ. | విశాఖపట్టణం (రూరల్) | 800 | 337 | 1159 |
| 3బి. | విశాఖపట్టణం (సిటీ) | 1439 | 384 | 1063 |
| 4ఎ. | తూర్పుగోదావరి | 1786 | 636 | 2253 |
| 4బి. | రాజమండ్రి(అర్బన్) | 551 | 177 | 452 |
| 5. | పశ్చిమగోదావరి | 1669 | 639 | 1883 |
| 6ఎ. | కృష్ణా | 1442 | 443 | 2119 |
| 6బి. | విజయవాడ సిటీ | 1600 | 376 | 1446 |
| 7ఎ. | గుంటూరు (రూరల్) | 1282 | 518 | 1406 |
| 7బి. | గుంటూరు (అర్బన్) | 807 | 244 | 775 |
| 8ఎ. | చిత్తూరు | 1406 | 600 | 1857 |
| 8బి. | తిరుపతి (అర్బన్) | 692 | 215 | 955 |
| 9. | ప్రకాశం | 1413 | 526 | 1480 |
| 10. | నెల్లూరు | 1660 | 528 | 1827 |
| 11. | కడప | 1423 | 534 | 1985 |
| 12. | అనంతపురము | 1457 | 650 | 2272 |
| 13. | కర్నూలు | 1530 | 580 | 2273 |
| **మొత్తం** | | **23053** | **7996** | **28352** |

శాసనసభ ప్రశ్న నెం.215లోని (బి) ఖండానికి సమాధానం

రోడ్డు యూజర్ కేటగిరీలు (మరణించిన) ః అఖిల భారత మరియు ఆంధ్రప్రదేశ్ పోలిక

| **కేటగిరి** | **ఆంధ్రప్రదేశ్** | **అఖిల భారత** |
|---|---|---|
| పాదచారులు | 1,535 | 12,031 |
| సైకిలు | 609 | 6,600 |
| ద్విచక్ర వాహనాలు | 3,176 | 35,767 |
| ఆటోరిక్షాలు | 2,139 | 7,573 |
| కారు/టాక్సీ/వ్యాన్/ఇతర లైట్/మీడియం మోటారు వాహనాలు | 2,363 | 24,082 |
| ట్రక్కులు | 1,663 | 18,524 |
| బస్సులు | 1,028 | 11,105 |

| | | |
|---|---|---|
| ఇతర మోటారు వాహనాలు | 1,564 | 17,728 |
| ఇతరములు | 887 | 5,298 |
| **మొత్తం** | **14,964** | **1,38,258** |

* అంకెలు 2012 సంవత్సరానికి

శాసనసభ ప్రశ్న నెం.215లోని (డి) ఖండానికి సమాధానం

1. ఎపిఎస్ఆర్‌టిసి సహకారంతో చట్టబద్ధంకాని, రక్షణ లేని ఆటోరిక్షాలతో సహా కాంట్రాక్టు శకటాలను నడుపుతున్న వారిపై నిఘా పెట్టడానికి ప్రతి జిల్లాలో ప్రత్యేకించి నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయడమయింది. ఈ విభాగం కట్టడిలేని చట్టబద్ధంకాని, రక్షణ లేని ఆటో రిక్షాల నిర్వహణలో ఉన్న ప్రాంతాలలో నిర్దిష్టంగా కేంద్రీకరిస్తున్నది.

2. 2013–14 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలో ఆటోరిక్షాలపై 34,904 కేసులను నమోదు చేయడం జరిగింది.

3. 2013–14 ప్రస్తుత సంవత్సరంలో ఆటో రిక్షాలపై 22.08.2014 వరకు 13,732 కేసులను నమోదు చేయడం జరిగింది.

4. 2014 జూలై నుండి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తూ, రోడ్డు భద్రతను మెరుగుపరచి ప్రమాదాలను తగ్గించేందుకు అనేక ప్రారంభ చర్యలను చేపట్టడం జరిగింది.

5. బ్రీత్ అనలైజర్లని, స్పీడు లేజర్‌గన్ సేకరణ, మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై ప్రత్యేక దాడులు, అతివేగం, ప్రతి నెల 3 రోజుల పాటు రోడ్డు భద్రతా అవగాహన సదస్సులు, రోడ్డుపై ప్రమాదకర ప్రదేశాలను బాగు చేయడం, కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద డ్రైవింగ్ ట్రైనింగ్ సంస్థ, వాహన తనిఖీ కేంద్రం ఏర్పాటు మొదలగునవి కార్యాచరణ ప్రణాళికలో చేరి ఉన్నాయి.

6. రూ.36 కోట్ల పెట్టుబడితో రేణిగుంట–రాయలచెరువు రోడ్డుపై రేణిగుంట నుండి కడప వరకు ఒక డెమో కారిడార్‌ను అభివృద్ధి చేయటానికి ప్రపంచ బ్యాంకు సహాయం చేసిన రోడ్డు సెక్టార్ ప్రాజెక్టును రవాణా, పోలీసు, వైద్య, ఆరోగ్య శాఖల ద్వారా ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ చేపడుతున్నది.

శాసనసభ ప్రశ్న నెం.215లోని (ఇ) ఖండానికి సమాధానం.

| జిల్లా | జిల్లాలలో గ్రామాల సంఖ్య | బస్సు అనుసంధానం లేని గ్రామాల సంఖ్య |
|---|---|---|
| నెల్లూరు | 1200 | 107 |
| ప్రకాశం | 1691 | 141 |
| చిత్తూరు | 3604 | 286 |
| అనంతపురము | 989 | 226 |
| కడప | 978 | 369 |
| కర్నూలు | 775 | 76 |
| గుంటూరు | 1720 | 171 |
| కృష్ణా | 980 | 245 |
| పశ్చిమ గోదావరి | 845 | 279 |
| తూర్పు గోదావరి | 1321 | 447 |
| విశాఖపట్టణం | 3073 | 2270 |
| విజయనగరం & శ్రీకాకుళం | 2449 | 1173 |

శ్రీ ఆదిమూలపు సురేష్ (సంతనూతలపాడు): అధ్యక్షా, ఈ రోజు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేకంగా దాని గ్రావిటీ, ప్రమాదాలను ఏ విధంగా నిరోధించాలనే విషయంపై ఈ అంశాన్ని సభ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ప్రశ్న అడిగాను. మంత్రి గారు కూడా ఓపికగా మేం అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పినందుకు ధన్యవాదాలు. కానీ ముఖ్యంగా ప్రధానంగా చెప్పేదేమంటే, రోడ్డు భద్రతతోబాటు రోడ్డు ప్రమాదాల గురించి చెప్పారో వాటిలో మన రాష్ట్రంలో 29 నుంచి 30 శాతం ఉన్నాయి. మంత్రిగారు మాట్లాడుతూ 2012లో 14 శాతం ప్రమాదాలు జరిగాయన్నారు. ఆటోరిక్షా ప్రమాదాల గురించి నేను ప్రధానంగా అడిగాను. మంత్రిగారు చెప్పిన అఖిల భారత లెక్కల ప్రకారం 7573 ప్రమాదాలు 2012-13 సంవత్సరానికి కావున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లెక్కలుగా భావిస్తున్నాను. ఆటోరిక్షాల ప్రమాదాలను మరణాలను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. అందువలన ప్రధానంగా కొన్ని సమాధానాలు రావల్సిన అవసరముంది. ఎందుకంటే ఈ ప్రమాదాలలో ప్రధానంగా డ్రైవర్ రిలేటెడ్ ఇష్యూలు, వెహికల్ రిలేటెడ్ ఇష్యూలు, రోడ్డు రిలేటెడ్ ఇష్యూలు, ట్రాఫిక్ రిలేటెడ్ ఇష్యూలు చాలా ఉన్నాయి. మీరు కూడా వైద్యరంగం నుంచి వచ్చినవారే. ప్రమాదాలు సంభవించిన తరవాత మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారు. If we cannot do anything then it is not good. Wherever medical assistance has to be given, that has also not being given. మనమందరం దాని మీద ప్రధానంగా దృష్టి పెట్టాల్సిన అవసరముంది.

మంత్రి గారు సమాధానం చెబుతూ యాక్షన్ ప్లాన్ తెలియజేశారు. సంవత్సరానికి ఒకసారి భద్రతా వారోత్సవాలు లేకపోతే వంద రోజుల కార్యక్రమం కాకుండా ప్రాజెక్ట్ మోడ్‌లో వ్యవస్థలను ఏర్పాటుచేయవలసిన అవసరముంది. మంత్రి గారు సమాధానమిస్తూ రూ.36కోట్లతో రేణిగుంట-రాయలచెరువు రోడ్డుపై రేణిగుంట నుంచి కడపవరకు డెమో కారిడార్‌ను ఏర్పాటుచేయడానికి ప్రతిపాదన పంపిస్తున్నామని చెప్పారు. చాలా చోట్ల డి.పి.సి.లలో ఆర్టీవోలలో సైంటిఫిక్ టెస్టింగ్ ట్రాక్స్, వాహనాల కండిషన్ పరీక్షించడానికి వ్యవస్థలు, అధునాతన పరికరాలు లేవు. ట్రాక్ టెస్టింగ్ ట్రాక్స్, టెస్టింగ్ పిట్స్ ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. ఏదో ఒక ప్రత్యేక కారిడార్ ఏర్పాటుచేసి అయిపోయిందనుకుంటే కుదరదు. మనకు చాలా చట్టాలున్నాయి. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం రోడ్ సేఫ్టీ కౌన్సిల్స్ పెట్టాలి. పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రోడ్లు భవనాల శాఖ, ట్రాఫిక్ విభాగాలతో అనుసంధానం చేయాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేలో భాగస్వామ్యమున్న తెలుగుదేశం పార్టీయే రాష్ట్రంలో అధికారంలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వంలోని ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖలో చాలా పథకాలున్నాయి. అందులో రోడ్డు భద్రతకు ఎంత బడ్జెట్ కేటాయించారో సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

...

నేను ఏవైతే చర్యలు చేపట్టమని అడిగానో దాని మీద ప్రత్యేకంగా కన్సల్టెన్సీ సర్వీసు ద్వారా ఒక ప్రాజెక్టు లాగా ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయడానికి మంత్రి గారి వద్ద ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా? భారత ప్రభుత్వం నుంచి చాలా ఫండింగ్ ఉంది. ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కు రోడ్ సేఫ్టీ సెల్ ఉంది. దాని ద్వారా ట్రైనింగ్ ప్రోగ్రామ్ కింద ఏవైనా ఖర్చు చేయడం జరిగిందా? హైవే యాక్సిడెంట్ రిలీఫ్ స్కీము కింద చాలా మందికి అంటే not only for Government పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్ అండ్ బీ శాఖలు కాకుండా రెప్యూటెడ్ ఎన్‌జిఒ ఆర్గనైజేషన్స్‌కు........(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Please ask specific question.

డా.ఆదిమూలపు సురేష్: నా నియోజక వర్గంలో నేషనల్ హైవే-5 ఉంది. అక్కడ దొడ్డవరప్పాడు అనే గ్రామానికి తూర్పువైపున ఎస్సీ పాలెం ఉంది. పడమటి వైపున గ్రామం ఉంది. అక్కడ ప్రమాదాల్లో చాలా మరణాలు సంభవిస్తున్నాయి. అది చాలా సెన్సిటివ్ పాయింటు. ఇప్పటికీ సంవత్సరానికి 10 నుంచి 12 మరణాలు సంభవిస్తున్నాయి. అంటే నెలకు ఒక్కరు ఖచ్చితంగా చనిపోతున్నారు. మంత్రి గారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే కనీసం ఇక్కడ ఆర్‌ఒబి గానీ లేదా హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి ఏదైనా ప్రతిపాదనను పరిశీలించమని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. భారత ప్రభుత్వం నుంచి ఏయే స్కీముల ద్వారా ఎంత మొత్తం వస్తున్నదో చెప్పమనండి.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా బ్రహ్మాండంగా ప్రిపేర్ అయ్యారు. దాంట్లో మాకేమీ అభ్యంతరం లేదు. కానీ ప్రశ్నలు స్పెసిఫిక్‌గా అడిగితే మంత్రులకు చెప్పడానికి వీలవుతుంది. డిబేట్ సమయంలో ఏమి మాట్లాడినా పరవాలేదు గానీ, ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీస్ గానీ, క్వశ్చన్స్ గానీ నేరుగా అడిగితే సమాధానం చెప్పడానికి వీలవుతుంది.

శ్రీ సిద్దా రాఘవరావు(దర్శి): గౌరవ సభ్యులు సురేష్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మేము అధికారంలోకి వచ్చాక ఆటో రిక్షాల ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి దానిమీద స్పెషల్‌గా నిఘా పెట్టి ఆర్టీసీ ప్రాంగణాల దగ్గర ఒక మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు దీని మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మేము అధికారంలోకి వచ్చాక రవాణా భద్రతకు సంబంధించి ఒక కమిటీ వేసి సేఫ్టీ సెలబ్రేషన్స్ కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేసి పోయిన నెలలోనే నాలుగు రోజులు చేయడం జరిగింది. ఇది కేవలం ఒక సారి చేసి వదిలివేయడం కాదు. మేము ఒక నిర్ణయానికి వచ్చాము. ప్రతీ మూడు నెలలకొకసారి రాష్ట్రంలో అన్ని ఏరియాల్లో నాలుగు రోజుల పాటు సేఫ్టీ సెలబ్రేషన్స్ జరపాలి, ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నాం. తప్పకుండా భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవాళ్లను గానీ, వేగంగా వాహనాలను నడిపే వాళ్లను గానీ అదుపు చేసేందుకు గాను ప్రత్యేకంగా ఇద్దరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లను ఎలాట్ చేయడం జరిగింది. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం సహకరిస్తుంది. దాంట్లో భాగంగా అధికారులకు కూడా తగు ఆదేశాలిచ్చి ఈ ప్రమాదాలను తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము. మేము అధికారంలోకి వచ్చి 74 రోజులు మాత్రమే అయ్యింది. భవిష్యత్తులో గట్టి చర్యలు తీసుకోవడానికి సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్(పొన్నూర్): అధ్యక్షా, మంత్రి గారు వారి సమాధానంలో ప్రమాదాల్లో రాష్ట్రం 5వ స్థానంలోనూ, చనిపోయిన వారిలో 3వ స్థానంలో ఉన్నామని చెప్పారు. జిల్లాల వారీగా చూస్తే 5 జిల్లాల్లో ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ముఖ్యంగా తూర్పుగోదావరి, అనంతపూర్, కర్నూలు, గుంటూరు ఈ 5 జిల్లాల్లో చాలా ఎక్కువ యాక్సిడెంట్స్ జరిగిన సంఘటనలున్నాయి. కాబట్టి ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ప్రత్యేకమైన డ్రైవ్ చేపడతారా అని అడుగుతున్నాను. అదే కాకుండా ఎక్కువ మంది ఆటో రిక్షా ప్రమాదంలో చనిపోయిన వాళ్లున్నారు. టూవీలర్స్ మీద వెళ్లేవాళ్లు ఎక్కువగా చనిపోతున్నట్లు ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలుస్తోంది. కాబట్టి దీని మీద ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రి గారు చెప్పాల్సిన అవసరముంది.

ముఖ్యంగా ఈ యాక్సిడెంట్స్ హైరిస్కు రోడ్ల మీద నేషనల్ హైవేస్ కొన్ని స్టేట్ హైవేస్ కొన్ని..... ఉదాహరణకు గుంటూరు - నారాకోడూరు మధ్య చూస్తే అక్కడ ఇంజనీరింగ్ కాలేజీలు ఎక్కువగా ఉన్న కారణాన యాక్సిడెంట్లలో పిల్లలు స్పాట్‌లో చనిపోయిన సంఘటనలు చాలా వున్నాయి. కాబట్టి ఏవైతే హైరిస్కు రోడ్లు గానీ, హైరిస్కు జోన్లు గానీ ఏవైతే ఉన్నాయో వాటి మీద ప్రభుత్వం, పోలీసు శాఖ, ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంటులు కలిపి ఏదైనా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. రోడ్డు సేఫ్టీ వీక్ క్రింద ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం ఒకటి, రోజువారీ పర్యవేక్షణ చేయడం రెండోది. బయట దేశాల్లో ఎవరైతే హైస్పీడులో డ్రైవ్ చేస్తున్న వాళ్ల మీద పర్యవేక్షణ అంటే ఎవరైనా పరిమితికన్నా ఎక్కువ స్పీడులో వెళ్లితే వాళ్ల మీద చర్యలు తీసుకునే విధానాన్ని మనం చూస్తున్నాం. కాబట్టి ఎక్కడైతే హైరిస్కు జోన్లు గానీ, రోడ్లు గానీ ఉన్నాయో వాటి మీద ఏమన్నా ప్రత్యేకమైన డ్రైవ్ పెడతారేమో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గొట్టిపాటి రవి కుమార్(అద్దంకి): స్పీకర్ సార్, మీద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చేదేమంటే మంత్రి గారు చెప్పిన వివరాలు సంఖ్యాపరంగా వాస్తవానికి దగ్గరగా ఉన్నా ఆచరణలో మాత్రం కింద గ్రామ స్థాయిలో గానీ, జిల్లా స్థాయిలో గానీ చర్యలు మాత్రం శూన్యంగా ఉన్నాయి. రోజుకి 41 మందికి పైగా యాక్సిడెంట్స్ ద్వారా చనిపోతున్నారు. మా నియోజక వర్గంలో ముఖ్యంగా అద్దంకి-నార్కేట్‌పల్లి హైవే గానీ, నేషనల్ హైవేలో గానీ రక్తం తడవని రోజు లేదు. ప్రతీ రోజు కూడా ప్రమాదాలు చూడని రోజులు లేవు. ఇంత భారీయెత్తున యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. దీని మీద చర్యలు తప్పకుండా తీసుకోవాలి. యాక్సిండెంట్స్ పూర్తి స్థాయిలో నివారించగలగాలి. లైసెన్సులు ఇచ్చేటప్పుడే బ్రోకర్ల ద్వారా లైసెన్సులు కాకుండా ప్రతీ ఒక్కరూ లైసెన్సు ఇచ్చేటప్పుడు మనం టెస్టులకు హాజరయ్యి మనం డ్రైవ్ చేసి అర్హులైతేనే లైసెన్సులు తెచ్చుకునే విధానాన్ని చేపట్టాలి. అదే విధంగా యాక్సిడెంట్స్ చేసిన వాళ్లు సులభంగా తప్పించుకుంటున్నారు. యాక్సిడెంట్స్ చేసిన తరువాత కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకుని మరలా తిరిగి యాక్సిడెంట్స్ చేస్తున్నారు. వాళ్లకు ఎక్కువ మొత్తంలో ఫైన్ వేసి వాళ్ల లైసెన్సులు రద్దు చేయాల్సిన అవసరం ఉంది. హైవేల మీద రిఫ్రెష్‌మెంట్ సెంటర్లు ఎక్కడా లేవు. ప్రతీ పది కిలోమీటర్లకు బ్రహ్మాండంగా బార్ షాపులు లైటింగ్‌తో ఉంటున్నాయి. హైవేల మీద బార్ షాపులను పూర్తిగా నిషేధించాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్) : అధ్యక్షా, సభకు నమస్కారం. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తప్పనిసరిగా హైవే మీద బార్లు, రెస్టారెంట్లు, వైన్ షాపులు తీసేస్తే చాలా వరకు యాక్సిడెంట్స్ తగ్గుతాయి. మనం హైవే మీద వెళుతుంటే బార్లు మంచి ప్రామినెంట్‌గా మంచి లైటింగ్‌తో ఆకర్షిస్తున్నాయి. ఒకట్రెండు సార్లు నేను కూడా కొన్నాను. మనమే అట్రాక్ట్ అయ్యే పరిస్థితిలో వుంటే ట్రాన్స్‌పోర్టు వెహికిల్ డ్రైవర్లు, క్లీనర్లు ఆకర్షింపబడకుండా ఉండలేరు. మన పోలీస్ వ్యవస్థ, ట్రాన్స్‌పోర్టు వ్యవస్థ, ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు మూడు కలిస్తేనే రోడ్డు

ప్రమాదాలు తగ్గుతాయి. తప్పనిసరిగా ఇది మీరు ఆలోచించవలసిన విషయం. మిగతా సభ్యులు చెప్పిన విషయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

శ్రీ పోతుల రామారావు(కందుకూరు): స్పీకర్ సార్, రోడ్డు ప్రమాదాల్లో స్కూలుకు వెళ్లే పిల్లలు ఆటోల్లో వెళుతూ ప్రమాదానికి గురైన సంఘటనలు, స్కూలు బస్సులు ప్రమాదానికి గురైన సంఘటనలు చాలా వున్నాయి. అందువలన ఏదైనా జోనల్ ఏర్పాటు చేసి ఆ జోన్‌లో స్కూల్ జోన్‌లో గానీ, మిగతా జోన్స్‌లో గానీ కొన్ని వాహనాలను నిషేధించే అవకాశం ఉందేమో పరిశీలించాలని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే ట్రాన్స్‌పోర్టు అథారిటీ, పోలీస్ పెట్రోలింగ్ ఈ రెండింటిని అనుసంధానం చేసి డెమో ప్రాజెక్టు లాగా కాకుండా ప్రతీరోజూ వీటిని గమనించి యాక్సిడెంట్‌ను నివారించే పథకాన్ని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేస్తారా? చాలా ప్రాంతాల్లో నేషనల్ హైవేస్‌లో స్కూలు బస్సులు, కాలేజీ బస్సులు వెళుతుంటాయి. కాబట్టి టోల్‌గేటు దగ్గర అటువంటి బస్సులకు ప్రత్యేకించి కన్సెషన్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉందా అని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఆటోల జీవనాధారం పోకుండా వారికి మీటరింగ్ ఏర్పాటు చేయడం ద్వారా యాక్సిడెంట్లు జరుగకుండా, వాళ్ల జీవనభృతి కోల్పోకుండా చూసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ సిద్దా రాఘవరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు డి.నరేంద్ర గారు, జి.రవికుమార్ గారు, పి.విష్ణు కుమార్ రాజు గారు, రామారావు గారు అడిగిన ప్రశ్నలకు సంబంధించి, ప్రతి జిల్లాలో బ్లాక్ స్పాట్స్‌ను ఏబీసీ కేటగిరీగా విభజించి పోలీసు మరియు ఆర్ అండ్ బి శాఖల సహకారంతో ఐడెంటిఫై చేస్తున్నాము. అట్లాగే ఆటో రిక్షాలను కట్టడి చేసి, భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా యాక్సిడెంట్లను తగ్గించడానికి మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లను పెంచి ఎక్కడికక్కడ చెక్ చేస్తూ ఇబ్బంది లేకుండా చూడాల్సిన పరిస్థితి ఉంది. దానిని తప్పకుండా చూస్తాం. అట్లాగే సభ్యులు రవికుమార్ గారు అడిగినట్లు అవసరమైతే యాక్ట్‌ని మార్పు చేసి ఇబ్బంది లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాం. అట్లాగే హైవేస్ మీద బార్ అండ్ రెస్టారెంట్స్ గురించి సభ్యులు శ్రీ పి. విష్ణు కుమార్ రాజు గారు మాట్లాడారు. హైవేస్‌లో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్ల విషయంలో ఎక్సైజ్ శాఖతో చర్చించి ఏ విధంగా చేయాలో ఆలోచించి ప్రజలను కాపాడుకోనే పద్ధతిలో ప్రభుత్వం ముందుకు వెళుతుంది. అట్లాగే సభ్యులు రామారావు గారు స్కూల్ బస్సుల గురించి అడగటం జరిగింది. మొన్ననే స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటు చేసి అర్హతలేని బస్సులు, ఫిట్‌నెస్ లేని బస్సులను గుర్తించి దాదాపు 1250 స్కూల్ బస్సులను సీజ్ చేయడం జరిగింది. దీని మీద ఎప్పటికప్పుడు మేము మోనెటరింగ్ కూడా చేస్తున్నాం. భవిష్యతులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు దీని మీద కట్టుదిట్టమైన చర్యలను తీసుకొంటూ ఇటు విద్యార్థులను అటు ప్రజలను కాపాడుకునే విధంగా ఈ డిపార్ట్‌మెంటు ముందుకు వెళుతుందని తెలియజేస్తున్నాను.

అట్లాగే ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన పనిచేస్తున్న స్టేట్ రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీలను నియమించి, ఆ కమిటీలో మెడికల్ అండ్ హెల్త్, ఆర్ అండ్ బి, పోలీస్ ఈ మూడు శాఖలను ఇన్వాల్వ్ చేసి, బ్లాక్ స్పాట్స్‌ను ఐడెంటిఫై చేస్తాము. ఎక్కడికక్కడ రేడియం పెయింట్స్‌ను ఉపయోగించడం ద్వారా స్పీడ్ బ్రేకర్స్ ఉన్నాయనే ఇండికేషన్‌ని ఇచ్చే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ఒక కార్యక్రమం తర్వాత మరొకటి చొప్పున పనులను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నాం. ప్రతి నెల సేఫ్టీ వీక్ సెలబ్రేషన్స్ జరుపుతూ అన్ని ప్రాంతాల్లో అవగాహనను కల్పించే విధంగా ఆదేశించడం జరిగింది. ఏదైనా యాక్సిడెంట్ జరిగినట్లయితే ఆ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేస్తున్నాం. అలాగే నేషనల్ హైవేస్‌లో ఉన్న బ్రాందీ షాపుల తొలగింపుకు సంబంధించి ఎక్సైజ్ శాఖతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చిస్తాం.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు 'హామీ ఇవ్వండి సార్' అన్నారు)

తప్పకుండా నేను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని విషయాలను చర్చించి దాని మీద ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎ.సురేష్ 'దొడ్డవరప్పాడు రోడ్డు సార్ ' అన్నారు)

సభ్యులు శ్రీ ఎ.సురేష్ గారు ఏదైతే దొడ్డవరప్పాడు రోడ్డు గురించి ప్రస్తావించారో అక్కడ ఉన్న సమస్యలను కూడా ఐడెంటిఫై చేసి భవిష్యత్తులో అక్కడ ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా చర్యలను తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారూ.. ఇంత మంది సభ్యులు చెప్పడంలో ప్రధాన కారణమేమంటే, the issue is very serious. అది ఓవర్ లోడింగ్ కావచ్చు, ఓవర్ స్పీడింగ్ కావచ్చు, Drunk and Drive కావచ్చు, స్లీప్‌లెస్ డ్రైవింగ్ కావచ్చు, ఇన్‌డిసిప్లీన్ కావచ్చు, అన్‌ట్రెయిన్డ్ కావచ్చు, వేల మంది ప్రాణాలను కోల్పోతున్న విషయం వాస్తం. దానిని సీరియస్‌గా తీసుకొని necessary remedial action తీసుకోమని నేను కూడా సలహానిస్తున్నాను.

**ప్రశ్న నెం.57 (54) శ్రీ రాజగోపాల్ శ్రీరాం, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచార తెలియజేస్తారా:**

అ) ప్రభుత్వం ఎన్ఆర్‌హెచ్ఎం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో ట్రౌమా కేర్ సెంటర్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా అయితే, ఆ వివరాలేమిటి?

ఆ) జగ్గయ్యపేటలో ట్రౌమా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్)**

అ) లేదండీ.

ఆ) లేదండీ.

శ్రీ శ్రీరాం రాజగోపాల్(జగ్గయ్యపేట) : అధ్యక్షా, మేము ఏదైతే ట్రౌమా కేర్ సెంటర్ కావాలన్నామో, మంత్రిగారు లేదండీ అని సమాధానం చెప్పారు. కానీ ట్రౌమా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా మేము మంత్రి గారిని కోరుతున్నాము. ఎందుకంటే మా ప్రాంతంలో యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. ఇంతకు ముందే సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాలతోపాటు కృష్ణా జిల్లాలో కూడా యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. మా ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం, చుట్టు ప్రక్కల ప్రఖ్యాతిగాంచిన దేవాలయాలు ఉండటం వలన బాగా రద్దీగా ఉంటుంది, అలాగే నేషనల్ హైవే కూడా మా నియోజకవర్గం నుండి వెడుతోంది. అందువలన ట్రౌమా కేర్ సెంటర్ కావాలి. ఎందుకంటే ఏదైనా యాక్సిడెంట్ జరిగితే 75 కిలో మీటర్ల దూరంలో ఉన్న విజయవాడకు వెళ్లవలసి వస్తోంది. ఏదైనా సీరియస్ అయినప్పుడు సరైన ట్రీట్‌మెంట్ తీసుకునే అవకాశం లేదు. కాబట్టి ట్రౌమా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయమని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

అదే విధంగా మా జగ్గయ పేటలో ఉన్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసి, వైద్య విధాన పరిషత్ క్రిందకు వచ్చే విధంగా 50 పడకల ఆసుపత్రిగా మార్చమని కోరుతున్నాము. అదే విధంగా మా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న భర్తీ కాని డాక్టర్ మరియు సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాము. అదే విధంగా మా జగ్గయ్య పేటు ఆసుపత్రిలో ఉన్న ఖాళీ స్థలంలో షాపులను నిర్మించినట్లయితే ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్‌లో ఎటువంటి ఎంప్లాయిమెంటు లేకపోవడం వలన, ఎక్స్‌రే ప్లాంట్ దగ్గర టెక్నీషియన్ లేడు, అంబులెన్స్ ఉన్నదిగానీ డ్రైవర్ లేడు. ఈ విధంగా ఔట్‌సోర్సింగ్‌లో సిబ్బందిని నియమించుకోవడానికి అవకాశం లేకుండా ఉంది. అదే షాపులను నిర్మించుకోవడం ద్వారా ఆదాయం వచ్చినట్లయితే మా ఆసుపత్రి ద్వారా ఎమర్జెన్సీ మెడిసిన్‌ని

మెయింటైన్ చేయడం గానీ, ఔట్‌సోర్సింగ్ విధానంలో కొంతమంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనను గౌరవ మంత్రి గారికి నేను సమర్పిస్తాను. అది ఎలౌ చేయమని మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే చిల్లకల్లు ప్రాంతంలో ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఇవన్నీ కూడా మంత్రి గారికి పూర్తిగా సవివరంగా సమర్పిస్తాను. ఇవన్నీ చూసి మంత్రి గారు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్.టి.ఆర్ హెల్త్ కేర్ అనే క్రొత్త పథకాన్ని తీసుకొస్తున్నారు. చాలా సంతోషం. మేము ప్రభుత్వాన్ని మంత్రి గారిని ఒక్కటే కోరుతున్నాము. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులతో పోటీగా ఉండే విధంగా, ఎందుకంటే, ఎన్.టి.ఆర్ గారి పేరున ఏదైతే హెల్త్ కార్డులను జారీ చేయబోతున్నారో ఆ కార్డుల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా అన్ని హంగులు ఉండే విధంగా, ఎందుకంటే ఈ రోజు కార్పోరేట్ ఆసుపత్రుల్లో కొన్ని కొన్ని కేసులను మాత్రమే చూస్తున్నారు. చాలా కేసుల్లో పేదవాళ్ల డబ్బులను చెల్లించడం చాలా కష్టమవుతోంది. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రులను స్ట్రెంథెన్ చేసి, చాలా చోట్ల పీజీ చేసిన డాక్టర్లు ఉండటం లేదు. వాళ్ల చెప్పే ముఖ్యమైన కారణమేమంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్కువ జీతాలను చెల్లిచడం, కార్పోరేట్ ఆసుపత్రులు ఎక్కువ జీతాలను చెల్లించడం. అందువలన ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేయడానికి ఆసక్తిని చూపించడం లేదు. (మైక్ కట్ అయ్యింది)

డా.ఎం.ఎస్.దేశాయ్ తిప్పారెడ్డి(మదనపల్లి) :అధ్యక్షా, మొదటిగా మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఎన్ఆర్‌హెచ్ఎం క్రింద ప్రతి హైవేలోనూ 100 కిలో మీటర్లకు ఒక చోట ట్రౌమా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తీర్మానాన్ని చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ ఎయిడ్‌తో ఏర్పాటు చేసే ఈ కార్యక్రమం, ఇంతకు ముందు సభ్యులు మాట్లాడినట్లు ఎక్కువ యాక్సిడెంట్లు హైవేల్లో జరుగుతున్నాయి. అవి ఎక్కువ ఫెడరల్ యాక్సిడెంట్లు అవుతున్నాయి. ట్రౌమా కేర్ సెంటర్లను ప్రతి 100 లేక 150 కిలో మీటర్లకు ఒక చోట ఎందుకు ఏర్పాటు చేయడంలేదో మంత్రిగారు చెప్పాలి. అలాగే చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి గానీ, చిత్తూరు – పలమనేరు మధ్యన గానీ ట్రౌమా కేర్ సెంటరును ఏర్పాటు చేయాలని ఒకసారి తీర్మానం చేశారు. అది ఎందుకు జాప్యమవుతుందో చెప్పాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము. అలాగే మదనపల్లి డివిజనల్ హెడ్ క్వార్టర్‌లో 100 బెడెడ్ ఆసుపత్రి ఓవర్ లోడ్ ఉంది. ఇప్పటికే 120 నుండి 130 బెడెడ్ ఆక్యుపెన్సీ ఉంది. దానిని 200 బెడెడ్‌గా ఎప్పుడు కన్వర్ట్ చేస్తారని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కామినేని శ్రీనివాస్(కైకలూరు): అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న ఎన్ఆర్‌హెచ్ఎంలో ట్రౌమా కేర్ సెంటర్ ఉందా అంటే ఎన్ఆర్‌హెచ్ఎంలో లేదండీ. దేశంలో అత్యధికమైన మరణాలు యాక్సిడెంట్ల ద్వారా జరుగుతున్నాయని భావించి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 100 percent sponsored పద్ధతిలో 13 సెంటర్లను మంజూరు చేసింది. అవి నేషనల్ హైవే-5 మరియు నేషనల్ హైవే-7 మీద ఉన్నాయి. శ్రీకాకుళం, టెక్కలి, విశాఖపట్నం, తుని, రాజమండ్రి, ఏలూరు, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, కర్నూలు, పెనుగొండ, అనంతపురం. ఈ సెంటర్లలో ఆరు ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ క్రింద, మరో ఆరు సెంటర్లు డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ క్రింద ఒకటి ఇపిహెచ్ క్రింద ఉన్నాయి. ఇవేమిటంటే, మొత్తం అంతా వాళ్లే స్పాన్సర్డ్. ఇందులో మూడు కాంపోనెంట్సు ఉన్నాయి. బిల్డింగ్, ఎక్విప్‌మెంటు, మ్యాన్ పవర్. మ్యాన్ పవర్ స్పెషలిస్టుల షార్టేజ్ కొంత ఉన్న మాట వాస్తవమే. ఇందులో 11 సెంటర్లు ఫంక్షనింగ్ చేస్తున్నాయి. 2 సెంటర్లు ఫంక్షనింగ్ చేయడం లేదు. అవి నాయుడుపేట, పెనుకొండ వీటిని పిపిఏ మోడ్‌లో చేయాలని ఆలోచిస్తున్నాం. ఇవి మూడు లెవల్స్‌లో ఉన్నాయి. లెవల్ వన్, లెవల్ టు, లెవల్ త్రీ. లెవల్ వన్ మన రాష్ట్రంలో ఒకటే ఉంది. అది నిజాంసులో ఉంది అది ఇక్కడికి వెళ్లింది. ఇప్పుడు లెవల్ టు మరియు లెవల్ త్రీ మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు క్రొత్తగా రాష్ట్రంలో రిమ్స్ ఒకటి, అలాగే గుంటూరులో ఓల్డ్ స్టూడెంట్స్ పెట్టిన పాదిలి బిల్డింగులో ఈ లెవల్ వన్‌ని ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది.

**ప్రశ్న నెం.120 (55)**

**సర్వశ్రీ ఎస్.అమరనాథరెడ్డి, గడికోటి శ్రీకాంత్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, కాకాని గోవర్ధన్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఎం.ఎల్.ఏలు.**

**గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగుల జీతాలను పెంచటానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

...

శ్రీ ఎస్.అమర్‌నాథరెడ్డి (పలమనేర్): అధ్యక్షా, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాంటి వారు ప్రభుత్వోద్యోగులు. ఈ రోజున నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. డీజిల్, పెట్రోల్ మరియు గ్యాస్ ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. అదే విధంగా మొన్నటి వరకు మనతో కలిసి ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తోన్న ప్రభుత్వోద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనాలను పెంచుతామని అక్కడి ప్రభుత్వం ప్రకటించడం కూడా జరిగింది. అదే విధంగా మన రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగుల వేతనాలను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించమని నేను ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారిని మరియు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పి.ఆర్.సి.కి సంబంధించిన నివేదికల ఆధారంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతి పది సంవత్సరాలకొకసారి కేంద్ర ప్రభుత్వం సవరణలను చేయడం పరిపాటి. పి.ఆర్.సి.కి సంబంధించిన ఏదైతే పదవ వేతన సవరణ సంఘం ఇచ్చిన నివేదిక ప్రకారం 1.7.2013వ తేదీ నాటి నుంచే ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వం సిఫార్సులను అమలు చేసి ఉద్యోగుల జీతభత్యాలను పెంచాల్సి ఉండేది. పి.ఆర్.సి.కమీషనర్ శ్రీ అగర్వాల్ గారు రాష్ట్రం ఉమ్మడిగా ఉన్న రోజుల్లోనే, అంటే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉన్న కాలంలోనే గవర్నర్ గారికి పి.ఆర్.సి. నివేదికను రెండు రాష్ట్రాల్లో అమలుచేయాలని సిఫార్స్ చేయడం జరిగింది. వేతన సవరణ సంఘం మార్చి మాసం 15వ తేదీ నాడు గవర్నర్ గారికి నివేదికను సమర్పించడం జరిగింది. సాధారణ ఎన్నికల అనంతరం పి.ఆర్.సి. ఇచ్చిన నివేదికను అమలుచేయవల్సిందిగా సిఫార్స్ చేస్తూ రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు గవర్నర్ గారు పంపించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగస్తులకు జీతాల పెంపు అంశాన్ని పొందుపర్చడం కూడా జరిగింది. పి.ఆర్.సి. నివేదికను యధాతథంగా అమలుచేస్తామని వారు చెప్పడం కూడా జరిగింది. అదే విధంగా వారానికి ఐదు రోజుల పనిదినాల విషయం గానీ, మహిళా ఉద్యోగుల విషయంలో చైల్డ్ కేర్ లీవ్‌ను రెండు సంవత్సరాలకు పెంచడం కూడా జరుగుతుందనే అంశాలను తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చడం జరిగింది. అయితే పి.ఆర్.సి.కి సంబంధించిన ఏ అంశాలను బడ్జెట్ నందు ప్రతిపాదించలేదనే అంశాన్ని తమరు ఒకసారి గుర్తించమని సభాముఖంగా కోరుతున్నాను. పి.ఆర్.సి.లో కనీస వేతనం రూ.15,000/- లకు తగ్గకుండా ఉండేటట్లు కూడా గౌరవ మంత్రి వర్యులు చూడాలని కోరుతున్నాను. గత పి.ఆర్.సి.లో సీనియర్ ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని ఈ పి.ఆర్.సి.లోనైనా న్యాయం జరిగేట్టుగా చూడవల్సిందిగా గౌరవ మంత్రి గారిని వేడుకుంటున్నాను. ఏది ఏమైనప్పటికి ఉద్యోగుల వేతనాలకు సంబంధించిన పి.ఆర్.సి.ని యధాతథంగా అమలుచేస్తుందా, లేదా అనే విషయాన్ని ప్రభుత్వం సూటిగా చెప్పాలని కోరుతున్నాను.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు మాసాల కాలం అయింది. కానీ ఈరోజు వరకు ఆ ఫైల్‌కు మోక్షం లభించిందో, లేదో తెలియదు గానీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వోద్యోగస్తులందరూ ఆశగా పి.ఆర్.సి. అమలు గురించి ఆశతో ఎదురుచూస్తున్నారు. నిత్యావసరవస్తువుల ధరలు పెరగడంవల్ల ప్రభుత్వోద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తప్పకుండా సత్వరమే పి.ఆర్.సి. అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, యు.జి.సి. గ్రాంట్ క్రింద పనిచేసే ఉద్యోగుల విషయంలో ఉద్యోగ వయో పరిమితిని **60** నుంచి **62** సంవత్సరాలకు పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? అన్ని అంశాలకు సంబంధించిన వివరణను ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి): అధ్యక్షా, ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును **58** నుంచి **60** సంవత్సరాలకు పెంచాం కాబట్టి ఏ ఇతర సమస్యలు ప్రభుత్వోద్యోగులకు లేవు అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం మూలాన ప్రభుత్వోద్యోగులు పడుతున్న ఇబ్బందులను గమనించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ఎన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా సత్వరమే నెరవేర్చాలనే ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉన్నట్టుగా కనబడడం లేదు. ఎన్నికల సమయంలో ప్రతి ప్రభుత్వోద్యోగికి పి.ఆర్.సి. సత్వర అమలుతోపాటు ఇంటి స్థలం మరియు ఆ స్థలంలో ప్రభుత్వ ఖర్చుతో ఇంటి నిర్మాణం కూడా చేసి ఇవ్వడం జరుగుతుందనే హామీని ప్రభుత్వం మరచిపోకుండా అమలుచేయాలని కోరుతున్నాను. ప్రభుత్వోద్యోగుల విషయంలో ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం సత్వరమే అమలుచేయాల్సి ఉంది. ప్రజలకు ప్రభుత్వానికి ఉద్యోగులు ఒక వారధిగా ఉంటారు. ప్రజాబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు రాజ్యాంగేతరశక్తులతో జతకట్టి ప్రభుత్వోద్యోగులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా బెదిరింపులకు గురిచేస్తున్నారు. దీన్ని అరికట్టాల్సిన అవసరముంది. ఎవరైతే సరైన రీతిలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికకాబడతారో వాళ్లు ఉద్యోగులను ఏదైనా ప్రశ్న అడిగే హక్కు ఉంటుంది గానీ బెదిరింపులకు గురిచేయడం సమంజసం కాదు. రాజ్యాంగేతర శక్తులు రాష్ట్రంలో పెత్తనం చెలాయిస్తున్నాయి. రాజ్యాంగేతర శక్తులను నివారించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానికుంది. ఎన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన హామీలన్ని ప్రభుత్వం సత్వరమే అమలుచేయాలని, అందులో భాగంగా ప్రతి ఉద్యోగికి ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతోందని చెప్పిన ఇంటి స్థలంలోనే ప్రభుత్వ ఖర్చుతో ఇంటి నిర్మాణం కూడా చేపట్టాలనే ప్రభుత్వ హామీని కూడా సత్వరమే అమలుచేయాలని సభాముఖంగా కోరుకుంటున్నాను.

శ్రీ యనముల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు మూడు ప్రశ్నలను స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది. అందులో మొదటిది పి.ఆర్.సి. అమలుకు సంబంధించిన అంశం. పి.ఆర్.సి. నివేదిక ప్రభుత్వానికి అందిన మాట వాస్తవం. ప్రభుత్వం నివేదికను ఎగ్జామిన్ చేస్తోంది. సత్వరమే నివేదికను ఎగ్జామిన్ చేసే ప్రక్రియ పూర్తిచేసిన తరువాత పి.ఆర్.సి.లోని అంశాల అమలును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రభుత్వోద్యోగులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సత్వర చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

రెండవ ప్రశ్న క్రింద రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనం ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉందా అనే అంశాన్ని అడిగారు. కానీ సెంట్రల్ పే స్కేలుకు సంబంధించిన వినతిపత్రం గానీ, ప్రతిపాదన గానీ ఏది రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల నుంచి ప్రభుత్వానికి అందలేదు. నేను ఎన్నికలకు ముందు కూడా ఆయా సంఘాలతో మాట్లాడడం జరిగింది. కానీ సెంట్రల్ పే స్కేల్స్ మీద పెద్దగా ఉద్యోగులు ఇంట్రెస్ట్ ఉన్నట్టుగా నాకు కనబడలేదు. 58 నుంచి 60 సంవత్సరాల ఉద్యోగుల వయో పరిమితి పెంపు విషయమై పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఎన్నికల సమయంలో ప్రభుత్వోద్యోగుల ముందు ఉంచడమే గాకుండా మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి, అందుకు వారు పాజిటివ్ స్పందించిన కారణంగానే మొట్ట మొదట వయో పరిమితి పెంపుపైన నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమే కాకుండా జూన్ మాసం నుంచే ఆ అమలు ప్రక్రియను మొదలుపెట్టడం జరిగింది. సెంట్రల్ స్కేల్స్‌కు సంబంధించిన ప్రతిపాదన ఉద్యోగ సంఘాల నుంచి ప్రభుత్వానికి వచ్చినట్లైతే ప్రభుత్వం డిటైల్డ్‌గా ఎగ్జామిన్ చేస్తుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. పి.ఆర్.సి. విషయంలో తమిళనాడు రాష్ట్రం ఉద్యోగుల విషయంలో అవలంభిస్తున్న తీరును, అదే విధంగా ఇక్కడ ఉండే ఇంప్లికేషన్స్ పైన కూడా మేం ఇప్పటికే స్టడీ చేయడం జరిగింది. ప్రభుత్వోద్యోగుల సంఘం ఏ వినతి పత్రాన్ని నేరుగా ప్రభుత్వానికి గానీ, పి.ఆర్.సి.కి గానీ ఇచ్చినట్లైతే సత్వరమే ఎగ్జామిన్ చేసి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, యు.జి.సి. గ్రాంట్ క్రింద పనిచేసే ఉద్యోగుల విషయంలో ఉద్యోగ వయో పరిమితిని 60 నుంచి 62 సంవత్సరాలకు ప్రొఫెసర్స్ విషయంలో పెంచాలనే విషయమై మూడవ ప్రశ్నను గౌరవ సభ్యులు అడిగారు. ఆ వినతి పత్రం ప్రభుత్వానికి అందిన మాట వాస్తవమే. ఆ రిప్రజెంటేషన్ ప్రభుత్వ పరిశీలనలో ఉందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, ప్రధానంగా నా సహచర సభ్యులు అడిగినట్టుగా పి.ఆర్.సి. కమీషనర్ శ్రీ పి.కె.అగర్వాల్ ప్రభుత్వానికి నివేదించిన నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. కాబట్టి సత్వరమే పి.ఆర్.సి. నివేదికను ప్రభుత్వం

బహిర్గతం చేయాలని సభాముఖంగా కోరుతున్నాను. తరువాత తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చినటువంటి అంశమైన వారానికి ఐదు రోజుల పనిదినాలను ఎప్పటి నుంచి ప్రభుత్వం అమలుచేయబోతోందనే విషయమై స్పష్టమైన జవాబు చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికుంది. ప్రభుత్వోద్యోగులకు ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎప్పటి నుంచి ఇంటి స్థలాన్ని ఇవ్వబోతోందీ ప్రభుత్వం? నూతన రాజధాని ఏర్పాటు ఎక్కడా అనే నిర్ణయం జరిగిన వెంటనే ప్రభుత్వోద్యోగులకు ఇంటిస్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉద్యోగుల వైద్యానికి సంబంధించిన విషయంలో నగదు రహిత వైద్యం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ చెప్పడం జరిగింది. ఎప్పటి నుంచి ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుచేయబోతోంది? అన్ని అంశాలపైన గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాలని సభాముఖంగా కోరుతున్నాను.

శ్రీ కె.శ్రీనివాసులు(కోడూరు– ఎస్సీ): అధ్యక్షా, గత మే నెల మాసం ఐదవ తారీఖున తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆనాటి ప్రతిపక్షనాయకులు ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి గారు పి.ఆర్.సి. సత్వర అమలు విషయాన్ని చాలా క్లియర్‌గా పొందుపర్చారు. ఎందుకంటే ప్రస్తుతం పెరిగిన నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదల దృష్ట్యా గ్రూప్ -I నుంచి గ్రూప్ -III వరకు ఉన్న క్రింది స్థాయి ఉద్యోగుల వరకు జీవనశైలి ఒకే విధంగా ఉంటుంది కాబట్టి సత్వరమే పి.ఆర్.సి. అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికుంది. వ్యవహారశైలి ఒకే విధంగా ఉండకున్నా ఆహార నియమాల్లో అందరికి ఒకటే శైలి ఉంటుంది కాబట్టి ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముంది. అందరు ఉద్యోగులకు సమానమైన వేతనాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వోద్యోగుల విషయంలో ఎన్నికల్లో చాలా వాగ్దానాలను తెలుగుదేశం పార్టీ చేసింది. తద్వారా ఎన్నో ఆశలను ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వం పైన పెట్టుకున్నారు. ఎండనక, వాననక, ప్రమాదాలు జరిగిన సమయంలో రేయింబవళ్లు విధులు నిర్వహించేది పోలీస్ కానిస్టేబుల్స్. ప్రస్తుతం వారికొచ్చే వేతనంతో పూటగడవడం కష్టమవ్వడమే గాకుండా వాళ్ల పిల్లలను మంచి చదువులు చదివించే స్థాయికి చేరుకోలేకపోతున్నారు. అందువల్ల పోలీస్ కానిస్టేబుల్స్ వేతనాన్ని పెంచాల్సిన అవసరముంది. అదే విధంగా అటెండర్లు, క్లర్క్స్ వేతనాలను కూడా నిత్యావసరవస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెంచాల్సిన అవసరముంది. యూనివర్శిటీల్లో అధ్యాపకులకు యు.జి.సి. వేతనాలను చాలా యూనివర్శిటీలు ఇస్తున్నాయి. ఆ వేతనాలు కూడా సరిపోవడం లేదని అధ్యాపకులు ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మేం కూడా యూనివర్శిటీలో చదివిన విద్యార్థులమే కాబట్టి మాకు అధ్యాపకులు శాసనసభలో సంబంధిత అంశాన్ని ప్రస్తావించమని, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవల్సిందిగా మమ్మల్ని కోరడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగస్తులందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. పదవీవిరమణ లోపు ఒక ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఉద్యోగికి ఒక కల ఉంటుంది. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా

ప్రభుత్వోద్యోగులందరికి ఇంటి స్థలం కేటాయించవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఉద్యోగ సంఘాల నుంచి ఏ రిప్రజెంటేషన్ వచ్చిన కూడా ప్రభుత్వం తప్పనిసరిగా పాజిటివ్‌గానే ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. వీలైనంతవరకు మనకుండే రిసోర్సెస్‌ను బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కూడా జరుగుతుంది. నిత్యావసరవస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం 27% మధ్యంతరభృతిని ఇవ్వడం జరిగింది. మిగతా విషయాలను కూడా ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తోంది. పూర్తి స్థాయి నివేదిక ప్రభుత్వానికి అందిన తదుపరి సత్వరం పి.ఆర్.సి. అమలుకు సంబంధించిన నిర్ణయాన్ని కేబినెట్ తీసుకుంటుందనే విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

**MR.SPEAKER: Question No. 14 (56) Minister for Agriculture**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-**

అ) రాష్ట్రంలో కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.) లేని కారణంగా శనగపప్పు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలో శనగపప్పు ఉత్పత్తి జిల్లా వారీ వివరాలు ఏమిటి;

ఇ) శనగపప్పు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) గారి సమాధానం:**

అ) అవునండి. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల శనగపప్పు కోసం క్వింటాలు ఒక్కింటికి రూ.3,100/- ల కనీస మద్దతు ధరను ప్రకటించింది. ఇది లాభసాటిగా లేనందున, అమలులో ఉన్న ధరలకు విక్రయించేందుకు రైతులు ముందుకు రావడం లేదు.

ఆ) జిల్లా వారీగా శనగపప్పు ఉత్పత్తి వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండి. మార్కెట్ ప్రమేయ పథకం (ఎం.ఎస్.పి.) క్రింద 2012-13 వరకు సంబంధించిన నిల్వల కొనుగోలు కోసం క్వింటాలు ఒక్కింటికి రూ.3,500/- లను 31.01.2014 తేది గల వ్యవసాయ, సహకార (ఎం.ఎం.IV) శాఖ, జి.ఓ.ఆర్.టి. నెం. 79 ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. మార్కెట్ ప్రమేయ పథకం (ఎంఐఎస్) క్రింద మార్క్‌ఫెడ్ 115 క్వింటాళ్లు (230 బస్తాలు) ను కొనుగోలు చేసింది. 2013-14 లో ప్రకాశం, కర్నూలు, కడప జిల్లాలలో 34 కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధర చొప్పున 2.11 లక్షల క్వింటాళ్ల శనగపప్పును ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది.

అధ్యక్షా, మిగిలిపోయిన శనగపప్పుకు సంబంధించిన వివరాలను జిల్లాల వారీగా పంపమని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. రిపోర్ట్స్ ప్రభుత్వానికి అందినవెంటనే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

...

శ్రీ ఏలూరి సాంబశివరావు (పర్చూరు) : స్పీకర్ సార్, అత్యున్నతమైన ఈ సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలైన అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాల్లో వర్షాధార పంటగా శనగ పంటను పండిస్తున్నారు. ఐతే గత ప్రభుత్వాలు తీసుకున్న అనాలోచిత విధానాలు వల్ల శనగ పంట పండించే రైతులు బాధపడుతున్నారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 17.23లక్షల క్వింటాళ్ల శనగలు ప్రస్తుతం కోల్డ్ స్టోరేజెస్‌లో మ్రగ్గుతున్నాయి. ఈ రాష్ట్రంలో దాదాపు 20వేల మంది రైతులు 2011-12 సంవత్సరం నుండి శనగలు నిల్వచేసి ఉంచారు. వీటిపై ఇప్పటికే రూ.207కోట్ల రుణాలు రైతాంగం పొంది ఉన్నారు. ఈ శనగలు మూడు రకాలు ప్రస్తుతం వీటి మార్కెట్ ధరలు చూసినట్లైతే 1.ఎర్ర శనగలు (జెజె11) క్వింటాళ్లు చొప్పున ఒకటికి రూ.2700 నుండి 2800 వరకు ఉంది. రెండవది తెల్ల శనగలు (కాక్బూల్ ) రూ.3350 వరకు ఉన్నాయి. మూడవ రకం బోల్ట్‌లు (లావు శనగలు) రూ.4000 నుండి రూ.4800 వరకు ఉన్నాయి. ఈ శనగల ధరలు పడిపోవడానికి ప్రధాన కారణం 2011-12, 2012-13వ సంవత్సరాల్లో గత యూపిఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలనే. 2012వ సంవత్సరం మే, జూన్ నెలల్లో కెనడా, ఆస్ట్రేలియా, రష్యా, యుఎస్ఏ దేశాల నుండి మన దేశానికి దిగుమతి చేసుకోవడం జరిగింది. దీని ద్వారా 2011-12వ సంవత్సరంలో క్వింటా రూ.5000 నుండి రూ.6000ల వరకు ఉన్నటువంటిది రూ.2700-3000 లకు పడి పోయింది.

కాబట్టి తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది ఏమనగా, ఈ శనగల ఎగుమతుల్ని నిషేధించి దిగుమతుల్ని ప్రోత్సహించిన యూపిఏ ప్రభుత్వ చర్యల వలన జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదికను సమర్పించిందా, ఒక వేళ

సమర్పించినట్లైతే ఆ వివరాలు తెలియపరచ వలసిందిగా కోరుతున్నాను. తరువాత శనగ మరియు ఇతర పప్పుధాన్యాల ఆధారిత పరిశ్రమల్ని నెలకొల్పి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా పర్చూరు నియోజక వర్గంలోని ఇంకొల్లు, పర్చూరు మండలాల్లో అధికంగా శనగ పంటను విస్తారంగా సాగు చేస్తారు. కాబట్టి అక్కడ ఏదైనా ప్రత్యేకంగా ఒక ఫుడ్ హబ్‌ను ఏర్పాటు చేసి శనగ ఆధారిత పరిశ్రమల్ని ఏర్పాటు చేసే ఆలోచన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని క్వింటాళ్లు ఒక్కింటికి ఎర్ర శనగలను రూ.3500 లకు కాక్టూల్స్ (తెల్ల శనగలు) ను రూ.4000 నుండి రూ.4500 బోల్ట్ (లావు శనగలు) రూ.5000 నుండి రూ.5500లతో ప్రభుత్వం గనుక కొనుగోలు చేసే ఏర్పాటు చేస్తే రైతాంగానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మన రాష్ట్ర రైతు సోదరులను ఉత్పత్తి దార్లు గాను, సాంకేతిక నిపుణులు గాను అత్యంత విలువైన భూ మిత్రులుగా భావించి వ్యవసాయాన్ని అత్యంత పవిత్ర వృత్తిగా గుర్తించి, వ్యవసాయాన్ని అత్యంత లాభ సాటిగా మార్చాలనే సదుద్దేశ్యంతో నిరంతరం కృషి చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఋణ విముక్తిని చేసినందుకు గాను రాష్ట్ర రైతాంగం తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే శనగ రైతుల సమస్యలను తీర్చి వారికి బాసటగా నిలవాలని మరొక్క సారి తమ ద్వారా మంత్రిగారిని రైతు బాధలు తెలిసిన వ్యక్తిగా, రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా గౌరవ మంత్రిగారు దీనిపై సానుకూలంగా స్పందిస్తారని నేను భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మల్లి ఖార్జున రెడ్డి గారు.., కదిరి బాబురావు గారు.

శ్రీ కదిరి బాబురావు (కనిగిరి) : అధ్యక్షా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 3.00 లక్షల ఎకరాలల్లో శనగ పంటను ప్రతి సంవత్సరం పండిస్తుంటారు. కొన్ని అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతినడం జరుగుతోంది. ఈ పంట నష్ట పోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇస్తామని గత ప్రభుత్వం వారుచెప్పారు, అవి గత డిసెంబర్ నాటికి రూ.23 నుండి 25కోట్ల వరకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వలేదు. కనిగిరి నియోజక వర్గం విషయానికి వస్తే ఆ నియోజకవర్గంలో 4650హెక్టార్ల వరకు ఈ శనగ పండిస్తుంటారు. మద్దతు ధర లేనందున మార్క్‌ఫెడ్ సంస్థను గత డిశంబరుకు ముందు ఒంగోలులో కాకుండా కనిగిరిలో ఏర్పాటు చేసి శనగలు కొంటామన్నారు. చెప్పడమే కాని కనిగిరిలో మార్క్‌ఫెడ్‌ను పెట్టలేదు. అలా చేయడమే కాకుండా పండించిన శనగలను ఒంగోలుకు తీసుకు రమ్మన్నారు. అసలే పంటకు మద్దతు ధర లేకపోగా కనిగిరి నుండి ఒంగోలు వరకు రవాణా ఛార్జీలు తోడయి ఖర్చులు పెరుగుతాయని ఒంగోలుకు తీసుకు పోలేదు.

క్వింటాళ్లు ఒకటింటికి రూ.2000 నుండి 2400 వరకు కూడా లేనందున గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం కూడా ఈ పరిస్థితుల్లో రైతులు నష్టానికి శనగలు అమ్ముకోవాల్సి వచ్చింది. కాబట్టి నాకు తెలిసినంత వరకు ప్రైస్ బోర్డ్‌ను కానీ పొగాకు బోర్డు తరహాలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వాణిజ్య మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి మద్ధతు ధర కల్పించ వలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**MR.SPEAKER : Minister for Agriculture.,**

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)**: గౌరవ సభ్యులు సాంబశివరావు గారి అడిగిన ప్రశ్నకు సమాధానం గత యుపిఏ ప్రభుత్వం 2012-13లో సుమారు 7లక్షల మెట్రిక్ టన్నుల శనగలు దిగుమతి చేసుకోవడం వలన రైతుకు శనగ పంటపై సరైన రేటు రైతుకు అందలేదు. ఆ తరువాత ప్రపంచ వాణిజ్య సంస్థ ఒత్తిడి మేరకు గానీ, ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో శనగల ఎగుమతులను నిలుపుదల చేయడం వంటి కారణాలతో రైతుల వద్ద శనగలు నిల్వ ఉండి పోవడం జరిగింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి మినిస్ట్రీ ఆఫ్ కామర్స్‌కు లేఖను కూడా రాయడం జరిగింది. పాత శనగల నిల్వలును కొనుగోలు చేయమని మార్క్‌ఫెడ్‌కు చెప్పారు.

ఆ తరువాత 2013-14వ సంవత్సరంలో కొత్త శనగలు 2,13,000 టన్నుల శనగలు కూడా కొనుగోలు చేయడం కూడా జరిగింది. ఈ రోజు ఉన్నటువంటి పొజిషన్ సుమారుగా 44,00,000 క్వింటాళ్లు నిల్వలు ఉన్నాయి. దానిలో ట్రేడర్స్, మిల్లర్స్, రైతులకు ఎంతెంత మొత్తాల్లో నిల్వలు ఉన్నాయి అనే వివరాలు పంపించమని జిల్లా కలెక్టర్లను కోరడం జరుగుతోంది. వివరాలు వచ్చిన తరువాత రైతుల వద్ద ఉన్నటువంటి నిల్వలను ఏ విధంగా కొనుగోలు చేయాలనే దానిపై ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి లేఖ రాసి కేంద్ర ప్రభుత్వ సహాకారం తీసుకొని రైతుల వద్ద ఉన్న నిల్వలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

**MR.SPEAKER: Question No.152 (57). Minister for Information and Public Relations and Minority welfare.**

**ప్రశ్న నెంబరు.152 (57)**

<u>సర్వశ్రీ</u>

ఎస్.వి మోహన్ రెడ్డి,
డా.దేశాయ్ తిప్పారెడ్డి,

జలీల్ ఖాన్,
అత్తర్ చాంద్ భాషా,
అంజాద్ బాషా ఎస్.బి.

**గౌరవ నీయులైన సమాచార, పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమ మరియు సాధికారిత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

ఎ) ఇస్లామిక్ బ్యాంకులను ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా.

బి) సదరు బ్యాంకుల ద్వారా మైనారిటీ వర్గాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదా.

సి) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

**సమాచార పౌర సంబంధాలు, మైనారిటీల సంక్షేమ మరియు సాధికారిత శాఖ మంత్రి (శ్రీ పల్లె రఘునాధ రెడ్డి) గారి సమాధానం.**

ఏ) లేదండి.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

కారణమేమంటే, Islamic bank is not legally possible in India. Union Minister of State for Finance in a written reply to a question in Raj Sabha on 27th March said that, RBI has informed that in the current statutary and regulatary frame work, it is not legally feasible for India to undertake Islamic Banking activities in India or for branches of Indian Banks abroad under Islamic banking outside India.

...

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి(కర్నూలు)ః అధ్యక్షా, ఇస్లామిక్ బ్యాంక్ ఫిజిబిలిటీ లేదని చెబుతున్నారు. దానికి రాజ్యసభలో వచ్చినటువంటి ఆన్సర్ గాని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నార్మ్స్‌ను గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. వడ్డీ లేని ఇస్లామిక్ బ్యాంకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించి, ముస్లిం వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ మానిఫెస్టోలో పెట్టారు కాబట్టే మేం ఈ ప్రశ్న అడిగడం జరిగింది. అది ఫిజిబిలిటీ లేదని తెలిసి కూడా మానిఫెస్టోలో పెట్టారూ అంటే అది ముస్లిం మైనార్టీలను మోసం చేసినట్టే అవుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరం ఉంది.

అంతేగాకుండా ఆర్థికపరమైన విషయాలు మానిఫెస్టోలో చాలా పెట్టారు. అంతేగాకుండా నిరుద్యోగులైన యువతకు స్వయం ఉపాధి కొరకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షలు ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. అలాగే పేద, మధ్యతరగతి ముస్లిం వ్యాపారుల అభివృద్ధికొరకు రూ. 1 లక్ష వరకు వడ్డీ లేని రుణాలను మరియు 50 శాతం సబ్సిడీతో బ్యాంకులతో నిమిత్తం లేకుండా ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. ఇదే కాకుండా దాదాపు చాలా ముస్లిం వర్గాలకు అరచేతిలో స్వర్గం చూపించే చాలా కార్యక్రమాలను మానిఫెస్టోలో పెట్టడం జరిగింది. అన్నింటిలోకి నేను పోవడం లేదు. ముఖ్యంగా రూ.5 లక్షల రూపాయల రుణాలను మైనార్టీ యువకులకు ఇస్తామని చెప్పారు. అంతేగాకుండా రూ.1 లక్ష వరకు వడ్డీ లేని రుణాలను, 50 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పారు. అందులో నేను ప్రధానంగా అడిగేదేమంటే మానిఫెస్టోలో పెట్టిన ప్రకారం రూ.5 లక్షల రూపాయలు ఇవ్వటానికి ఏవైనా విధివిధానాలను రూపొందించారా? ఆ కార్యక్రమాన్ని ఎప్పటినుంచి మొదలుపెడతారు అనేది ప్రభుత్వం వద్ద ఉందా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

అదేవిధంగా మైనార్టీలకు రూ. 1 లక్ష వరకు బ్యాంకుతో నిమిత్తం లేకుండా నేరుగా 50 శాతం సబ్సిడీతో రుణం ఇస్తామని చెప్పారు. దీనికి కూడా ఏమైనా విధివిధానాలు, ఫలానా వ్యాపారానికి ఇస్తారని ఏవైనా విషయాలు ప్రభుత్వం వద్ద ఏమైనా ఆలోచన ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఆరోజు ఇచ్చిన పేపరు స్టేట్‌మెంట్‌లో రూ.2,500 కోట్లతో ఉప ప్రణాళికను మైనార్టీలకోసం పెడతామని చెప్పడం జరిగింది. దానిమీద కూడా ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? అదీ కూడా మోసపూరిత వాగ్దానమేనా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

అలాగే వక్ఫ్ బోర్డులో ఉన్న భూములు చాలా అన్యాక్రాంతమయ్యాయి. మా కర్నూలు జిల్లాలోనే తీసుకుంటే దాదాపుగా 35 వేల ఎకరాలు వక్ఫ్ బోర్డ్ భూములు ఉండాలి. దాదాపు వేల ఎకరాలు వక్ఫ్ బోర్డ్ భూములు కర్నూలులో అన్యాక్రాంతమయ్యాయి. అందులో ఎంత భూమి అన్యాక్రాంతమయింది? వాటిని వెనుకకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

చివరి ప్రశ్న. ప్రతీ ప్రభుత్వం మైనార్టీల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నారు. కానీ, ఏ ప్రభుత్వం కూడా మైనార్టీల సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్‌లో మొత్తం నిధులను ఖర్చు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం రూ.374 కోట్లను మైనార్టీల సంక్షేమం కోసం కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో ఈ రూ.374 కోట్లను ఈ సంవత్సరంలో ఖర్చు చేస్తారా లేకపోతే దాంట్లోకూడా మిగిలిస్తారా? ఒకవేళ ఖర్చు చేస్తే క్వార్టర్లీ

రిపోర్ట్‌ను సభ్యులకు పంపించడానికి మీకేమైనా అభ్యంతరాలున్నాయా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః జలీల్‌ఖాన్ గారూ.

శ్రీ జలీల్‌ఖాన్(విజయవాడ-వెస్ట్)ః అధ్యక్షా, ఈ రుణాలను బ్యాంకుల ద్వారా కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందని ఇందాక గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. సబ్‌ప్లాన్‌ను కూడా అమలుచెయ్యరు. రూ.374 కోట్లను మాత్రమే మైనార్టీలకు కేటాయించడం జరిగింది. చాలా బాధాకర విషయం. రాష్ట్రం వేరు అయిన తర్వాత తెలంగాణాలో మైనార్టీల కోసం రూ.1000 కోట్లను కేటాయించడం జరిగింది. కానీ దురదృష్టం ఏమిటో ఆర్థిక శాఖామంత్రిగారు బీసీలకు పెద్దపీట వేశారు. మేం మైనార్టీలం ఏం పాపం చేసుకున్నామో, ఓట్లు వేయలేదని కక్షో, రూ.374 కోట్లే కేటాయించారు. ఇళ్లు ఇస్తామన్నారు...

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

అధ్యక్షా, దయచేసి అధికారపక్షం వాళ్లు ఎందకు మాట్లాడుతున్నారో, ఎందుకు పోడియంవద్దకు వస్తున్నారో అర్థంకాని పరిస్థితి. ఏదన్నా అంటే మళ్లీ ఉల్టా మాట్లాడుతున్నారు. అపోజిషన్ చెప్పింది వినటం నేర్చుకోండి.

MR. SPEAKER: Jaleel Khan garu, no cross talking. Please ask the Question.

శ్రీ జలీల్‌ఖాన్ః మా బాధను, ఆవేదనను చెబుతుంటే అధికార పార్టీ సభ్యులు డిస్ట్రబ్ చేస్తే మాకు చాలా బాధగా ఉంది. మా మైనార్టీస్‌కి అన్యాయం జరుగుతుంది. మా నియోజకవర్గమైన కృష్ణాలో కనీసం ఒక నర్సింగ్ ట్రైయినింగ్ కాలేజీని కూడా ఇవ్వలేదు. పి.ఇ.టి కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీ కూడా లేదు. ఎం.బి.బి.ఎస్. కాలేజి వచ్చేటప్పటికి మేం బతికుంటామో లేదో. కానీ, నేను అనేదేమంటే బడ్జెట్‌లో కేటాయించినదేమో రూ.374 కోట్లు. ఇళ్లు, రుణాలు ఇస్తామని రకరకాలైన మాటలు చెబుతున్నారు. నేను చెప్పేదేమంటే మానిఫెస్టోలో అయితే వాగ్దానాలు ఎక్కువ చేశారు.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అడగండి.

శ్రీ జలీల్‌ఖాన్ః వీళ్ల మాటలు అయితే జాతరలా కనిపిస్తున్నాయి. కనీసం ఇప్పటికైనా మీరు కేటాయించిన రూ.374 కోట్లు అనే అంకెను సరిచేసి, మైనార్టీల పట్ల.. ఏమాత్రం కూడా

మైనార్టీలు తక్కువ లేరండీ. ఈ రాష్ట్రం వేరైనప్పటికీ మైనార్టీల జనాభా 12శాతం వరకు ఉన్నారు. కృష్ణా జిల్లాలో కూడా రెండవ భాషగా ఉర్దూ భాష గుర్తించబడింది. కనీసం అకాడమీని ఎక్కడ పెడుతున్నారు? వక్ఫ్ బోర్డు ఆఫీసును పెడుతున్నారా లేదా? దీనికి హజ్ హౌస్ కడుతున్నారా లేదా అనేది బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన లేదండి. కాబట్టి దయచేసి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ముస్లింల పట్ల, మైనార్టీల పట్ల చిన్నచూపు చూపకుండా వాళ్లకి కేటాయించిన బడ్జెట్‌ను సరిదిద్ది, అందరితో సమానంగా.. లేదంటే పక్క రాష్ట్రమైన తెలంగాణాలో రూ.1000 కోట్లు కేటాయించారు. ఆ మాత్రం లేకపోయినా, కనీసం ఆ బడ్జెట్‌ను కొద్దిగా అయినా పెంచమని గౌరవ ఆర్థికమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః చాంద్ భాషా గారూ..

శ్రీ అత్తర్ చాంద్ భాషా(కదిరి)ః అధ్యక్షా, ఎన్నికల సమయంలో ఇస్లామిక్ బ్యాంక్‌ను పెడతామని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు హామీ ఇచ్చారు. ఆ హామీలను నేర్చవేర్చాలని మేం ఈ ప్రశ్న అడిగాం. కానీ గౌరవ మంత్రి శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు లేదండీ అని చెప్పారు. ఏమంటే ఇందుకు సాకుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని విషయాలను, ఆర్.బి.ఐ. ఒప్పుకోదని చెప్పారు. నేను చెప్పేదేమంటే మైనార్టీలను ఆదుకోవడానికి, ఉపాధిలేని వాళ్లని, చిన్న చిన్న పనులలో కష్టపడుతున్న వాళ్లని ఆదుకోవడానికి ఇస్లామిక్ బ్యాంక్ ద్వారా మీరు రుణాలను ఇవ్వకపోతే, ఇస్లామిక్ బ్యాంక్ ద్వారా కాకుండా వేరే ఏవిధంగా ఆదుకుంటారో గౌరవమంత్రిగారు చెప్పాలని సవివరంగా కోరుతున్నాను.

అదేవిధంగా రాష్ట్రంలో లక్షరూపాయల వరకు 50 శాతం సబ్సిడీతో రుణాలిస్తామన్నారు, అదేవిధంగా బ్యాంక్‌లింక్‌తో రూ.5 లక్షల వరకు రుణం ఇస్తామన్నారు.

...

మైనారిటీ సోదరులు బ్యాంకుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంది, కానీ రుణాలు మాత్రం దొరకడం లేదు. కాబట్టి, బ్యాంకులు ఏవిధమైన షరతులు లేకుండా మైనారిటీలకు రుణాలిప్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః జయనాగేశ్వర రెడ్డి గారు.

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి(ఎమ్మిగనూరు)ః అధ్యక్షా, మైనారిటీల పరిరక్షణ, మైనారిటీలు ఆర్థికంగా వెనుకబడినందున, వారికి కచ్చితంగా ఆర్థిక పరంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. గౌరవ మంత్రిగారికి, ఈ సభకు ఒక విషయం తెలియజేస్తున్నాను. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రం రూ.1000 కోట్లు కేటాయిస్తే,

దాదాపు 16 వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం రూ.370కోట్లు మైనారిటీల కొరకు ప్రకటించడం చాలా హర్షణీయం. కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ శాసనసభలో అడుగుపెట్టాను. మా నియోజక వర్గంలో చేనేత కార్మికుల తరువాత అత్యధిక శాతంగా మైనారిటీ సోదరులు ఉన్నారు. వారు కూడా తెలుగుదేశం మీద ఉన్న నమ్మకంతో, నారా చంద్రబాబు నాయుడు గారిమీద నమ్మకంతో, 15 వేల ఓట్ల మెజారిటీతో నన్ను గెలిపించారు. ఈరోజు మైనారిటీలను వివిధ రంగాలలో ముందుకు తెచ్చేందుకు Multi Sectoral Development Programme క్రింద రూ.10 కోట్లు కేటాయించారు. మైనారిటీ ఆస్తుల పరిరక్షణలో గానీ, ఇతర కార్యక్రమాలలలో గానీ, కచ్చితంగా, మైనారిటీలకు ఆర్థికంగా అండగా నిలవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ బ్యాంకులు విషయంలో, ఆర్‌బిఐతో చర్చించిగానీ,వేరే కార్యక్రమాల ద్వారా గానీ, మైనారిటీలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టర్ గారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, జలీల్ ఖాన్ గారు, మోహన్ రెడ్డి గారు, చాంద్ బాషా గారు, జయనాగేశ్వర రెడ్డి గారు చాలా ప్రశ్నలు అడగడం జరిగింది. వీరు నేను చెప్పిన అంశాలను సరిగ్గా విన్నట్లు లేదు. ఇప్పటివరకు ప్రస్తుతానికి లేదని అన్నాను గానీ, ఇవ్వము అని అనలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలల పదిహేడు రోజులు అయ్యింది. ఈ విషయమై ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము. ఇస్లామిక్ డెవలప్‌మెంట్ బ్యాంకు జెద్దా, సౌద్ అరేబియాలో ఉంది. ఈ బ్యాంకు క్రింద 56 దేశాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. గల్ఫ్ దేశాలు గానీ, హాంకాంగ్, మలేషియా, సుడాన్, సిరియా, లిబియా, నైజీరియా, ఓమెన్, సౌదీ అరేబియా, దుబాయ్, కువైట్, ఆఫ్ఘనిస్తాన్, బాంగ్లాదేశ్ ... ఇలా మొత్తం 56 దేశాలలో వారి కార్యకలాపాలు ఉన్నాయి. ఈమధ్యనే కేరళలో కూడా, ఒక ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కేరళ వారు మాన్యుఫాక్చర్ సర్వీస్ సెక్టార్‌లో ఒక నాన్ బ్యాంక్ ప్రమోషన్‌ను చేపట్టారు. మన ప్రభుత్వం కూడా ఇస్లామిక్ బ్యాంకు ఏవిధంగా పెట్టాలి, మైనారిటీలకు ఏవిధంగా సహాయం చేయాలి అని పరిశీలిస్తోంది. గత ప్రభుత్వాలు ముస్లిమ్‌లు, మైనారిటీల అభివృద్ధి, సంక్షేమాల గురించి ఆలోచించిన పాపాన పోలేదు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో 7500 మసీదులు మరమ్మత్తులు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి మండలంలోను శాదీఖానా నిర్మించడం జరిగింది. మసీదుల మరమ్మత్తులకోసమై రూ.30 వేల నుండి రూ.35 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా, తత్కాల్, రోషిణి, దుకాన్-మకాన్ వంటి అనేక రకమైన పథకాలు ప్రవేశపెట్టి, ఈ రాష్ట్రంలో ఉండే మైనారిటీల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పోరాడడం జరిగింది.

జీ.ఓ.నెం.101, తేది.31.12.2013 ప్రకారం ఈ రాష్ట్రంలోని మైనారిటీలకు 50 శాతం సబ్సిడీతో రుణాలిస్తున్నాము. దీనిలో 2013-14 సంవత్సరంలో 26,618 మందికి రూ.10 కోట్లు కేటాయించడం జరిగింది. కానీ, గ్రౌండింగ్ మాత్రం 11721 మందికి రూ.46.83 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం రానున్న 7 నెలలకు రూ.374 కోట్లు కేటాయించడమే కాకుండా, ఒక్క పైసా కూడా వృథా చేయకుండా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఖర్చుచేయడానికి, ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా పాటిస్తుంది. ఆ క్రెడిబిలిటీ ఉంది. విశ్వసనీయత ఉంది. పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం ఉద్భవించిన పార్టీ, ఈ ప్రభుత్వం కాబట్టి, ఏవైతే ఎన్నికల ప్రణాళికలో ఉన్నాయో, దశలవారీగా వాటిని అమలు చేస్తాం. అదేవిధంగా వక్ఫ్ ప్రాపర్టీస్ గురించి శ్రీ మోహన్‌రెడ్డి గారు ప్రస్తావించారు. ఈ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు దురదృష్టవశాత్తు వక్ఫ్‌బోర్డ్‌లు అన్యాక్రాంతమైనా ఉపేక్షిస్తూ ఉన్నాయి. దాదాపు 4600 వక్ఫ్ ఇన్స్టిట్యూట్స్ ఉన్నాయి. వాటిలో దర్గాలు, గ్రేవ్‌యార్డ్స్, మాస్కులు, ఆషుర్‌ఖానాలు, ఛిల్లాస్, తఖియాన్‌లు అన్నీ కలిపి 4600 వక్ఫ్ ఇన్స్టిట్యూట్స్ ఉన్నాయి.

వీటికి 67,973 ఎకరాల 87 సెంట్ల స్థలం ఉంది. దురదృష్టవశాత్తు, as per the reports of the C.E.O., nearly 24,000 ఎకరాలు దురాక్రమణకు గురైనాయి. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. అంకితభావంతో ఉంది. ఎవరైనా, ఎటువంటి స్థాయిలో ఉన్నప్పటికీ వక్ఫ్ బోర్డు స్థలాల్ని ఆక్రమించి ఉంటే, తప్పకుండా విచారణ జరుపుతాం. తగిన చర్యలు తీసుకుంటాం. వ్యక్తి కంటే కూడా వ్యవస్థ more important. G.O.374 ప్రకారం కలెక్టర్లు, ఎస్.పి.లు, సంబంధిత జిల్లా అధికారులతో కమిటీ వేశాము. ఇంటిగ్రేటెడ్ కమిటీ వేస్తూ జీ.ఓ. ఇష్యూ చేస్తున్నాం. ఈ వక్ఫ్ ప్రాపర్టీస్‌ను తిరిగి రాబడతాము.

**MR.SPEAKER: Qn.No.50 (58), Minister for Health and Medical Education.**

**Single Supplementaries now.**

**Qn.No.50 (58)**

సర్వశ్రీ
**పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కురుగొండల రామకృష్ణ – ఎం.ఎల్.ఏ.లు**

ఎ) నెల్లూరు జిల్లా, కోవూరు మండలంలో ఉన్న సామాజిక, ఆరోగ్య కేంద్రంలో రోగులకు సరైన వసతి, సౌకర్యాలు లేవన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

బి) అయితే, సదరు సామాజిక, ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి రోగులకు సరైన వసతి, సౌకర్యాలను కల్పించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖామంత్రి వర్యులు డా. కామినేని శ్రీనివాస్**

(ఏ) ప్రశ్నకు సమాధానం – లేదండీ

(బి) ప్రశ్నకు సమాధానం – ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: శ్రీనివాసులు రెడ్డి గారు.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, గౌరవ మంత్రి గారు హాస్పిటల్స్ స్థాయి పెంచుతారా అని అడిగితే, లేదు అని చెప్తున్నారు. 2004 సంవత్సరంలో అప్పటి శాసనసభలో, మొట్టమొదటి సారిగా ప్రవేశించాను. అప్పటి వైద్య, ఆరోగ్య శాఖామంత్రిగా శ్రీ కొణిజేటి రోశయ్య గారు ఉన్నప్పుడు అడిగిన ప్రశ్నకు, 10 సంవత్సరాల క్రితం కూడా ఇదే సమాధానం చెప్పి, ఈవిషయమై హామీ ఇచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పవిత్రమైన దేవాలయం వంటి శాసనసభలో ఇచ్చిన హామీలు కూడా గత ప్రభుత్వం అమలు చేయలేదు. ఈ పరిస్థితుల్లో గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమంటే... నా నియోజక వర్గంలో కోవూరు, బుచ్చి, ఇందుకూరుపేట మండలకేంద్రాల్లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. వాటిని కచ్చితంగా వైద్యవిధాన పరిషత్‌లో కలపాల్సిన అవసరముంది. దానితోపాటు ఆసుపత్రి స్థాయిని పెంచాల్సిన అవసరముంది.

ఈరోజు ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంచాల్సిన అవసరముంది. దాదాపు 3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వైద్యవిధాన పరిషత్‌ల్లో కలపాల్సిన అవసరముంది. 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాల్సిన అవసరముంది. అదేవిధంగా వచ్చే పేషెంట్లకు ప్రత్యేక సదుపాయాలు లేని పరిస్థితి. మా నియోజకవర్గానికి సంబంధించి మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఐదు పబ్లిక్ హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. కానీ, డాక్టర్లు లేరు. నర్సులు లేరు. పూర్తిగా డి.ఎం.హెచ్.ఓ. దగ్గరి నుంచి అన్ని స్థాయిల్లోకూడా డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. దారుణమైన పరిస్థితి ఉంది. డాక్టర్లు హెడ్‌క్వార్టర్లలోనే నివాసముండే విధంగా కఠినమైనటువంటి నిర్ణయాలు తీసుకోవాలి. ప్రజల్లో ప్రభుత్వాసుపత్రుల పట్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోగ్య కార్డులు ప్రవేశ పెట్టి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తయారుచేయాలని ప్రయత్నిస్తున్నారు. కాబట్టి,

తదనుగుణంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌ని వైద్య విధాన పరిషత్‌లో కలిపి, సకల సౌకర్యాలను ఏర్పాటు చేసి, ప్రజలకున్నటువంటి ఇబ్బందులను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారు.

...

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా అక్కడ కొన్ని సదుపాయాలతోబాటు కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. ఇద్దరు డాక్టర్లు ఉన్నారు. కొన్ని చిన్న చిన్న మరమ్మత్తులున్నాయి. అటెండెంట్ రూమును పెంచాల్సి ఉంది. ఆపరేషన్ థియేటర్, డెలివరీ రూములు, ఎక్స్‌రే మిషన్ ఉన్నాయి. నెల్లూరులో ఉన్న జిల్లా వైద్యశాల, మెటర్నరీ, ఆర్ఎస్‌పీ, చిన్నపిల్లల వైద్యశాలలు దీనికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి కనుక బెడ్ సామర్థ్యం 50కి చేయమని అడిగారు. గత ప్రభుత్వం చేసిన వాటికి మా ప్రభుత్వాన్ని బాధ్యులుగా చేయకుండా ఉంటే బాగుంటుంది. గౌరవ సభ్యులు చెప్పినవి తప్పకుండా చేస్తాము.

**ప్రశ్న నెం.249 (59)**

**సర్వశ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) చంద్రగిరి నియోజకవర్గం, తిరుచానూరు వద్ద గల శ్రీ పద్మావతి ఆలయం, శ్రీనివాస మంగాపురం వద్ద గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం టిటిడి ఆధీనంలో ఉందన్న విషయం వాస్తవమేనా ;

ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం మండలి ఛైర్మన్, సభ్యులుగా దేశంలోని వివిధ ప్రదేశాలకు చెందిన వ్యక్తులను ప్రభుత్వం నియమిస్తుందన్న విషయం, వార్షిక బ్రహ్మోత్సవాలు, బోర్డు సమావేశాల సందర్భంలో మాత్రమే వారు తిరుపతికి వస్తున్నారన్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, సదరు రెండు ఆలయాల అభివృద్ధి కోసం స్థానికులతో ఒక సబ్-కమిటీని ఏర్పాటు చేసే ప్రతిపాదన, బోర్డు సభ్యులుగా స్థానిక ప్రజా ప్రతినిధులను నియమించే ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా ;

ఈ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

## సమాధానం

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు):**

అ) అవునండీ

ఆ) 1987లో ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు మతపరమైన సంస్థలు, దేవాదాయ చట్టం 30లోని 96 విభాగం ప్రకారం టిటిడి బోర్డు ఛైర్మన్, సభ్యులను నియమించేందుకు ప్రభుత్వం సమర్థ అధికారిగా ఉంది. చట్టం నియమావళి ప్రకారం సభ్యులు సమావేశాలు మున్నగువాటికి వారు హాజరవుతారు.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి(చంద్రగిరి) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల తిరుపతిలో స్థానికంగా చాలా దేవాలయాలున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో అత్యంత ప్రాముఖ్యమైన తిరుచానూరు వద్ద గల శ్రీ పద్మావతి ఆలయం, శ్రీనివాస మంగాపురం వద్ద గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంతోబాటు ఇంకా చాలా ఉన్నాయి.

చెన్నైలో ఉన్న తితిదే ఆలయానికి, బెంగుళూరులోనున్న తితిదే ఆలయానికి సలహాదారు కమిటీలు ఉన్నాయి. కాని స్థానిక పంచాయితీలకు ఉన్న దేవాలయాలకు, స్థానిక ప్రజాప్రతినిధులతో ఒక సలహా కమిటి వేస్తే స్థానికంగా తితిదే సహకారం ఉంటుంది. భవన నిర్మాణాలలో, భూసేకరణలో, పార్కింగ్‌లో తితిదేవస్థానానికి చాలా సమస్యలు ఉన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులకు సలహా కమిటీలలో ప్రాధాన్యత ఇస్తే తితిదే ఉత్సవాలు విజయవంతం చేయడానికి అవకాశముంటుంది. కనుక చెన్నైలో, బెంగళూరులో ఉన్న విధంగా స్థానికంగా సలహా కమిటీలు వేస్తే బాగుంటుంది.

వీఐపీలు, సెలబ్రిటీస్, వ్యాపారవేత్తలు, సినిమా యాక్టర్లు దర్శనానికి తిరుమలకు వచ్చినపుడు తి.తి.దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, గుడిలోనున్న అర్చకులతోసహా భక్తులను, భగవంతున్ని వదలి వారితో ఫోటోలు దిగడానికి బయటకు వచ్చేస్తున్నారు. రెవెన్యూ

శాఖలో ప్రోటోకాల్ డిపార్టుమెంట్ ఉన్నట్లుగా, తి.తి.దేవస్థానంలో కూడా ప్రోటోకాల్ డిపార్టుమెంట్ పెడితే బాగుంటుంది.

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్‌కు ఒక పాలిసీ అంటూ లేదు. పరపతి ఉన్న వ్యక్తులు తన రిటైర్‌మెంట్ వరకు గుడిలోనే పనిచేస్తున్నారు. పరపతి లేని వ్యక్తులు నిజాయతీతో ఒక్క రోజు కూడా పనిచేసిన సందర్భాలు లేవు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ట్రాన్స్‌ఫర్ పాలిసీను తీసుకురావల్సిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

చివరగా రూ.2,400 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇదంతా భక్తుల సొమ్ము. భక్తుల డబ్బుతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు వారి విలాసాలకు, సౌకర్యాలకు పెడుతున్న ఖర్చు సామాన్యంగా లేదు. దీనిపై ఒక కమిటీని వేయాలి. ఈవో గారికి 70 మంది స్టాఫ్, 4 వాహనాలు, తిరుమలలో ఒకటి, తిరుపతిలో రెండు, హైదరాబాదులో ఒకటి, చెన్నైలో ఒకటి కార్యాలయాలు ఉన్నాయి. అలాగే చెన్నైలో, హైదరాబాదులో, తిరుమల, తిరుపతిలో గెస్ట్‌హౌస్‌లు ఇచ్చారు. మంత్రి గారు స్పందించి భక్తుల డబ్బు దుర్వినియోగం కాకుండా కమిటీ వేసి కాపాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు చెన్నైలో, బెంగళూరులో దేవాలయాలకు అడ్వైజరీ కమిటీలు ఉన్న మాట వాస్తవం. అవి తిరుమలకు దూరంగా ఉన్న పరిస్థితులలో అక్కడ పర్యవేక్షణకు అవకాశముంటుంది. ఆ కమిటీలో ఉన్న సభ్యులకు ఏ రకమైన సదుపాయాలు, భత్యాలు లేవు. గౌరవసభ్యులు సూచించిన విధంగా తిరుమలకు చుట్టుప్రక్కన తితిదే ఆధ్వరంలోనున్న దేవాలయాలకు స్థానికంగా తితిదే బోర్డు ఉన్నందున అడ్వైజరీ కమిటీలు అవసరం లేదని భావిస్తున్నాం.

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పందిస్తూ స్థానికంగా కమిటీ లేదు అన్నారు)

MR.SPEAKER: Let him complete the answer please.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు: అధ్యక్షా, వీఐపీలు దర్శనానికి వచ్చినపుడు ఉద్యోగులు, అర్చకులు బయటికి వచ్చి వారితో ఫోటోలు దిగుతున్నారన్న గౌరవసభ్యుని సూచనను ప్రభుత్వం పరిశీలించి అమలుజరపాల్సి ఉంటే తప్పనిసరిగా అమలు జరుపుతాం.

పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఉద్యోగుల బదిలీల బాధ్యతలు దేవస్థానానికే ఉన్నాయి. ఈవో గారికి కల్పించిన సౌకర్యాలు అక్కడి అవసరార్థం కల్పించబడ్డాయి. వీటిలో ఏమైనా లొసుగులు ఉంటే తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిః అధ్యక్షా, చెన్నై, బెంగళూరులోని దేవాలయాల నిర్వహణకు తితిదే నియమించిన బోర్డులున్నాయని చెప్పారు. తితిదేవస్థానం మంత్రి గారికి ఏ రకమైన సమాచారం ఇచ్చారో తెలియదు కాని స్థానికంగా ఏ రకమైన కమిటీలు లేవు. ఏ గ్రామంలో తితిదే ఉందో ఆ గ్రామంలో ప్రజాప్రతినిధులను తితిదే వారు అంటరానివారిగా చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు దర్శనానికి వెళ్లాలంటే ముందు అనుమతి తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. తిరుచానూరు పంచాయతీకి రూ.2 కోట్లు పార్కింగ్ చార్జీలు వస్తున్నాయి. అయినా రోడ్డుకు అడ్డంగా వాహనాలు కనపడుతుంటాయి. దీని పరిష్కారానికి ఒక అడ్వైజరీ కమిటి ఉంటే బాగుంటుంది.

తితిదే రూల్స్‌లో జీ.ఓ.యం.ఎస్.నం.348 ప్రకారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చెయ్యాలే తప్ప, తితిదే అధికారులు చేయరాదు. భక్తులకు సదుపాయాలు కల్పించే దృష్టిలో ఉండాలి గాని వీటికి ఎక్కువగా ప్రాధాన్యతను ఇస్తూ రూల్స్‌కు విరుద్ధంగా చేస్తున్నారు. వీటిపై కూడా మంత్రి గారు దృష్టి సారించాలని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావుః అధ్యక్షా, తితిదేలో స్థానిక కమిటీ అని చెప్పింది తితిదే బోర్డును ఉద్దేశించే చెప్పాను. తితిదే బోర్డు అక్కడే ఉందనే ఉద్దేశంతో చెప్పాను. గౌరవసభ్యుల సూచనలను తప్పకుండా పరిశీలిస్తాం.

**MR.SPEAKER: Now, Question No.66 (60) is postponed at the request of the Member.**

**Now, we will take-up Zero Hour.**

## ZERO HOUR

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి(అనంతపురం-అర్బన్)ః అధ్యక్షా, అనంతపురం నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ వైద్యశాల ఉంది. అందులో అనారోగ్యంతో రోగులు అక్కడ ఉన్న క్యాంటీన్‌లో కలుషితమైన, విషపూరితమైన ఆహారాన్ని తినలేక వారు బ్రతుకుజీవుడా అని బయటికి వెళ్ళి తినే పరిస్థితి ఉంది. దానికి ఒక ప్రయివేటు ఏజెన్సీ ఉంది. గతంలో ఆ ఏజెన్సీకి కాలపరిమితి అయిపోయినప్పటికీ  కొనసాగిస్తున్నారు. దానికి కారణం అధికారులకు, ఆ ఏజెన్సీకి ఉన్న అన్యోన్యత.  రోగులు వైద్యం కథ దేవుడెరుగు, బయటికి వెళ్ళి బ్రతికితే చాలు అన్న పరిస్థితి ఉంది. ఆ ఏజెన్సీని రద్దుచేసి, విషతుల్యమైన ఆహారం నుంచి రోగులను కాపాడవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

రెండవది అధ్యక్షా, ఆ వైద్యశాలలో 300 మంది సిబ్బంది కొరత ఉంది. అందులో 137 మంది నర్సులు లేరు. గతంలో అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ఉన్నప్పుడు, ఆ ఏజెన్సీ ఆనాటి మంత్రి ప్రాపకం లేకనో, మంత్రిని ప్రసన్నం చేసుకోలేకపోవడం వల్లనో ఆ ఫైల్ అటకెక్కింది. వెంటనే ఆ ఏజెన్సీకి అవకాశం ఇచ్చి సిబ్బంది కొరత తీర్చవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. వాటిని పరిశీలించి తప్పకుండా చర్యలు చేపడుతాం.**

శ్రీమతి పాముల పుష్ప శ్రీ వాణి (కురుపం-ఎస్‌టీ) ః నమస్కారం అధ్యక్షా, నా నియోజకవర్గ సమస్యల గురించి సభలో మాట్లాడడానికి మొట్టమొదటిసారిగా నాకు అవకాశం కల్పించినందుకు మీకు, మా అధ్యక్షులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి, నా నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నా నియోజకవర్గంలోని కొమరాడ మండలంలో నాగావళి నది మీద పూల పాడు నుంచి లావేరు వరకు వంతెన నిర్మాణం గురించి అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే పూలపాడు నుంచి లావేరు వరకు మధ్య దూరం ఆరు కిలో మీటర్లుంటుంది. ఆ వంతెన లేకపోవడం వలన గిరిజన ప్రజలు మొత్తం 54 కిలో మీటర్లు చుట్టూ తిరిగి వెళ్లివలసి వస్తున్నది. వంతెన లేకపోవడం వలన గిరిజన ప్రజలు తెప్పల మీద, పడవల మీద వెళ్ల వలసి వస్తున్నందున వాటి ప్రమాదాల కారణంగా ఇప్పటికే సుమారు 34మంది చనిపోవడం జరిగింది. అంతే కాకుండా వంతెన లేని కారణంగా ప్రతి సంవత్సరం అక్కడ జరిగే ప్రమాదాల వల్ల ఇద్దరు ముగ్గురు చనిపోవడం జరుగుతున్నది. మా గిరిజన ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పూలపాడు లావేరు వంతెన నిర్మాణం కోసం వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ సిద్ధా రాఘవ రావుః అధ్యక్షా, తప్పకుండా దాని మీద ఆలోచించి తగు నిర్ణయం తీసుకుంటాము.**

శ్రీమతి జి.లక్ష్మీదేవి(శ్రీకాకుళం)ః అధ్యక్షా, మా శ్రీకాకుళం నియోజకవర్గంలోని టిటిడి కళ్యాణమంటపం శిథిలావస్థకు చేరుకుంది. దానికి తగిన మరమ్మత్తులు చేపట్టి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని నేను సంబంధిత మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

**శ్రీ పైడికొండల మాణిక్యాల రావుః అధ్యక్షా, సభ్యురాలు చెప్పిన అంశాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తాము**

శ్రీ కె.ఎస్.జవహర్(కొవ్వూరు-ఎస్సి)ః అధ్యక్షా, ఈసభలో మొదటిసారిగా నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రధానంగా ఈ రోజున రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్య పూర్తిగా నిర్లక్ష్యానికి గురై విద్యార్థుల భవిషత్తు చాలా ఇబ్బందికరంగా మారిపోయింది. దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజెయ్యాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.**

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(పీలేరు)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా పీలేరు నియెజకవర్గ ప్రజలు తీవ్రమైన తాగునీటి ఎద్దడితో బాధపడుతున్నారు. పీలేరు నియోజకవర్గంలో కొన్ని వందల గ్రామాలలో తాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలు వర్ణనాతీతం. సార్, నేను జిల్లా కలెక్టరు గారిని ఐదారు సార్లు కలిసి ఎక్కడెక్కడ బోర్లు అవసరమో, ఎక్కడెక్కడ పైప్‌లైన్లు అవసరమో ప్రతిపాదనలు సమర్పించినా ఇంతవరకు జిల్లా కలెక్టరు గారు పట్టించుకోలేదు. నా నియోజకవర్గంలో బిందెడు నీళ్లు కావాలంటే ఐదు రూపాయలు ఖర్చు పెట్టవలసివస్తున్నది. నేను అనేక పర్యాయాలు అనగా ఐదారుసార్లు జిల్లా కలెక్టరు, సీఈఓ జిల్లా పరిషత్, ఎస్ఈ ఆర్‌డబ్ల్యుయస్ తదితర జిల్లా యంత్రాంగాన్ని కలిసి విన్నవించినా ఎలాంటి ఫలితం లేదు. పైగా మా జిల్లా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి జిల్లా అయినటువంటి చిత్తూరు జిల్లాలోనే తాగు నీటి పరిస్థితి ఈ విధంగా ఉందంటే మీరు ఒకసారి ఆలోచంచండి. ప్రస్తుతం వర్షాకాలం అయినప్పటికీ వేసవి కాలం లాగా తీవ్రమైన నీటి ఎద్దడి పరిస్థితి ఏర్పడింది. అందుకే మా పీలేరు నియోజకవర్గంలోని గ్రామాలకు తాగునీటి కోసం ఎంత నిధులు అవసరమో వాటిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. అట్లాగే పీలేరు పట్టణానికి త్రాగునీటి కోసం గార్గేయ నది నుండి పైపులైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడానికి తొమ్మిది కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అయితే సంబంధిత కాంట్రాక్టరు ఆ పనులు చేపట్టడానికి డిలే చేస్తున్నాడు. వెంటనే ఆ పనులు పూర్తి చేయించినట్లయితే పీలేరు పట్టణ తాగునీటి సమస్య తొలగిపోగలదు. కాబట్టి తక్షణమే ఆ పనులు చేయించాలని నేను మీ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.**

శ్రీ పి.రవీంద్రనాథ్‌రెడ్డి(కమలాపురం)ః అధ్యక్షా, వైఎస్సార్ జిల్లాలోని నా నియోజకవర్గంలోగల చెన్నూరు మండలంలో కోఆపరేటివ్ సెక్టార్‌లో ఒక షుగర్ ఫ్యాక్టరీ వుంది. ఆ ఫ్యాక్టరీ 01.04.2008 నుండి క్రష్షింగ్ ఆపివేయడం జరిగింది. ఆ ఫ్యాక్టరీకి సంబంధించి 8,740 మంది షేర్‌హోల్డర్స్ వున్నారు. అది దాదాపు 40 ఏళ్ల కిందట ప్రారంభించబడింది. గతంలో ఆ ఫ్యాక్టరీ కింద జిల్లాలోని కేసీ కెనాల్ పరీవాహక ప్రాంతానికి సంబంధించిన 13 మండలాలలో షుగర్‌కేన్ పండించేవారు. ఆ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తే 13 మండలాల పరిధిలోని చెరుకు రైతులకు ఎంతో ఊరట కలుగుతుంది కాబట్టి ఆ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ఆ ఫ్యాక్టరీకి చేరిన ఉద్యోగులు, కార్మికులకు 30 నెలల జీతాలు బకాయిలున్నాయి. వాటిని వాళ్లకు చెల్లించాల్సిన అవసరమున్నది. కార్మికులు నివసిస్తున్న కాలనీలలోని ఇళ్లు శిథిలావస్థకు చేరుకొని ఇప్పుడో అప్పుడో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. పైగా ఆ ఇళ్లకు విద్యుత్తు, మంచినీరు లాంటి కనీస వసతులు కూడా లేకపోవడం వల్ల, కనీసం రేషన్ కార్డులు కూడా లేనందువల్ల వాళ్లు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. అందువల్ల ఆ ఫ్యాక్టరీని కోఆపరేటివ్ సెక్టార్‌లో రివైవ్ చేయలేకపోయినట్లయితే కనీసం దానిని ప్రభుత్వ పరంగా గాని, ప్రైవేట్ పరంగా కాని తెరిపించినట్లయితే ఆ కార్మికులకు మేలు జరుగుతుంది. వాళ్లకు దాదాపు ఒక కోటి యాభై లక్షల రూపాయల మేరకు జీతాల బకాయిలున్నాయి. అట్లాగే రిటైర్డ్/డిసీజ్డ్ కార్మికులు, ఉద్యోగులకు సంబంధించిచెల్లించవలసిన బకాయిలు దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు ఉన్నాయి. వాటన్నిటినీ చెల్లించే ఏర్పాటు చేయాలని నేను మీ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.**

శ్రీ బగ్గు రమణ మూర్తి (నర్సన్నపేట)ః అధ్యక్షా, నా నియోజకవర్గమైన నరసన్నపేట హెడ్ క్వార్టర్స్‌లో ఒక ఏరియా ఆసుపత్రి వుంది. అది శిథిలావస్థకు చేరిపోవడంతో దానిని ఖాళీ చేసి బయట ఆసుపత్రిని నిర్వహించడం జరుగుతున్నది. ఆ ఆసుపత్రిలో గతంలో నెలకు సుమారుగా 400 ఆపరేషన్లు జరిగేవి. ఆ ఆసుపత్రి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే బాగా గుర్తింపు పొందిన ఆసుపత్రి. కనుక ఆ ఆసుపత్రికి తక్షణమే భవనాన్ని మంజూరు చేసి నా నియోజకవర్గ ప్రజలను, ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవలసిందిగా నేను సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. దానికి హామీ ఇస్తారని ఈ సభ ద్వారా ఆశిస్తున్నాను.

**శ్రీ కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, తప్పకుండా త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటాము.**

శ్రీ గొల్లపల్లి సూర్యా రావు(రాజోలు-ఎస్‌సి): ధన్యవాదాలు అధ్యక్షా, హోమ్ మినిస్టర్ గారికి సంబంధించిన అంశాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకొస్తున్నాను. తూర్పు గోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలోని మల్కిపురం అనే గ్రామంలో ఈ నెల 21వ తేదీన రాత్రి సుమారు ఎనిమిదిన్నర తొమ్మిదిన్నర మధ్య కాలంలో గుగ్గిళ్ల సీతారత్నం అనే మహిళ ఇంట్లోకి కొందరు దుర్మార్గులైన దొంగలు ప్రవేశించి ఆమెను భయభ్రాంతురాల్ని చేసి ఆవిడను చంపి ఆ ఇంట్లో వున్న బంగారపు వస్తువలన్నింటినీ పట్టుకుపోయారు. ఆమె భర్త గుగ్గిళ్ల సాయిబాబు ఆ గ్రామంలో చిన్న మెడికల్ షాపు నడుపుకునే వ్యక్తి.

...

రాత్రి 8.30 నుంచి 9.00 గంటల మధ్య అందరూ నిద్రపోయే సమయం కూడా కాదు. వారి ఇంట్లో ఒక కుక్క కూడా ఉంది. కానీ దానికి మత్తు మందు కలిపిన బిస్కట్లు అందించడంవలన కుక్కను కూడా అరవకుండా చేసి హత్య చేసిన నేపథ్యంలో ఆ ప్రాంతంలోని ప్రజలు భయభ్రాంతులయ్యారు. అవసరమైతే ప్రత్యేక పోలీసు అధికారుల ద్వారా లేదా సిఐడి విభాగం ద్వారా పరిశోధన చేయించి అంతటి దుర్మార్గానికి పాల్పడిన నేరగాళ్లను పట్టుకొని ఆ ప్రాంత ప్రజల భయాందోళనలను తొలగించాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ నిమ్మకాయల చినరాజప్ప(పెద్దాపురం): అధ్యక్షా, ఈ విషయం మా దృష్టికి వచ్చింది. అధికారులను కూడా ఆదేశించడం జరిగింది. నేరస్థులను పట్టుకోవడానికి తగు చర్యలు తీసుకొంటాం.**

శ్రీ బి.అశోక్(ఇచ్ఛాపురం): అధ్యక్షా, ధన్యవాదాలు. మా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఉంది. గత సంవత్సరం అనగా అక్టోబర్ 12, 2013న సంభవించిన ఫైలిన్ తుపాను వల్ల మా ప్రాంతంలోని కొబ్బరి తోటలకు భారీగా నష్టం సంభవించింది. పంట నష్టం నమోదు చేసేటప్పుడు అప్‌రూటెడ్ ట్రీస్, క్రౌన్ డామేజ్ ట్రీస్, క్రౌన్ బ్రోకెన్ ట్రీస్, లాడ్జ్‌డ్ ట్రీస్‌గా ఎన్యుమరేషన్ చేశారు. కానీ నష్టపరిహారం అందించే విషయంలో కేవలం అప్‌రూటెడ్ ట్రీస్‌క్ మాత్రమే అందిస్తామని చెబుతున్నారు. కానీ 1999లో తుపాను సంభవించినపుడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నెల రోజుల్లోనే రైతులకు పరిహారం అందించారు. కానీ ఫైలిన్ తుపాను సంభవించి భారీ పంట నష్టం జరిగి సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు పరిహారం అందించలేదు. ఆ విషయంలో మంత్రివర్యులు సరైన సమాధానం ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. త్వరలో చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.**

శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి(మంగళగిరి)ః అధ్యక్షా, దశాబ్దాల చరిత్ర గలిగిన ప్రకాశం బ్యారేజ్ అటు గుంటూరు జిల్లాను, ఇటు కృష్ణా జిల్లాను కలుపుతుంది. ఇరిగేషన్ అధికారుల సూచనలు, సలహాల మేరకు పోలీసులు బ్యారేజ్‌పై భారీ వాహనాలను అనుమతించకుండా బ్యారికేట్ ఏర్పాటుచేశారు. కానీ ఆ బ్యారికేట్లు చాలా తక్కువ ఎత్తులో అమర్చడం వలన అంబులెన్స్‌లు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. అంతే గాకుండా ఆటోలలో ప్రయాణిస్తున్న వారికి ఇబ్బందిగా ఉండి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. సమీప ప్రాంతాల రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లు తదితరాలను చిన్న చిన్న ఆటోలలో మార్కెట్‌కు తరలించడానికి కూడా ఇబ్బందిగా ఉంది. ఆ బ్యారికేట్ల ఎత్తు పెంచమని, అంబులెన్స్‌లు వెళ్లే విధంగా వాటిని ఏర్పాటుచేయమని కోరుతున్నాను. కనీసం సెట్విన్ బస్సులనైనా ప్రకాశం బ్యారేజ్ మీద వెళ్లేందుకు అనుమతించమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ సిద్ధా రాఘవరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకొని గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.**

శ్రీమతి వంతల రాజేశ్వరి(రంపచోడవరం)ః అధ్యక్షా, మా రంపచోడవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలలో 608 గ్రామాలు, 125 పంచాయతీలున్నాయి. జిల్లాలోని 48 శాతం ప్రాంతం గిరిజన ప్రాంతంగా ఉంది. మిగిలిన 52శాతం భూభాగంలో 18 నియోజకవర్గాలున్నాయి. నేటికీ మా నియోజకవర్గంలోని గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. అలాగే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రహదారుల సదుపాయం చాలా ముఖ్యం కాబట్టి రహదారి సౌకర్యం కల్పించాలి. ఇప్పటికే దారుణంగా దెబ్బతిన్న రోడ్లను ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. అలాగే మా నియోజకవర్గంలో చాలా వంతెనలు, కల్వర్టులు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. కాబట్టి రోడ్లు, వంతెనలు, కల్వర్టుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ సిద్ధా రాఘవరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకొని గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.**

శ్రీ ఆర్.ప్రతాప్‌కుమార్ రెడ్డి (కావలి)ః అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, మా అధ్యక్షులకు, మంత్రివర్గానికి, శాసనసభ్యులందరికీ నమస్కారం. ముఖ్యంగా 2004 తర్వాత రాజశేఖరరెడ్డిగారు రైతు పక్షపాతిగా మారారు. ఈ రోజు ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టి చంద్రబాబు నాయుడు గారు రైతు పక్షపాతిగా మారానని అంటున్నారు. కావలి నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాల నుంచి కావలి కాలువ కింద పంటలు పండక ఎండిపోయిన పరిస్థితులున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ

విధంగా కాకూడదు. కావలి కెనాల్‌కు 600 క్యూసెక్కుల నీరు వస్తుంది. కానీ సరైన స్లోప్స్ లేకపోవడంవలన అక్కడ ఇసుక బస్తాలు వేసి నీటిమట్టం పెంచి పొలాలకు పంపించాల్సిన పరిస్థితి ఉంది. అలా కాకుండా ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందాలంటే ఆ కాలువ సామర్థ్యాన్ని పెంచి సరైన స్లోప్స్ మెయిన్‌టైన్ చేస్తేనే జరుగుతుంది కాబట్టి ఆ విధంగా స్లోప్స్ మెయిన్‌టైన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

కావలి నియోజకవర్గంలో సింగాయపాలెం గ్రామంలో 400 మంది నివసిస్తున్నారు. ఆ గ్రామం నుంచి పక్కనున్న అరకిలోమీటరు దూరంలోని పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలి. కానీ మధ్యలో ఒక చెరువు ఉండడం, ఆ చెరువులోని నీటిమట్టం వలన నీటిని దాటి వెళ్లడానికి వీలులేక చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడంవలన ఏడు కిలోమీటర్ల దూరం ఉంది. ఆ గ్రామానికి బస్సు సౌకర్యం లేదు, కనీసం ఆటోలు కూడా వెళ్లని పరిస్థితి ఉంది. ఆ ప్రాంతమంతా ఇసుక ప్రాంతం కాబట్టి రోడ్డు కూడా లేదు. కాబట్టి ఆ చెరువుపై బ్రిడ్జిని మంజూరు చేసి నిర్మించి విద్యార్థులకు చదువుకొనేందుకు అవకాశం కల్పించాలి. విద్యార్థులు బడికి వెళ్లాలంటే వాన రాకూడదు, వాన వచ్చిందంటే విద్యార్థులు బడికి వెళ్లలేరు కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి ద్వారా తగు చర్యలు తీసుకొని గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.**

శ్రీ తోట త్రిమూర్తులు(రామచంద్రపురం)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం నీటిపారుదల శాఖకు, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించినది. ఎపుడో పూర్వం బ్రిటీష్ పరిపాలనా కాలంలో నేవిగేషన్ సిస్టం ద్వారా జలరవాణా జరిగేది. అప్పటి విధానాన్ని అభివృద్ధి చెందిన ఆధునిక కాలంలో ఉపయోగించడంవల్ల కాలువల మీద వంతెనలు కట్టడానికి కోటి రూపాయలు ఖర్చు అయితే అప్రోచెస్‌కు రెండు మూడు కోట్ల రూపాయలు అవుతుంది. గతంలో రోడ్డు రవాణా సౌకర్యం సరిగా లేకపోవడంవలన కాలువల ద్వారా తెరచాప పడవలలో రవాణా జరిగేది. కానీ ప్రస్తుతం మరబోట్లు వచ్చాయి, రవాణా పెరిగింది. కానీ అపుడు ఉన్న నేవిగేషన్ సిస్టమ్‌ను ఇపుడు కూడా ఫాలో కావడం వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగమవుతున్నది. బ్రిడ్జిలు నిర్మించడానికయ్యే వ్యయం కన్నా అప్రోచెస్ వేయడానికి ఎక్కువ వ్యయం అవుతున్నది. కాబట్టి నేవిగేషన్ విధానంలో మార్పులు చేసేందుకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేరకు మాత్రమే వంతెన ఎత్తు పెంచేందుకు చర్యలు తీసుకొంటే బాగుంటుంది కాబట్టి ఆ విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి ద్వారా తగు చర్యలు తీసుకొని గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.**

శ్రీ గద్దె రామమోహనరావు(విజయవాడ-ఈస్ట్)ః అధ్యక్షా, విజయవాడ నగరం చాలా కాలం నుంచి ప్రాముఖ్యత కలిగిన నగరమైనా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత అందరి నోళ్లలోనూ నానుతున్న ప్రధాన నగరం. ఆ నగరం 2004వరకు అంటే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటివరకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వపరిపాలన చేసుకోగలిగేది. కానీ గత పది సంవత్సరాల నుంచి అప్పటి అధికారుల లోపంవల్ల గానీ, గత పాలకుల అశ్రద్ధ వల్ల కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను తప్పుగా ఇంటర్‌ప్రెట్ చేయడం వలన, అదే విధంగా కొన్ని అవాస్తవ గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం వలన ఆ పథకాలకు అయ్యే వ్యయంలో 30శాతం విజయవాడ నగర కార్పోరేషన్ భరించే విధంగా చేయడం జరిగింది. ఆ విధంగా ఆ పథకాలకు ముప్పై శాతం నిధులు ఇవ్వలేక ఆయా పథకాలు మధ్యలో ఆగిపోయాయి. ఈ రోజున విజయవాడ నగరంలో ఎలాంటి పరిస్థితి వచ్చిందంటే కార్పోరేషన్ సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు చెల్లించలేని పరిస్థితి. అదే విధంగా కాంట్రాక్టర్లకు సైతం మూడు సంవత్సరాల క్రితం సమర్పించిన బిల్లులకు ఈ రోజు చెల్లింపులు చేసే పరిస్థితి ఉంది.

ఈ మూడు నెలల్లో నారా చంద్రబాబు నాయుడు గారి చొరవ వల్ల కొంత వరకు నిధులు మంజూరు చేసి జీతాలు, బిల్లులు ఇవ్వడం జరుగుతోంది. కానీ ఇప్పటికైనా ప్రభుత్వం మరింత స్పందించి ఇతర కార్పోరేషన్లలో ఏవిధంగానైతే ఉద్యోగస్తులకు 010 పద్దు కింద ప్రభుత్వమే జీతాలిస్తోందో అదేవిధంగా విజయవాడ నగర పాలక సంస్థకు 010 పద్దు కింద జీతాలను ఇవ్వాలని కోరుతున్నాను. గత మూడు సంవత్సరాల నుంచి కాంట్రాక్టర్లకు ఎవరికైతే బిల్లులు చెల్లించలేదో వాళ్లందరికీ ప్రభుత్వం ఒక స్వల్పకాలిక రుణం ద్వారా గానీ లేదా ఇతర విధాలుగా వారికి ఇవ్వాల్సిన బకాయిలను ఒకేసారి ఇచ్చి విజయవాడ నగర పాలక సంస్థను గాడిలో పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీదుంది. మున్సిపల్ శాఖా మంత్రి గారు, ఆర్థిక శాఖా మంత్రి గారు దీని మీద సమగ్రంగా చర్చించి పరిపూర్ణంగా న్యాయం చేసి విజయవాడ నగర పాలక సంస్థను గాడిలో పెట్టాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాధ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తాను.**

డా.దేశాయి తిప్పారెడ్డిః అధ్యక్షా, మదనపల్లి నియోజక వర్గంలో తాగునీటి సమస్య చాలా భయంకరంగా వుంది. మదనపల్లి పట్టణంలో 10, 15 రోజులకు కూడా నీళ్లు రాని

పరిస్థితి వుంది. గ్రామాల్లో 664 పల్లెలున్నాయి. వాటిలో 550 పల్లెల్లో కనీసం బోర్లు లేవు, త్రాగడానికి రెండు, మూడు కిలోమీటర్లు నడచి త్రాగునీరు తెచ్చుకోవలసిన పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో మంత్రి గారిని నేను కోరుకునేది, మంత్రి గారు చూస్తాం, చేస్తామని అనకుండా ఖచ్చితంగా తాగునీటి సమస్యను సత్వరం పరిష్కరించాలని మీద్వారా కోరుతున్నాను. తక్షణ పరిష్కారం కొరకు కనీసం రూ.10 కోట్లు కేటాయించి తాగునీటి సమస్యను తీర్చాలని, శాశ్వత పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవాలని, సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పూర్తి చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తాను.**

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ(పిఠాపురం)ః అధ్యక్షా, మొదటిసారి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మా కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వంగా గీత బ్లాక్ అని ఒక బ్లాక్ పెట్టడం జరిగింది. దానికి చట్టపరమైన అనుమతులు లేవు. వాస్తవానికి ప్రభుత్వం పెట్టిన ఆసుపత్రిని పేదవాళ్లు అక్కడకు వెళ్లినప్పుడు ఆవిడే అక్కడ ఆసుపత్రి పెట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. అందుచేత చట్టపరంగా ఏవిధమైన అనుమతులు లేకుండా పేరు పెట్టారు కాబట్టి ఆ పేరును తీసేయాల్సిందిగా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము.**

MR.SPEAKER: Now tea-break for 15 minutes.

**(The House then adjourned at 10.43 am for Tea Break for 15 Minutes)**

**(విరామనంతరం సభ తిరిగి ఉ.గం 11.04 లకు సమావేశమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR.SPEAKER: Now, General Discussion on Budget. Sri Jagan Mohan Reddy garu..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, బడ్జెట్ మీద చర్చా కార్యక్రమంలో ఇనిషియేట్ చేస్తూ అవకాశమిచ్చినందుకు మీకు కృతజ్ఞతలను తెలుపుకొంటున్నాను. గౌరవనీయులైన ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ మొట్టమొదటి పేజీలో ఏమి చెప్పారో చూడండి చదువుతాను. “This is the first Budget of the State of Andhra Pradesh after reorganization of the State. I

have the privilege of presenting the Budget once again almost after ten years. As the Hon'ble Members are aware the interregnum period is characterized largely by lack of development vision, strategic direction and rampant corruption, failure of governance". మొట్టమొదటి పేజీలోనే మంత్రి గారు అంటున్నారు. 10 సంవత్సరాల కాలం తర్వాత తాను బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందని అంటూ, తాను ప్రతిపక్షంలో ఉన్న ఆ 10 సంవత్సరాల కాలం చాలా అన్యాయమైనదని, ఆ కాలంలో చాలా lack of development vision. ఆ పీరియడ్‌లో ఒక strategic direction లేదు, rampant corruption, failure of Governance అని sweeping remarks.. చేస్తూ పోయారు. ఇది ఇంతటితో ఆగిపోలేదు. మంత్రి గారి కన్నా ముందు ప్రవేశపెట్టిన గవర్నర్ గారి ప్రసంగంలో కూడా ఇంచుమించు ఇదే మాదిరిగా చెప్పుకొచ్చారు. ఆ తర్వాత వైట్ పేపర్స్ అంటూ రకరకాల ఎల్లో పేపర్స్‌ని రిలీజ్ చేసుకుంటూ పోయారు. దాంట్లో కూడా ఇదే చెప్పుకొచ్చారు. ఆ తర్వాత తయారు చేసిన బడ్జెట్ స్పీచ్‌లో కూడా అదే చెప్పుకొంటూ వచ్చారు. ఇంతగా, చంద్రబాబు నాయుడు గారి గవర్నమెంటు 20 ఏళ్ల క్రిందకు వెళ్లి, 20 ఏళ్ల క్రితం 10 సంవత్సరాల పాటు మేము పరిపాలన బాగా చేశాము. ఆ తర్వాత 10 సంవత్సరాల కాలమంతా సర్వనాశనమైపోయిందని ఎందుకు ఇంతగా చెప్పుకొస్తున్నారని ఆలోచిస్తే ఎవరికైనా అర్థమైయ్యేదేమంటే "తామిచ్చిన హామీలను నెరవేర్చలేని పరిస్థితుల్లో గత ప్రభుత్వాల మీద నెపాన్ని నెట్టివేసే ప్రయత్నం అన్నది ఎవరికైనా అర్థమవుతుంది. వీళ్ల వ్యవహార శైలిని చూసినప్పుడు నాకు ఒక సామెత గుర్తుకొస్తుంది. "ఆడలేక మద్దెల ఓడు" అని.

(అంతరాయం)

ఒక డ్యాన్సర్ ఏమన్నదంటే, నేను డ్యాన్స్ సరిగ్గా చేయకపోవడానికి గల కారణమేమంటే, ఆ మద్దెల సరిగ్గా సౌండ్ చేయడం లేదు కాబట్టి నేను డ్యాన్స్ సరిగ్గా చేయడం లేదు అన్నదంట. మొత్తానికి గవర్నర్ స్పీచ్ దగ్గర నుంచి వైట్ పేపర్ల దగ్గర నుంచి బడ్జెట్ స్పీచ్ వరకు, అంతా కూడా ఎలా ఉందంటే 'ఆత్మ స్తుతి-పరనింద' దాని అర్థమని అంతోఇంతో వీళ్లకు తెలుసనుకొంటాను. వీళ్లు ఇంతగా, గత ప్రభుత్వాలు చాలా అన్యాయంగా పరిపాలన చేశాయి, అందుకే మేము సరిగ్గా పరిపాలన చేయలేకపోతున్నాం, అన్నట్లు మీనింగు వచ్చే విధంగా మాట్లాడుతుంటే ఒక్కొక్కసారి నిజంగా వీళ్లకు అవగాహన ఉందా అనే సందేహం కలుగుతుంది.

...

అధ్యక్షా, మొత్తానికి ఈ ప్రభుత్వం గవర్నర్ గారి ప్రసంగం దగ్గర్నుంచి, శ్వేత పత్రాల దగ్గర్నుంచి (White Papers), నిన్నటి బడ్జెట్ ప్రసంగం వరకు కూడా అంతా ఎట్లుందంటే "ఆత్మ స్తుతి పర నింద" అనే నానుడిలాగ ఉంది. గౌరవ సభ్యులందరికి ఆ నానుడి అర్థం తెలుసునని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల వల్లే ప్రస్తుత మా ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతోందనే విధంగా అధికారపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. తద్వారా వీళ్లకు అవగాహన ఏమైనా ఉందా అనే సందేహం మాకు కల్గుతోంది.

("మీ దగ్గర అవగాహన నేర్చుకోవాల్సిన అవసరం లేదు" అన్న వ్యాఖ్యలు అధికారపక్షం వైపు సభ్యుల నుంచి వినబడ్డాయి)

అందుకే ట్యూషన్లు చెబుతున్నాను. నేర్చుకోండి.

అధ్యక్షా, ఏ ప్రభుత్వానికైనా గత ప్రభుత్వాలు అవలంభించిన విధానాల యొక్క పరిస్థితి బాగుందా, బాగోలేదా అని మామూలుగా చెప్పడానికి గానీ, లేదా ఏ ప్రభుత్వమైనా కూడా అది ఒక దేశం గురించి గానీ, రాష్ట్రం గురించి గానీ, ప్రభుత్వ పరిపాలన గురించి గానీ బాగుందా, బాగోలేదా అని చెప్పడానికి గాను కొన్ని పారామీటర్స్ ఉంటాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారైన అనే పారామీటర్స్ చెప్పాల్సి ఉంటుంది, అమెరికా అధ్యక్షుడు శ్రీ ఒబామా గారైనా అవే పారామీటర్స్ చెప్పాల్సిందే. చివరకు ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి గారైనా అవే పారామీటర్స్ చెప్పాలిందే. పాలన బాగుందా, బాగోలేదా అని ఎవరైనా విశ్లేషించాలంటే పారామీటర్స్ ప్రధానంగా కొలబద్ధగా ఉంటుందనే విషయం అందరికి తెలిసిందే.

అధ్యక్షా, ఈ పారామీటర్స్ అంటే జి.డి.పి.గ్రోత్‌రేట్. జి.డి.పి గ్రోత్‌రేట్ అంటే రాష్ట్రంలో స్థూలంగా ఉత్పత్తుల విలువలు అని అర్థం. వ్యవసాయం గానీ, ఇండస్ట్రీ గానీ, సర్వీసెస్ గానీ వాటిని ఏ పిరియడ్‌లో కంపేర్ చేస్తున్నామో ఆ కాలంలోని స్థూల ఉత్పత్తుల విలువలు గతంతో కంపేర్ చేస్తే పెరిగాయా, తగ్గాయా, ఎలా ఉంది అనే ఆధారంగానే ఆ కాలాన్ని డిఫైన్ చేస్తారు. మరొక ఫ్యాక్టర్ ఏదైనా ఉంటుందా అంటే, "పర్ క్యాపిటా ఇన్‌కం" అనేది ఒకటి. పర్ క్యాపిటా ఇన్‌కం అంటే స్థూల ఉత్పత్తులేవైతే వస్తాయో, ఉదాహరణకు అగ్రికల్చర్ దగ్గర్నుంచి, మ్యానుఫ్యాక్చర్ దగ్గర్నుంచి, ఇండస్ట్రీ దగ్గర్నుంచి వచ్చిన స్థూల ఉత్తత్తులను జనాభాతో భాగించాల్సి ఉంటుంది. ఆ వచ్చినదే పర్ క్యాపిటా ఇన్‌కం. అంటే తలసరి ఆదాయం అని అర్థం. ఇవేగాకుండా Fiscal Management System పరిధిలో వచ్చే రెవెన్యూ డెఫిసిట్ ఎలా ఉంది? ఆ కాలంలో రెవెన్యూ డెఫిసిట్ ఉందా, సర్‌ప్లస్ ఉందా? పరిస్థితిని బేరీజు వేయాల్సి ఉంటుంది. టోటల్ ఎక్స్‌పెండీచర్‌లో ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఎంతుంది? టోటల్ డెట్ జి.యస్.డి.పి. మీద ఎంత శాతముంది? డెట్ అంటే అప్పు. జి.యస్.డి.పి (Gross Scale Domestic Product) గురించి ఇంతకు ముందు నేను చెప్పినట్టుగా ఏ శాతంలో అప్పు ఉంది? అదే విధంగా ఆస్తులు, అప్పులు ఏ నిష్పత్తిలో ఉన్నాయి? ఇవే గాకుండా Human Development Index, అదే విధంగా Economic Freedom Index వంటి వాటిని ఆధారంగా చేసుకుని ఎవరైనా సరే ఫలానా పాలన బాగుంది, ఫలానా వారి పాలన బాగోలేదనే నిర్ధారణకు వస్తారు.

అధ్యక్షా, ఈ లెక్కలన్నీ ఎవరో ఇష్టమొచ్చినట్టుగా చేసే పరిస్థితి ఉండదు. ఎవరి ఇష్టమొచ్చినట్టుగా వారు చేసే పరిస్థితి కూడా ఉండదు. వీటినన్నింటిని కూడా most prestigious institutes, independent institutions తయారుచేస్తాయి. ఉదాహరణకు G.D.P. per capita income వంటి వాటిని C.S.O. (Central Statistical Organization) సంస్థ, Fiscal Management గురించి మాట్లాడాల్సివస్తే, Auditor Analyze Documents R.B.I., C.A.G. వంటి సంస్థలు, ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియా సంస్థ Human Development Index, Cato Insitute సంస్థ Economic Freedom మీద నివేదికలను సిద్ధం చేస్తాయి. ఇటువంటి ప్రెస్టీజియస్ ఇనిస్టిట్యూట్స్ ఆయా సంస్థల నివేదికలను పిరియాడికల్‌గా ఇస్తుంటాయి. ఈ నివేదికలన్నీ ఆయా సంస్థల వెబ్‌సైట్‌లోకి వెళ్తే అందుబాటులో ఉంటాయి.

అధ్యక్షా, ఇక్కడ ఆశ్చర్యమేసే అంశమేమిటంటే, ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రస్తావించిన అంశాలను ఆయా ప్రెస్టీజియస్ ఇనిస్టిట్యూట్స్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన పది సంవత్సరాల కాలం నాటి సమాచారంతో బేరీజు వేయడం జరిగింది. పది సంవత్సరాల కాలం నుంచి రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల గురించి పదే పదే చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఎంతో గొప్పగా చెబుతోంది. ఆ డేటాను పరిశీలించి చూస్తే, 2004వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు పది సంవత్సరాల కాలంలో జరిగిన రాష్ట్రాభివృద్ధి ఏ విధంగా జరిగిందో ఆయా ప్రెస్టీజియస్ సంస్థల వెబ్‌సైట్‌లోకి వెళ్లి చూస్తే తెలుస్తుంది.

అధ్యక్షా, గ్రోత్ రేట్‌ను ఒకసారి చూసినట్లైతే ఒక విషయం తేటతెల్లమవుతుంది. గ్రోత్ రేట్ గురించి నేను ఇంతకు ముందు చెప్పినట్టుగా రాష్ట్ర స్థూల ఉత్పత్తుల విలువలు అంటే వ్యవసాయానికి సంబంధించిన సెక్టార్ లోనూ, ఇండస్ట్రీకి సంబంధించిన సెక్టార్‌లోనూ, సర్వీసెస్‌కు సంబంధించిన సెక్టార్‌లోనూ ఆ మూడు సెక్టార్‌లకు కట్టిన విలువలు ఏ విధంగా పెరిగాయి, ఏ మేరకు పెరిగాయనే విషయాన్ని గమనించాలి. వ్యత్యాసం గురించి సులభంగా తెలుసుకోవాలంటే, చంద్రబాబు నాయుడు గారి పరిపాలనకంటే పది సంవత్సరాలు ముందుకుపోవాల్సి ఉంటుంది. 1984వ సంవత్సరం నుంచి 1994వ సంవత్సరం వరకు వ్యత్యాసాన్ని చూడాల్సి ఉంటుంది. చంద్రబాబు నాయుడు గారి కంటే ముందు కాలంలో వ్యవసాయానికి సంబంధించిన గ్రోత్ 2.38%, ఇండస్ట్రీ గ్రోత్ రేట్ 8.26%, సర్వీసెస్ గ్రోత్ రేట్ 7.30%. మొత్తం మూడు సెక్టార్లను కలిపితే వచ్చిన యావరేజ్ జి.యస్.డి.పి.గ్రోత్ రేట్ 5.38%. అదే చంద్రబాబు నాయుడు గారి హయాంలో 1994వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు ఉన్న జి.యస్.డి.పి. గ్రోత్ రేట్ విషయానికొస్తే, వ్యవసాయ రంగంలో గతంలో గ్రోత్‌రేటుంటే 2.38% చంద్రబాబు నాయుడు గారి పది సంవత్సరాల హయాంలో 3.73%కు కొంచెం పెంచగలిగారు. ఇండస్ట్రీ సెక్టార్‌కు వచ్చేసరికి చంద్రబాబు నాయుడు గారి పాలన కంటే ముందు పది సంవత్సరాలు

8.26% గ్రోత్ రేటుంటే, చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఆ గ్రోత్ రేట్ కొంచెం తగ్గి 6.51%కు పడిపోయింది. సర్వీసెస్ సెక్టార్‌లో చంద్రబాబు నాయుడు గారి కంటే ముందు పది సంవత్సరాల గ్రోత్ రేట్ 7.30% గా నమోదైతే, చంద్రబాబు నాయుడు గారి 1994వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు సాగిన పాలనలో 7.09%కు తగ్గింది. గ్రోత్ రేట్ శాతం తగ్గినట్టుగా నమోదైంది. మొత్తానికి 1994వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు జరిగిన చంద్రబాబు నాయుడు గారి పాలనలోని మూడు సెక్టార్స్ నుంచి యావరేజ్ జి.యస్.డి.పి. గ్రోత్ రేట్ 5.72%గా నమోదైంది. అంటే చంద్రబాబు నాయుడు గారి కంటే ముందు సాగిన పది సంవత్సరాల పాలనలో 5.38% జి.యస్.డి.పి.గ్రోత్ రేటు నమోదైతే, చంద్రబాబు నాయుడి గారి పది సంవత్సరాల కాలంలో నమోదైన జి.యస్.డి.పి. గ్రోత్ రేటు 5.72% అని అర్థం. అంటే గత పది సంవత్సరాల పాలనలో 53 మార్కులొచ్చినట్లైతే, చంద్రబాబు నాయుడు గారి పాలనలో 57 మార్కులొచ్చినట్టుగా ఊటంకించొచ్చు. అదే విధంగా 2004వ సంవత్సరం నుంచి 2009వ సంవత్సరంలో సాగిన స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి పాలన గురించి ఒకసారి చెప్పాలంటే, వ్యవసాయ సెక్టార్‌లో చంద్రబాబు నాయుడు గారి హయాంలో 3.73% జి.యస్.డి.పి. గ్రోత్ రేటుంటే, రాజశేఖర రెడ్డి గారు పాలించిన 2004-2009వ సంవత్సరం మధ్య ఐదు సంవత్సరాల కాలంలో జి.యస్.డి.పి. గ్రోత్ రేటు 6.10%. ఇండస్ట్రీ సెక్టార్‌కు వస్తే, చంద్రబాబు నాయుడు గారి పాలన సాగిన 1994-2004 సంవత్సరాల మధ్య కాలంలో జి.యస్.డి.పి. గ్రోత్ రేట్ 6.51% ఉండగా, రాజశేఖరరెడ్డి గారి 2004-2009వరకు సాగిన పాలనలో ఇండస్ట్రీ గ్రోత్ రేట్ 10.90%కు పెరిగింది.

అధ్యక్షా, సర్వీసెస్ రంగానికొస్తే, చంద్రబాబు నాయుడు గారి హయాంలో 7.09% జి.యస్.డి.పి. గ్రోత్ రేటుంటే, రాజశేఖర రెడ్డి గారు పాలించిన 2004-2009వ సంవత్సరం మధ్య ఐదు సంవత్సరాల కాలంలో జి.యస్.డి.పి. గ్రోత్ రేటు 10.61% గా నమోదైంది. మొత్తం యావరేజ్ జి.యస్.డి.పి.ని కూడితే యావరేజ్ జి.యస్.డి.పి. గ్రోత్ రేట్ రాజశేఖరరెడ్డి గారి హయాంలో 9.60%గా రిజిష్టర్ అయింది. అంటే దానర్థం చంద్రబాబు నాయుడు గారి కన్నా ముందు పది సంవత్సరాల కాలంలో సాగిన పాలనకు 53 మార్కులొస్తే, చంద్రబాబు నాయుడు గారి హయాంలో 57 మార్కులొస్తే, రాజశేఖరరెడ్డి గారి పాలనకు 96 మార్కులొచ్చినట్టుగా లెక్కలోకి శాతాన్ని తీసుకోవచ్చు. రాజశేఖరరెడ్డి గారి మరణానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజశేఖరరెడ్డి గారి అంత గొప్పగా పరిపాలన సాగించలేకపోయాయి. కానీ ఆయా ప్రభుత్వాల లెక్కలను ఒకసారి చూస్తే, 2009వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు వ్యవసాయరంగానికి సంబంధించిన రాజశేఖరరెడ్డి హయాంలో 6.10% జి.యస్.డి.పి. గ్రోత్ రేట్ నమోదుకాగా, 2009-2014 మధ్య కాలంలో ఆ శాతం 3.94% కు తగ్గింది. ఇండస్ట్రీ సెక్టార్ విషయంలో 2004-2009 మధ్య కాలంలో చూస్తే 10.90% రాజశేఖరరెడ్డి గారి హయాంలో నమోదు కాగా, 2009-2014 మధ్య కాలంలో 5.05% గా నమోదైంది. సర్వీసెస్ రంగానికొస్తే, 2004-2009 మధ్య కాలంలో చూస్తే 10.61% రాజశేఖరరెడ్డి గారి హయాంలో

నమోదు కాగా, 2009-2014 మధ్య కాలంలో 8.84% తక్కువగా నమోదైంది. అన్ని వెరశి చూస్తే యావరేజ్ జి.యస్.డి.పి. గ్రోత్ రేట్ 6.86%.

...

సర్వీస్ సెక్టార్ 2004–2009 లో రాజశేఖరరెడ్డి గారి హయాంలో 10.61శాతంగా నమోదు అయి వుంటే, 2009 నుండి 2014వ సంవత్సరంలో అది తగ్గి8.84శాతంగా నమోదు అయింది. సగటు వెరసి జిఎస్‌డిపి. 6.86 శాతం. అంటే అధ్యక్షా చంద్రబాబు నాయుడు గారి కన్నా ముందు పది సంవత్సరాలు చూస్తే 53 మార్కులు చంద్రబాబునాయుడు గారికి 57 మార్కులు రాగా, రాజశేఖర రెడ్డి గారికి 96 మార్కులు. రాజశేఖరరెడ్డి గారి తరువాత ప్రభుత్వాలకు వాళ్ల కన్నా బెటర్‌గా అన్నట్లు 68 మార్కులు వచ్చాయి. 10 సంవత్సరాలు గురించి ఇంతగా సర్వనాసనం అయి పోయింది అని ఇంతగా చెబుతున్నారు.

(ఈ దశలో శాసన సభ వ్యవహారాలు మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణడు మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు.)

ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా మేము క్లారిఫికేషన్ అడిగినప్పుడు వారు చెప్పరు. వారు రిప్లై తీసుకున్నప్పుడు వారెలాగైనా చెప్పవచ్చు కదా, వారు అడిగిన వెంటనే మైకు ఇస్తారు, మాకు అసలు మైకులే ఇవ్వరు. ఇది ఎంత వరకు సబబు అధ్యక్ష , ధర్మం కూడా కాదు.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, వారి ప్రభుత్వమా, లేదా అటు తరువాత వచ్చిన తల్లి ప్రభుత్వ స్టాటిస్టిక్స్ చెబుతున్నారు. చెబుతూనూ 2004 నుండి 2014వ సంవత్సరం వరకు డిఫెండ్ చేస్తున్నారంటే మీరు తల్లి ప్రభుత్వాన్ని కూడా డిఫెండ్ చేస్తున్నారు. అవన్నీ స్టాటిస్టిక్స్ నేను రిప్లై ఇచ్చేటప్పుడు చెబుతాను. 53,55,59 93మార్కులు అంటున్నారు. ఎవరిచ్చారు ఈ మార్కులు, బహుశా మీకు సోమయాజులు గారు ఇచ్చారా, మీరు తీసుకున్నారా మార్కుల ట్యూటరింగ్ ఏదో కరెక్ట్‌గా తీసుకుంటే బాగుంటుంది. అధ్యక్షా, మీకు మీరు ఇచ్చుకున్నటు వంటి మార్కులు శాసనసభలో ప్రవేశపెడితే అది కరెక్ట్ కాదు. స్టాటిస్టిక్‌గా మీకు రిపోర్టు ఉంటే రిపోర్టు వరకు చెప్పండి. మేము వింటాం. మేము రిప్లై ఇచ్చేటప్పుడు అన్నీ సమాధానం చెబుతాను. కానీ మీరు ఇచ్చుకున్నటువంటి మార్కులు ప్రకారం 93 మా నాన్న గారికి వచ్చాయి. 53 మార్కులు చంద్రబాబు నాయుడు గారికి వచ్చాయి అని చెప్పడం కరెక్ట్ కాదు.

(ఈ దశలో వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం )

ఈ గ్రోత్ రేట్లు ఏవైతే ఉన్నాయో ఈ గ్రోత్ రేట్ల తోపాటు అవినీతి గ్రోత్ రేట్లు ఎలా ఉన్నాయి, అదే విధంగా దోపిడీ గ్రోత్ రేట్లు కూడా చెబితే బాగుంటుంది.

(ఈ దశలో వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం )

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, వీళ్ల పరిస్థితి ఎట్లా ఉందంటే "ఆడలేక మద్దెల ఓటిది " అన్నట్లు ఉంది. ఇవన్నీ కూడా ఆథెంటిక్ డాక్యుమెంట్ నుండి వచ్చినవి. ఇవన్నీ మేము గతంలో కూడా సబ్మిట్ చేశాం. మళ్లీ ఈ వేళ కూడా సబ్మిట్ చేస్తాం. చదివిన తరువాత వాళ్ల శాసనసభ్యులకు బాగా ట్యూషన్ కూడా చెప్పమని చెప్పండి.

(ఈ దశలో అధికార పార్టీకి చెందిన సభ్యులచే అంతరాయం)

(ఈ దశలో శాసన సభ వ్యవహారాలు మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు.)

(ఈ దశలో వైఎస్ఆర్. పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీ కాంత్‌రెడ్డి వారి స్థానం నుండి లేచి(మైకు లేకుండా) అధ్యక్షా వారికి మాట్లాడేందుకు టైమ్ ఇచ్చారు కదా అన్నారు. ఆ పార్టీకి చెందిన మరికొంత మంది సభ్యులు లేచి నిలుచున్నారు. )

MR. SPEAKER : Please,,

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా వారు మాకు స్టాటిస్టిక్స్ ఏవో చూపిస్తున్నారు. అవన్నీ నాదగ్గర ఉన్నాయి చెబుతాను. రెండవ విషయానికి వచ్చే సరికి ఆయన "ఆడలేక మద్దెల ఓటిది " అని శాస్త్రం చెప్పారు. అందుచేతనే వారు శాసనసభలో మాట్లాడలేక, చెప్పలేక పర్మిషన్ ఇవ్వక పోయినా కూడా వారు సభ నుండి వాక్‌ఔట్ చేసిన సందర్భాలు ఉన్నాయి.

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ దశలో వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం )

అందుచేత తెలుగుదేశం పార్టీ కానీ, తెలుగుదేశం ప్రభుత్వం కానీ ప్రతి దానికీ కూడా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉంది. మీకులాగా అవతల వైపు నుండి పారిపోయో గుణం కూడా తెలుగుదేశం పార్టీకి లేదు.

(ఈ దశలో వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం. సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర రెడ్డి తమ స్థానం నుండి లేచారు. )

MR. SPEAKER: Please,,,

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, వాకౌట్స్‌కు ఎవరూ పర్మిషన్స్ ఇవ్వరు. నిరసన తెలుపుతూ ప్రతిపక్ష పార్టీ వాకౌట్ చేస్తుంది. అధ్యక్షా గౌరవ మంత్రి గారికి తెలిస్తే మంచిది. పర్ క్యాపిటా ఇన్‌కం అనేది ఎవరైనా పిరియడ్ గురించి బాగుందా బాగలేదాని చెప్పడానికి రెండవ కొలమానికగా మాట్లాడుతారు. పర్‌క్యాపిటా ఇన్‌కం అంటే ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా స్థూల ఉత్పత్తులన్నీ కలిసి జనాభాతో డివైడ్ చేస్తే తలసరి ఆదాయం వస్తుంది. చంద్రబాబు నాయుడు గారు 1994వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అప్పటి తలసరి ఆదాయం కంపేర్ చేస్తున్నాను కాబట్టి అప్పటి తలసరి ఆదాయంతో పోల్చగా రూ.15502 గా ఉండేది. ఆ తరువాత 9 లేదా 10సంవత్సరాలో ఏమైనా అనండి ఆయన 2004 వరకు పరిపాలించిన దాంట్లో తలసరి ఆదాయం రూ.15502 నుండి రూ.23448 లకు పెరిగింది. పెరుగుదల రూ.7906.లతో చంద్రబాబు నాయుడు గారు ఎక్కడైతే ఆపారో అక్కడ ఆ తరువాత రాజశేఖర రెడ్డి గారి మొదలు పెట్టారు. రాజశేఖర రెడ్డి గారి హయాంలో 5సంవత్సరాలు తీసుకుంటే దాన్ని రూ.46345లకు తీసుకొని పోయారు.

చంద్రబాబు నాయుడు గారి హయంలో పెరిగింది 7వేల చిల్లర, రాజశేఖర రెడ్డి గారి హయాంలో పెరిగింది 21వేలా చిల్లర. దాని తరువాత ప్రభుత్వాలు కూడా చంద్రబాబు నాయుడు కన్నా బాగానే కొనసాగించారు. కొనసాగించిన దాని ప్రకారం 2012-13 వరకు నాదగ్గర లెక్కలు ఉన్నాయి. 78958 దాగా తీసుకుపోయారు. ఎక్కడ 7వేలు పెరుగుదలా, 21వేల పెరుగుదల ఎక్కడ. ఆ తరువాత ఇంకా పెరుగుదల అన్నది ఆలోచన చెయాలి. ఇంకా పారా మీటర్ ఫిజికల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడితే ఫిజికల్ మేనేజ్‌మెంట్ అన్నది కూడా గొప్పకొలమానం.

అందులో కూడా రెవెన్యూ డెఫిసిట్ రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఎవరెవరి హయాంలో ఎంతెంత ఉంది అని లెక్కేస్తే చంద్రబాబు నాయుడు గారి హయాంలో 1994 నుండి 2004వరకు చూస్తే ప్రతి సంవత్సరం కూడా రెవెన్యూ డెఫిసిట్ ఉంది. మొత్తం రెవెన్యూ డెఫిసిట్ కలిసితే ఆయన హయాంలో రూ.21994 కోట్లు. ఆ తరువాత 2004-05 సంవత్సరం వచ్చిన తరువాత రాజశేఖర రెడ్డి గారు దాన్ని పూడ్చుకుంటూ వచ్చి రెండు సంవత్సరాలలో రెవెన్యూ డెఫిసిట్ పూడ్చి ఆ తరువాత రెవెన్యూ సర్‌ప్లస్‌ను చూపించడం మొదలు పెట్టారు. ఆ తరువాత 2004-14 వరకు చూస్తే ఆ 10సంవత్సరాలలో మొత్తంగా రెవెన్యూ సర్‌ప్లస్ రూ.10329 కోట్లు రూపాయలుగా నమోదు అయింది. దీనిని బట్టి ఎవరి ఫిజికల్ మేనేజ్‌మెంట్ ఎలా వుంది అని

చెప్పడానికి అది ఒక కొలమానికం. అది ఒకటే కాదు, ఒక సారి చంద్రబాబు నాయుడు గారి హయాంలో అప్పులకు ఆస్తులకు ఉన్న నిష్పత్తి రేషియో గమనించినట్లైతే చంద్రబాబు నాయుడు గారు 1994వ సంవత్సరంలో గవర్నెన్స్ తీసుకున్నప్పుడు ఆస్తులు 101 ఉంటే అప్పులు రూ.100 ఉండేవి.

...

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు 1994-2000 వరకు చేసిన పరిపాలనలో ఎంత బాగా పరిపాలించారూ అంటే అప్పులు వందే, ఆస్తులు మాత్రం 44.77 శాతానికి పడిపోయాయి. ఈ 44.77 శాతానికి పడిపోయిన ఆస్తులను ఆ తర్వాత శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో 2004-2009 సంవత్సరంలో 139 శాతానికి తీసుకురావడం జరిగింది.

(ప్రతిపక్ష సభ్యులనుంచి చప్పట్లు)

ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు చేసినంత బాగా చేయకపోయినా, వాళ్లు కూడా 89.56 శాతంగా నమోదుచేశారు. 2004 నుంచి 2014వ సంవత్సరం వరకు చూస్తే, ఆస్తులు 103.67 శాతం, అప్పులు 100 శాతం. శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి హయాంలో ఆస్తులు 44.77 శాతం, అప్పులు 100 శాతం.

అధ్యక్షా, ఇంకొక కొలమానికం. The total outstanding liabilities as a percentage of GSDP... అంటే ఇంతకుముందు నేను చెప్పినట్లుగా రాష్ట్రంలో మొత్తంగా ఉత్పత్తి అయ్యే స్థూల విలువలు వ్యవసాయంలోగాని, ఇండస్ట్రీలలో గాని, సర్వీసులలో గాని, వాటిలో అప్పుల శాతం ఎంత అనేది ఒక్కసారి గమనించినట్లయితే శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి హయాంలో 1994 వ సంవత్సరంలో అప్పుల శాతం 20.5 శాతం, అంటే జిడిపిలో అప్పుల అవుట్‌స్టాండింగ్ లయబిలిటీ 20.5 శాతం. శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు దిగిపోయిన తర్వాత అది పెరుగుతూ, పెరుగుతూ 2004వ సంవత్సరం వచ్చేసరికి 32.4 శాతంగా పెరిగింది. అంటే జిడిపి పెరుగుదల తక్కువ, అప్పుల పెరుగుదల ఎక్కువ అని క్లియర్‌గా అర్థమవుతుంది. ఆ తర్వాత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో 32.4 శాతం నుంచి తగ్గించుకుంటూ 25.8 శాతానికి తీసుకురావడం జరిగింది. ఆ తర్వాత ఇంకా ఫర్‌దర్‌గా తగ్గి 2014వ సంవత్సరం వచ్చేసరికి 22.4 శాతంగా మళ్లీ తగ్గింది. అంటే శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు పెంచిన దాన్ని ఆ పది సంవత్సరాల్లో మళ్లీ దాన్ని తగ్గించి చూపించగలిగారు.

అదేవిధంగా ఎకనామిక్ ఫ్రీడం ఇండెక్స్‌లో కేటో ఇనిస్టిట్యూట్ వాళ్లు రాసిన చాప్టర్-3 లో పారాగ్రాఫ్‌ని ఒకసారి చదువుతాను. స్వామినాథన్ సంకెళేశ్వరయ్యర్ అనే నావల్ ఎకనామిస్ట్

కేటో ఇనిస్టిట్యూటికి రాశారు. "Between 2005-2009 Andhra Pradesh and Gujarat were the two States that registered the biggest improvement in economic freedom with their own overall scores going up by .1 and .1 points. Andhra Pradesh score went up from .40 to .51 which is proportionately faster than Gujarat's move from .46 to .57. In overall States' ranking Andhra Pradesh moved from 7th position in 2005 to 3rd position in 2009.

అధ్యక్షా, ఇంతకుముందు హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ గురించి చెబితే ఆర్థికశాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు 15వ స్థానానికి తగ్గిపోయిందని అన్నారు. రెండు వేరు వేరు పీరియడ్స్‌లో చేసిన హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌ను గతంలో నేను చెప్పాను. గతంలో కేవలం 15 రాష్ట్రాలకు మాత్రమే చేసిన హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌ని చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1991వ సంవత్సరంలో 9వ స్థానంలో ఉండేది. 2001వ సంవత్సరంలో 10వ స్థానానికి పడిపోయినట్టుగా కనిపిస్తుంది. ఈ డాటా ఇచ్చినప్పుడు శ్రీ యనమల రామకృష్ణుడుగారు మాట్లాడి, లేదు లేదు 15వ స్థానంలోనే ఉంది, ఇంకా మీ హయాంలో 15వ స్థానానికి పడిపోయింది అన్నట్టు చెప్పారు. ఆ డాటా కూడా ఉంది. ఆయన చెప్పిన డాటా 28 రాష్ట్రాలకు సంబంధించి ప్లానింగ్ కమీషన్ చేసిన తర్వాత, తర్వాత పీరియడ్‌లో చేసిన డాటా. ఆ డాటా ప్రకారం చూస్తే 1999-2000వ సంవత్సరంలో చూస్తే కూడా 15వ స్థానం, 2007-2008వ సంవత్సరంలోకూడా 15వ స్థానమే. కానీ, ఆయన చెప్పినట్టు ఎక్కడా కూడా తగ్గినట్టుగా లేదని గుర్తుపెట్టుకోవలసిన అంశం.

అధ్యక్షా, ఇవన్నీ కూడా ఇంత బాగా చెబుతుంటే, గవర్నర్‌గారి స్పీచ్ దగ్గర్నుంచి, వైట్‌పేపర్స్ దగ్గర్నుంచి, బడ్జెట్ స్పీచ్‌దాకా కూడా అన్నీ సర్వనాశనమైపోయాయి అన్న ఇంప్రెషన్ ఇచ్చేవిధంగా మాట్లాడుతూ వచ్చారు. మేం అడిగిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు గవర్నర్‌గారి స్పీచ్‌లో రిప్లై ఇస్తూ, ఆయన ఒక థియరీ కూడా తీసుకొచ్చారు. "విత్తనం-మొలక" అనే ఒక థియరీని తీసుకొచ్చారు. ఆయన 9 సంవత్సరాల పరిపాలన కాలంలో ఆయన విత్తనం వేశారు. కాబట్టి, శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో అది మొలకెత్తింది. అందుకే శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు బాగానే చేశారనే ఒక థియరీని కూడా ఆయన చెప్పారు. అది నిజంగా ఆశ్చర్యమే. కారణం ఏమంటే 9 సంవత్సరాలు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి పరిపాలనలో ఆ విత్తనాలు ఎప్పుడూ కూడా మొలకెత్తలేదు.

(ప్రతిపక్ష సభ్యులనుంచి చప్పట్లు)

ఆ మొలకలు అన్నీ కూడా శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాంలోనే మొలకెత్తాయి. ఎందుకెత్తాయో, ఎలా ఎత్తాయో నాకైతే తెలియదు అధ్యక్షా. ఇదే విత్తనాలు-మొలకల థియరీ గురించి మాట్లాడాల్సి వస్తే, మరి ఎందుకు శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి హయాంలోనే

విపరీతంగా ఆ విత్తనాలు మొలకెత్తాయి? ఆ తర్వాత శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి తర్వాత పీరియడ్‌లో మళ్లీ ఆ మొలకలు చనిపోవడం కూడా జరిగింది. అంటే దాని అర్థం పాలన అనేది ఒక దక్షత. యథా రాజా తథా ప్రజా అన్నది దేవుడు ఆశీర్వాదం ఇస్తాడు. ఇదే విత్తనాలు, ఇదే మొలకలు గురించే మాట్లాడాల్సి వస్తే, మరి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికన్నా ముందు కూడా పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రులు, పది సంవత్సరాల పాటు ప్రభుత్వాలు కూడా జరిగాయి. శ్రీ నందమూరి తారకరామారావుగారి ప్రభుత్వం కూడా చూశాం. మరి అటువంటప్పుడు ఆయన విత్తనాలు వేసినప్పుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి హయాంలో ఆ విత్తనాలు ఎందుకు మొలకెత్తలేదో అదీ కూడా నాకు తెలియడం లేదు. ఆ మొలకలు కూడా శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాంలోనే మొలకెత్తాయేమో, అది కూడా నాకు తెలియదు. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే, మాటి మాటికి ఆ పది సంవత్సరాలూ చాలా అన్యాయం జరిగిపోయిందన్నట్టుగా, దానికి ముందు పది సంవత్సరంలో వాళ్లు బ్రహ్మాండంగా పరిపాలన చేసినట్లుగా, మాటిమాటికి గ్లోబల్ ప్రచారంమాదిరి చేస్తుంటే గట్టిగా చెప్పవలసి వచ్చింది.

అధ్యక్షా, మొన్నటికి మొన్న వైట్‌పేపర్స్‌ని కూడా రిలీజ్ చేశారు. వైట్‌పేపర్స్ గురించే మాట్లాడవలసి వస్తే మాత్రం ఈ అసెంబ్లీ సమావేశాల్లో కనీసం రెండు రోజులు పడుతుంది. వైట్‌పేపర్స్ గురించి పూర్తిగా నేను పోదలుచుకోలేదు. వైట్‌పేపర్స్‌లో కేవలం రెండు, మూడు పాయింట్లను మాత్రమే ఎత్తి చూపించాలనుకొంటున్నాను. ఎందుకంటే అధికారపక్షానికి కన్వీనియంట్‌గా ఉన్నవాటిని వైట్‌పేపర్స్‌లోకి తీసుకురావడం, కన్వీనియంట్‌గా లేనివాటిని వైట్‌పేపర్స్‌లో పెట్టకపోవడం, వాళ్లకిష్టమొచ్చినట్టుగా వాటిని చూపించుకుంటూ పోవడం, వైట్‌పేపర్స్ మీద కాస్త చెప్పాలి కాబట్టి, ఒక్కసారి చెప్తాను.

పవర్ గురించి వైట్‌పేపర్‌లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అన్నారు. The White Paper on power says that there was a tariff increase only 30% during 1999 to 2004. There was only 30% power tariff increase అన్నారు. ఎంత కన్వీనియంట్‌గా చెప్పారంటే, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి హయాంలో 1999 –2004 లో 30% మాత్రమే పవర్ increase వచ్చేట్టుగా ఇంప్రెషన్ ఇస్తూ ఈ మాటలు రాశారు. కానీ, ఎంత కన్వీయంట్‌గా సప్రెస్ చేశారంటే, 1994–1999వ సంవత్సరం వరకు వాళ్ల పరిపాలనే సాగిందని, వాళ్ల పరిపాలనలో అడ్డగోలుగా, 1994–1999వ సంవత్సర కాలంలో దాదాపుగా మూడుసార్లు రేట్లు పెంచారని, 1995–1996వ సంవత్సరంలో 19 శాతమని, 1996–1997వ సంవత్సరంలో 32 శాతమని, 1998–1999వ సంవత్సరంలో 10 శాతమని ఈనాడు దినపత్రిక, అఫీషియల్ గెజెట్ మీకు చూపిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన డేటా ఇది. కన్వీనియంట్‌గా సూటు కావడంలేదని చెప్పి, ఈ డేటాను కూడా పెట్టారు.

...

అంతేకాదు, ఈ వైట్‌పేపర్లలో పవర్‌కు సంబంధించి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, వారి హయాంలో ఎనర్జీ డెఫిసిట్ తక్కువుగా ఉందనీ, శ్రీ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మిగతా హయాంలలో ఎనర్జీ డెఫిసిట్ ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చారు. అధ్యక్షా, కన్వీనియంట్‌గా దీన్ని ఎలా మారుస్తున్నారంటే, శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు, 1994లో అధికారంలోకి వచ్చినప్పుడు ఎనర్జీ సప్లైడ్ 23,095 మిలియన్ యూనిట్లు. చంద్రబాబునాయుడు గారు దిగిపోయేనాటికి, ఆ పది సంవత్సరాలల్లో తాను ఎనర్జీ సప్లైను 34,446 మిలియన్ యూనిట్లకు పెంచగలిగారు. అంటే, కేవలం 11,000 మిలియన్ యూనిట్లు మాత్రమే తాను పెంచగలిగారు. Compounded annual growth rate 4.50% మాత్రమే పెరగగలిగింది. అదే శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి హయాంలో 2004-2009 చూసినట్లైతే, 34,446 మిలియన్ యూనిట్ల దగ్గర ఎక్కడైతే చంద్రబాబునాయుడు గారు వదిలేశారో, దానిని రాజశేఖర రెడ్డి గారు 59,119 మిలియన్ యూనిట్లకు పెంచగలిగారు. వీరి హయాంలో Compounded annual growth rate 11.41% గా నమోదయ్యింది. అధ్యక్షా, ఆ తరువాతి కాలంలో దానిని 2014 దాకా చూస్తే, 83,108 మిలియన్ యూనిట్లకు కూడా పెరిగింది. Cumulative compound 2004 నుంచి 2014 వరకు చూస్తే, 49,000 మిలియన్ యూనిట్లు పెరిగి, Compounded annual growth rate 09.09% గా నమోదయ్యింది. శ్రీ చంద్రబాబునాయుడు గారి హయాములో 4.05%గా నమోదైన గ్రోత్‌రేట్, ఆయన తరువాత పది సంవత్సరాలలో 9.09% గా నమోదైంది. ఇటువంటి పెరుగుదల జరిగింది కాబట్టి, జి.డి.పి.లో గ్రోత్‌రేట్స్ కూడా ఆ స్థాయిలోకి పెరిగాయి. ఇటువంటి పెరుగుదలలో భాగంగానే, శ్రీ చంద్రబాబునాయుడి గారి హయాములో ఇండస్ట్రియల్ గ్రోత్‌రేట్ 6.51% ఉంటే , ఆ తరువాత శ్రీ రాజశేఖర రెడ్డి గారి హయాములో 10.97% గా పెరిగితే, cumulative గా 2004 నుంచి 2014 దాకా చూసినా కూడా 7.98% నమోదయ్యింది కాబట్టి, ఇంత గ్రోత్‌రేట్‌లు ప్రతి రంగంలో కనిపిస్తున్నాయి. కాబట్టి, ఎనర్జీ డెఫిసిట్ అనేది శ్రీ చంద్రబాబునాయుడు గారి హయాము కంటే కాస్త ఎక్కువగా కనిపించినా, దానిని చంద్రబాబునాయుడు గారు వక్రీకరించి చూపిస్తున్నారంటే, ఎంత గొప్పగా అర్థం చేసుకోవచ్చు.

అధ్యక్షా, ఈ శ్వేతపత్రాల్లో కనీసం ఒక్క చోటంటే ఒక్క చోట కూడా చెప్పలేదు..., శ్రీ రాజశేఖర రెడ్డి గారి హయాములో కరెంటు చార్జీలు కనీసం ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా పెంచలేదనీ, ఒక్క రూపాయి కూడా వ్యాట్ రేటు పెంచలేదనీ, ఒక్క రూపాయి కూడా ఆర్.టి.సి. చార్జీలు పెంచలేదనీ, ఒక్క రూపాయి కూడా వాటర్ చార్జెస్ పెంచలేదనీ, ఒక్క రూపాయి కూడా మునిసిపల్ ట్యాక్సెస్ పెంచలేదు అనే మాట, ఈ శ్వేత పత్రాలలో ఒక్కటంటే ఒక్కచోట కూడా మెన్షన్ చేయలేదు.

(అధికార పక్ష సభ్యులు తమ తమ స్థానాలనుంచే అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

(గౌరవ మంత్రివర్యులు శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు గారు తమ స్థానంలో లేచి నిలబడి, తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసినదిగా గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

అది ఒక్కటే కాదు అధ్యక్షా, శ్రీ రాజశేఖర రెడ్డి గారి హయాములో...

MR.SPEAKER: One minute please. అచ్చెన్నాయుడు గారు.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిః ...ఇంతకు ముందు వ్యవసాయానికి 800ల కోట్ల యూనిట్లు, 625 రూపాయల హార్స్ పవర్ నుంచి ఇచ్చే పరిస్థితి నుంచి, శ్రీ రాజశేఖర రెడ్డి గారు...

(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: One minute please. Yes, అచ్చెన్నాయుడు గారు.

(ప్రతిపక్ష నాయకుడితోపాటు, ప్రతిపక్ష సభ్యులందరూ, మైకు కట్ చేయడంపై ప్రశ్నిస్తూ, తమ నాయకుడికి పూర్తిగా మాట్లాడే అవకాశం ఇవ్వాలనీ, వారు వాస్తవాలు చెబుతున్నారనీ, వారు మాట్లాడిన తరువాత మంత్రిగారికి ఇవ్వవచ్చుననీ గౌరవ సభాపతి గారిని కోరసాగారు.)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః .(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) సభ మీ ఇల్లు కాదు, మీరు కూడా వాస్తవాలు తెలుసుకోండి. అధ్యక్షా, వైట్ పేపర్ అంటే, సాక్షి పేపర్ కాదు. ఉన్నటువంటి వాస్తవాలు చెప్పేదే వైట్ పేపర్. నేనొక విషయం అడుగుతున్నాను, పవర్ గురించి మాట్లాడుతూ లెక్కలు బాగా చెప్పారు. శ్రీ రాజశేఖర్ రెడ్డి గారి హయాములో ఒక్కపైసా కూడా పెంచలేదు, ఏమీ జరగలేదు అని చెప్పి చాలా స్పష్టంగా...

(తమ తమ స్థానాల్లో లేచి నిలబడియున్న ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

వినండి... మీరు చెప్పిన దానికి చెప్తాను వినండి. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను భ్రష్టుపట్టించిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే, అది రాజశేఖరరెడ్డి గారే. చంద్రబాబునాయుడు గారు అధికారంలోనుండి దిగిపోయేటప్పుడు సర్‌ప్లస్ విద్యుత్‌ను రాజశేఖర రెడ్డి గారికి అప్పజెపితే, ఆ విద్యుత్‌ను ఉచిత విద్యుత్ క్రింద మార్చి, మొత్తం విద్యుత్ వ్యవస్థను కుప్పకూల్చినటువంటి సంగతి తెలుసు.

(తమ తమ స్థానాల్లో లేచి నిలబడియున్న ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

అధ్యక్షా, ఒక్క పైసా కూడా ఛార్జీలు పెంచలేదు అంటున్నారు. ఆరోజు రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో ఉన్నటువంటి సర్‌ఛార్జీలన్నీ కూడా ఈరోజు గుదిబండగా మారాయి. నేనొక పాయింట్ అడుగుతున్నాను. మళ్ళీ చంద్రబాబునాయుడు గారు....

(తమ తమ స్థానాల్లో లేచి నిలబడియున్న ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

ప్రజలకి ఈ లెక్కలు అవసరం లేదు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా ఏరకంగా ఉందో ప్రజలు గ్రహిస్తున్నారు. మేము అధికారం చేపట్టే సమయానికి గ్రామాల్లో రోజుకు 15 గంటలు విద్యుత్ సరఫరా లేనటువంటి పరిస్థితికి విద్యుత్ వ్యవస్థ వచ్చింది. చంద్రబాబునాయుడు గారు ప్రతీరోజూ విద్యుత్ పరిస్థితిపై మానిటరింగ్ చేసి, ప్రతీరోజు దానిమీద దృష్టిపెట్టి, అధికారంలోకి వచ్చి మూడు నెలలైనా కాకుండానే, భ్రష్టు పట్టినటువంటి విద్యుత్ వ్యవస్థను మళ్ళీ దారిలో పెట్టి....

(తమ తమ స్థానాల్లో లేచి నిలబడియున్న ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు కొనసాగింపు)

మూడు మాసాల్లోనే కరెంటును రెక్టిఫై చేసి, ప్రజానీకానికి 24 గంటల పాటు కరెంటును ప్రతి ఇంటికీ ఇచ్చాము. రాజశేఖర రెడ్డి గారి హయాములో పరిశ్రమలన్నీ కూడా మూతపడ్డాయి. చిన్నతరహా పరిశ్రమలు గానీ, పెద్దతరహా పరిశ్రమలు గానీ..., పరిశ్రమలన్నీ కూడా మూతపడి, మొత్తం వ్యవస్థను భ్రష్టుపట్టిస్తే, చంద్రబాబునాయుడు గారు మూడు మాసాల్లో ఈ వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టి పరిశ్రమలకు 24 గంటలు కరెంటునిస్తున్నారు. వ్యవసాయానికి 7 గంటల కరెంటునిస్తున్నాము. విద్యుత్తును మేము గాడిలో పెడితే... ఆయన (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారినుద్దేశించి) చాలా లెక్కలు చెబుతున్నారు. ప్రజలకు కావలసింది లెక్కలు కాదు. ఈరోజు ప్రజానీకం ఎన్ని బాధలు పడ్డారో, ఆ బాధలన్నీ తీర్చి ఈరోజున వారికి విద్యుత్‌ను ఇస్తున్నాం.

మిస్టర్ స్పీకర్: జగన్ మోహన్ రెడ్డి గారు.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఇన్ని వైట్‌పేపర్లైతే ఇచ్చారు గానీ, ఆ వైట్‌పేపర్లలో ఒక్కటంటే ఒక్కచోట కూడా చెప్పలేదు అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారి హయాములో రైతులకు 800 కోట్ల యూనిట్లు మాత్రమే సప్లై చేసే రోజులు, అది కూడా 625 రూపాయల హార్స్ పవర్‌కు సప్లై చేసే రోజుల నుంచి, రాజశేఖర రెడ్డి గారు 1500 కోట్ల యూనిట్లు ఉచితంగా సప్లై చేశారు అన్న మాటా ఒక్కచోట కూడా వైట్‌పేపర్లలో వ్రాయలేదు.

అదేమాదిరిగా, ఆ వైట్‌పేపర్లలో ఎంతగా వక్రీకరిస్తూ, ఎంతగా ఇష్టమొచ్చినట్లు రాసుకుంటూ పోతున్నారంటే, వైట్‌పేపర్లలో *** రాశారు... The White Paper on Power says that the Plant Load Factors of VTPS, RTPP and KTPS have come down to 78% during 2004-2014 as compared to 86% during 1994-2004. They are sweeping remarks. (చేతిలో ఉన్న పేపర్‌ను చూపిస్తూ, అధ్యక్షా, ఈ పేపర్ ఎ.పి.ఎస్.ఈ.బి. డాక్యుమెంట్. అందరి దగ్గరా ఉండే డాక్యుమెంటే అధ్యక్షా ఇది. Page 68. Power development statistics in Andhra Pradesh. కావాలంటే, ఎవరైనా వెరిఫై చేసుకోవచ్చు. అధ్యక్షా, Performance of thermal units since commissioning. That is heading. చంద్రబాబునాయుడు గారి హయాములో 2003-04లో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ 86 శాతం. ఆయన వరకు ఆయన కరెక్టుగానే చెప్పుకున్నారు. తరువాత మాత్రం పూర్తిగా వక్రీకరించారు. 2004-05లో ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్స్ అన్నీకూడా of all thermal units 89.71%. 2005-06 లో 79.89%, 2006-07 లో 84.95% , 2007-08 లో 85.68%, 2008-09 లో 86.66%. మరి చంద్రబాబునాయుడు గారు ఇలా ఏరకంగా చెప్పగలుగుతున్నారో నాకైతే అర్థం కావట్లేదు. ఇంత వక్రీకరణా!

అధ్యక్షా, ఈ మాదిరిగా వైట్‌పేపర్ల గురించి నేను మాట్లాడాల్సివస్తే, రెండు రోజులు పడుతుంది. అంచేత, నేను డెప్త్‌లోకి పోదలచుకోలేదు. ప్రతీ డిపార్టుమెంట్ విషయంలోనూ ఏ లెవల్లోకి వక్రీకరించారంటే, రాజశేఖర రెడ్డిగారు చేసినవన్నీ తప్పే, చంద్రబాబునాయుడు గారు చేసినవన్నీ గొప్పే అన్నట్లుగా ఇచ్చారు. చంద్రబాబునాయుడు గారు ఎమ్మార్ కు భూములిచ్చినా తప్పులేదు, చంద్రబాబునాయుడు గారు ఐఎంజి కి భూములిచ్చినా తప్పు లేదు, చంద్రబాబునాయుడు గారు కృష్ణపట్నం, గన్నవరం, కాకినాడ పోర్టులిచ్చినా తప్పులేదు, జిఎమ్మార్ ఎయిర్‌పోర్టుకు భూములిచ్చినా తప్పులేదు.... కానీ రాజశేఖర రెడ్డి గారు ఏమి చేసినా కూడా తప్పు అన్నట్లుగా ఉదాహరణలు ఇచ్చారు. అయినా, నేను దాని జోలికి పోదలచుకోలేదు.

...

అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖ మంత్రి గారు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశను నింపే, తప్పుదోవ పట్టించే బడ్జెట్. కోట్లమంది రైతులు, కోట్లమంది అక్కాచెల్లెళ్లు, కోట్లమంది నిరుద్యోగ యువత భృతి కోసం ఎదురు చూస్తున్న వారందరిలో బడ్జెట్ ఎవరికీ ఆశ కల్పించలేదు. శ్రీ యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ పుస్తకంలో మూడవ పేజీని పరిశీలిస్తే నాలుగు అకౌంట్స్ ఇచ్చారు. Actual Accounts for 2012-13, Budget Estimates for 2013-14, Revised Estimates for 2013-14 and Budget Estimates for 2014-15. ఒకసారి దీనిని గమనిస్తే, Budget Estimates for 2013-14, Revised Estimates for 2013-14 రెండూ కూడా 'cut' and 'paste' చేశారు. ఎక్కడా మార్పు లేకుండా నేరుగా బడ్జెట్ ఎస్టిమేట్స్‌ని రివైజ్డ్ ఎస్టిమేట్స్‌గా ప్రింట్ తీశారు. బడ్జెట్ ఎస్టిమేట్స్‌ని రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు ఎందుకు

*** Expunged as ordered by the Chair

ప్రాధాన్యత ఇవ్వాలో కారణాలు ఉన్నాయి. ఆ కారణాలు అందరికీ తెలియాలంటే ఒకసారి గత సంవత్సర బడ్జెట్‌ను పరిశీలిద్దాం.

2013-14 సంవత్సర బడ్జెట్‌ను పరిశీలించినట్లైతే 2012-13లో 'రెవెన్యూ రిసీట్స్' చిన్న కాలమ్‌ను తీసుకుంటే రూ.1,16,786 కోట్లు వస్తాయని చూపించారు. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.1,09,500 కోట్లుగా తగ్గింది. యాక్చువల్స్‌కు వచ్చేసరికి తగ్గింది. ప్రతిదానిలో తేడాలున్నాయి.

(ఈ సందర్భంలో ఆర్థికశాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడడానికి తనకు అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

Please let me complete. ఆయన (శ్రీ యనమల రామకృష్ణుడిని ఉద్దేశించి) వివరణలు తరువాత ఇవ్వవచ్చు. గణాంకాల మధ్యలో ఉన్నప్పుడు ఎవరికీ అర్థం కాదు. రెండు నిమిషాలలో నా ఉపన్యాసాన్ని పూర్తి చేస్తాను. బడ్జెట్‌ను మనం ప్రాజెక్ట్ చేసేటప్పుడు ఫౌండేషన్ సరిగా ఉండాలి. అవి సరిగా లేకపోతే, తప్పు ప్రొజెక్షన్లు ఇస్తే బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను సాధించలేము. ఇది చాలా ముఖ్యమైన విషయం. ఇక్కడ జరిగిన పొరపాటును చెబుతున్నాను.

(అధికారపక్ష పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు పరస్పరం వాదులాడుకున్నారు)

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, అకౌంట్స్ గురించి ప్రతిపక్ష నాయకులు సరిగా ట్యూటరింగ్ తీసుకొని ఉండి ఉంటే బాగుండేది. ఉదాహరణకు బడ్జెట్ ఎస్టిమేట్స్ రూ.10/- అని చేస్తాం. అదే విధంగా రివైజ్డ్ ఎస్టిమేట్ కొన్ని ఖర్చులు అయిన తరువాత సంవత్సరం మధ్యలో మరలా కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్స్ చేస్తాం. కాగ్ ఆడిట్ చేసిన తరువాత, అకౌంట్స్‌ను ఫైనల్ ఆడిట్ చేసిన తరువాత వచ్చిన అంకెలు వేరుగా ఉంటాయి. ఒక్కొక్క సందర్భంలో బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కి ఆడిట్ పూర్తి అయిన తరువాత వచ్చిన అకౌంట్స్ వస్తాయి. అకౌంట్స్‌కు బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు తేడాలుంటాయి. ఇవి తెలుసుకోకుండా ఈ మూడూ ఒకేలాగ ఉన్నాయని, ఒకేలాగ లేవని చెప్పడమన్నది సరికాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను కట్ చేసి కాపీ చేశారు. తప్పు జరిగితే తప్పు జరిగిందని చెప్పకుండా తప్పును సమర్థించుకోవడాన్ని 'గొప్ప ఆర్థికమంత్రి' అని చెప్పవచ్చు. బడ్జెట్ ఎస్టిమేట్స్, రెవెన్యూ ఎస్టిమేట్స్ చాలా ప్రాధాన్యతగలవి. 2012-13 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఎస్టిమేట్స్ గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ కాలమ్‌లో ఒకసారి గమనించినట్లైతే రూ.14,948 కోట్లుగా చూపించారు. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు వచ్చేసరికి అది రూ.13,793 కోట్లు అయ్యింది. యాక్చువల్స్‌కు వచ్చేసరికి (రాష్ట్రం కలిసి ఉండగానే)

రూ.7.685 కోట్లుగా ఉంది. ప్రొజెక్ట్ చేసిన దానికి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు, యాక్చువల్స్‌కు తేడా ఎంత ఉందని చెప్పడం చాలా అవసరం. ప్రొజెక్షన్లు సరిగా లేకపోతే అన్ని అంకెలు తప్పులు పోతాయన్న సంకేతం ఇవ్వడం కోసం దీన్ని తెలుసుకోవలసిన అవసరముంది. ఈ సంవత్సరంలో 4 నెలలు అయిపోయింది. మామూలుగా రివైజ్డ్ బడ్జెట్ అంటే గత సంవత్సరం 10 నెలలు అయిపోయిన తరువాత ఫిబ్రవరి నెలలో సాధారణంగా బడ్జెట్‌ను ప్రవేశపెడతాం. రెండు నెలలకు ప్రొజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది కనుక రివైజ్డ్ ఎస్టిమేట్స్ వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. కాని ఈ సంవత్సరంలో 4 నెలలు పూర్తయింది. గత సంవత్సరానికి యాక్చువల్స్ రావలసింది పోయి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను సరిగా చూపించలేని పరిస్థితులలో బడ్జెట్ కాపీని చదువుతున్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి ట్యూషన్‌ను నేర్చుకోవాలి. వెబ్‌సైట్ www.cga.gov.in లో గమనిస్తే ప్రతి నెల Actuals, Actual Receipts, Actual Payments vs Budgeted Receipts and Budgeted Payments కూడా చూపిస్తారు. వారు చేసే విధానాన్ని గమనిస్తే బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, ప్రొవిజనల్ స్టేట్‌మెంట్స్ కూడా ఇస్తారు. ప్రొవిజనల్ స్టేట్‌మెంట్స్ అంటే ఆడిట్ అయ్యేముందు ఉన్న స్టేట్‌మెంట్స్. కాని మనవి యాక్చువల్స్ ఇవ్వాల్సిన చోట రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇవ్వకుండా బడ్జెట్ ప్లాట్‌ఫాంను తయారు చేసుకుంటున్నాం.

2012-13 సంవత్సరం ప్రకారం బడ్జెట్ ఎస్టిమేట్స్ గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ కాలమ్‌లో రాష్ట్రం కలిసి ఉండగా రూ.14,000 కోట్లు, ప్రొజెక్షన్ బడ్జెట్ ఎస్టిమేట్ చూస్తే రూ.7.685 కోట్లు మనకు రావడం జరిగింది. 2014-15 సంవత్సరానికి సంబంధించి గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ కాలమ్‌లో రూ.28,830 కోట్లు మనం ప్రొజెక్ట్ చేశాం.

...

అంటే ఎక్కడ 7685 కోట్లు, ఎక్కడ 29 వేల కోట్లు అన్నది మనల్ని మనం బాగా ప్రశ్నించుకోవలసిన అంశం. వస్తే మరీ మంచిది. అందరికంటే ఎక్కువ సంతోషించే వాళ్లం మేమే. కాని ఏదైనా రియాలిటీకి దగ్గరగా వుండాలి. రియాలిటీకి దగ్గరగా లేని పరిస్థితి వుంటే అది తప్పు కావడానికి ఎక్కువగా అవకాశాలున్నాయన్నది మరచిపోకూడదు. ఎందుకు ఇన్ని విషయాలు చెబుతున్నానంటే కారణం వీళ్లకుండే అలవాటేమిటంటే ఏదైనా తప్పు జరిగితే ఎదుటి వాళ్లమీద నెపం నెట్టేయడం. ఇదే అలవాటు రేప్పొద్దున కొనసాగుతూ పోతుంది. ఇంతకు ముందు గత ప్రభుత్వాల మీద చెప్పారు. ఈ మధ్య కాలంలో అయితే ఆర్‌బీఐ అంటున్నారు. మొన్నమొన్నటి వరకు బ్యాంకులన్నారు. రాబోయే రోజుల్లో ఈ బీజేపీ గవర్నమెంటు మాకు సహకరించలేదని వాళ్ల మీద కూడా అనేట్టున్నారు. కాబట్టి బీజేపీ సభ్యులు ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదని చెబుతున్నాను.

అదేమాదిరిగా బడ్జెట్ పుస్తకంలోని పేజ్ నెంబర్ నాలుగులో ఒకసారి ప్లాన్ ఎక్స్‌పెండిచర్ గురించి గమనించినట్లయితే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కింద రు.26,672 కోట్లు చూపించారు. అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు బడ్జెట్‌లో గత పది సంవత్సరాల కాలంలో ఎక్కడైనా చూసినా

ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అనేది టోటల్ ఎక్స్‌పెండిచర్‌లో కనీసం 34, 35 శాతం వుంటుంది. పక్కనే వున్న 2013-14 యాక్చ్యువల్ అకౌంట్స్ కూడా వున్నాయి. వాటిని ఒక్కసారి గమనించినట్లయితే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కింద వున్న అమౌంట్స్, డివైడెడ్ బై టోటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే మీకు వచ్చేది 34, 35 శాతం వస్తుంది. ఎక్కడైనా కూడా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ టోటల్ ఎక్స్‌పెండిచర్‌లో 34, 35 శాతముంటుంది. కాని ఈ బడ్జెట్‌లో వీరు చూపించింది మాత్రం కేవలం 23 శాతం మాత్రమే వుంది. అదేవిధంగా ఒకసారి కేపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే బడ్జెట్‌లో మనం ప్రొవైడ్ చేసింది కేవలం 7,697 కోట్లు మాత్రమే. గత పదేళ్ల కాలం నాటివి మనం కంపేర్ చేసుకుని చూసుకోవచ్చు. పక్కనే 2013-14 వివరాలు చూస్తే అక్కడ దాదాపుగా 12 శాతం పైగానే కనిపిస్తున్నది. అంటే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతోంది. ప్లాన్ ఎక్స్‌పెండిచరూ తగ్గుతోంది. ప్లాన్ ఎక్స్‌పెండిచర్, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గడం వల్ల దాని ఇంపాక్ట్ జీడీపీ మీద పడుతుంది. ఎందుకంటే ఎకనామిక్ యాక్టివిటీ వుంటేనే జీడీపీ పెరుగుతుంది. ఎప్పుడైతే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గిస్తారో, కేపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గిస్తారో అప్పుడు జీడీపీ కూడా తగ్గుతుందని అందరికీతెలియవలసిన అంశమని నేను గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, ఇక్కడ ఇంకొక విషయం కూడా చెప్పాలి. యూజువల్‌గా మనం ఢిల్లీకి పోయి కేంద్ర ప్రభుత్వాన్ని నిధులడుగుతుంటాము. అలా అడిగేటప్పుడు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఎంత ఎక్కువగా వుంటే గ్రాంట్స్ యిన్ ఎయిడ్ మనకు అంత ఎక్కువగా వస్తుంది. కాని ఇక్కడ మాత్రం ఆశ్చర్యకరం అధ్యక్షా. ఏమంటే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించి చూపారు. గ్రాంట్స్ యిన్ ఎయిడ్ విపరీతంగా పెరిగిపోయినట్లుగా చూపించారు. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఒక పక్క తగ్గుతూ వుంటే గ్రాంట్స్ యిన్ ఎయిడ్ ఏ విధంగా పెరుగుతుందో నాకైతే తెలియలేదు. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం కూడా వుంది. మామూలుగా అయితే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఎప్పుడు కూడా గ్రాంట్స్ యిన్ ఎయిడ్ కన్నా ఎక్కువగా వుంటాయి. కాని ఇక్కడ మొట్టమొదటిసారిగా అనుకుంటాను. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రు. 26,672 కోట్లు వుంటే గ్రాంట్స్ యిన్ ఎయిడ్ రు. 28,830 కోట్లు చూపించారు. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మామూలుగా గ్రాంట్స్ యిన్ ఎయిడ్ కన్నా ఎక్కువవుండాల్సింది పోయి మొట్టమొదటిసారిగా గ్రాంట్స్ యిన్ ఎయిడ్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కన్నా ఎక్కువ వుండే పరిస్థితి చూపిస్తున్నారు. ఇది నిజంగా ఆశ్చర్యరమే అధ్యక్షా.

అదేవిధంగా ఇంతకు ముందు నేను ఈ బడ్జెట్ తప్పుదోవ పట్టించే బడ్జెట్ అని చెప్పడం జరిగింది. తరువాత నిరాశను నింపే బడ్జెట్ అని కూడా నేను నా మొట్టమొదటి కామెంట్‌గా చెప్పడం జరిగింది. నిరాశను నింపే బడ్జెట్ అని ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే మొన్ననే మనకు ఎన్నికలయ్యాయి. ఆ ఎన్నికల సందర్భంగా మనం ఎన్నో హామీలనిచ్చాము. అలాంటి హామీలిచ్చిన నేపథ్యంలో ఇవ్వాళ కోటి మంది పైచిలుకు మంది రైతులు బడ్జెట్‌లో మా గురించి ఏం ప్రస్తావిస్తారు, మాకు ఏం మేలు చేస్తారనిఎదురు చూస్తున్న పరిస్థితి వుంది. అట్లాగే దాదాపు 70 లక్షల మంది అక్కచెల్లెమ్మలు కూడా మా గురించి బడ్జెట్ కేటాయింపులేమైనా పెరుగుతాయా అని ఎదురు చూశారు. రాష్ట్రంలో దాదాపుగా కోటి

యాభైలక్షల ఇళ్లున్నాయి. మీరు ఉద్యోగాలివ్వకపోతే ఇంటింటికీ నిరుద్యోగ భృతి రెండు వేల రూపాయలిస్తామని మీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. కోటి యాభైలక్షల ఇళ్లల్లోని పిల్లలందరూ మాకు నిరుద్యోగభృతి కింద నెలకు రెండు వేల రూపాయలొస్తాయేమోనని ఎదురు చూస్తున్నారు. ఏదీ జరగలేదు. జరక్కపోగా రోజూ వినిపిస్తున్న మాటలేమిటంటే నెరవేర్చలేని హామీలకు మీరు గత ప్రభుత్వాల మీద నెపం నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారని గట్టిగా వినిపిస్తున్నది.

అధ్యక్షా, రాష్ట్రం పరిస్థితి ఎలా వుంది, రాష్ట్రంలో వనరుల పరిస్థితి ఏమిటి అన్న విషయానికొస్తే ఇది నిజంగా ఏదో ఇవ్వాళే మాకు తెలిసింది అన్నంతగా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. రాష్ట్ర పరిస్థితి ఈ మాదిరిగా వుంటుందని, రాష్ట్ర వనరుల పరిస్థితి ఈ విధంగా వుంటుందని, రాష్ట్రం విడిపోతే ఈ మాదిరిగా సమస్యలుంటాయని అందరికీ తెలిసిందే. ఎవరికీ ఇది కొత్త కాదు.

181వ ఎస్ఎల్‌బీసీ మీటింగ్‌కు సంబంధించిన బుక్కు జూన్ 4వ తేదీ, 2013న జరిగింది. అంటే ఇప్పటికి దాదాపు పద్నాలుగు నెలల క్రితం రిలీజ్ చేసిన పుస్తకం. స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ పుస్తకాలు ప్రతి మూడు నెలలకొకసారి రిలీజ్ చేస్తుంటారు. అప్పుడు కంబైన్డ్ రాష్ట్రంగా వున్నప్పుడు రాష్ట్రంలో ఏయే అప్పులు, ఎంతెంత వున్నాయి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కు సంబంధించిఎన్నెన్ని అప్పులున్నాయన్న విషయాలు వాళ్లు అప్పుడప్పుడూ తయారు చేసిన వివరాలే. వాటిలోని వివరాలను ఒకసారి చూస్తే 31.3.2010 నాటికి టోటల్ అగ్రికల్చర్ అడ్వాన్సెస్ రూ.68,658 కోట్లు, 31.3.2011 నాటికి రూ.83,000 కోట్లు. 31.3.2012 నాటికి ఒక లక్షా కోటి రూపాయలు, 31.3.2013 నాటికి ఒక లక్షా ఇరవై అయిదు కోట్ల రూపాయలు..... ఇట్లా అగ్రికల్చర్ అడ్వాన్సెస్ అయితే నేమి, డ్వాక్రా రుణాలైతేనేమి ప్రతి విషయంలోనూ స్టేట్ లెవెల్ బ్యాంకర్లు మూడు నెలలకొకసారి కూర్చొని ఈ రకంగా బుక్కులిస్తుటారు. ఇవ్వాళ 20014లో వున్నాము. ఈ బుక్కులు 2013లోనే రిలీజ్ చేశారు. ఇలాంటి పుస్తకాలు చంద్రబాబు నాయుడు గారి దగ్గర్నుంచి జగన్మోహన్ రెడ్డి దాకా, జగన్మోహన్ రెడ్డి దగ్గర్నుంచి విజ్ఞత గలిగిన ప్రతి ఒకరికీ అందుబాటులో వుండే డాక్యుమెంట్స్ ఇవి. కాబట్టి ఎవరికీ ఏమీ తెలియదని అనుకోవలసిన పని లేదని నేను ఇవ్వాళ ఇక్కడ చెబుతున్నాను.

అధ్యక్షా, ఒకసారి వివరాలు గమనించినట్లయితే డిసెంబర్ 5,2013 నాడు ప్రెసిడెంట్ శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారికి యూనియన్ కేబినెట్ వారు బిల్ పంపించారు.

On December 5th 2013 Approved Draft Andhra Pradesh Re-organisation Bill, Bill sent to President Pranab Mukherjee. December9, 2013, President gave time till January, 23rd to the State Legislature to give its views. భారత ప్రెసిడెంటు గారు

జనవరి 23 దాకా టైమ్ ఇస్తూ తమ వ్యూస్ ఇవ్వమని లెజిస్లేచర్‌కు పంపించారు. on December,16th, bill introduced in both the houses of the Assembly. January, 8th, 2014, debate finally began on the bill in the Assembly and continued till 30th January, 2014. జనవరి 30 దాకా డిబేట్ జరిగింది. ఆ డిబేట్‌లో అందరూ పూర్తిగా, కలిసికట్టుగా ఎలాంటి నష్టాలు జరుగుతాయి, ఎటువంటి అన్యాయాలు జరుగుతాయని డిస్కస్ చేసిన తరువాత on January 30th, 2014 both the Houses passed the Official Resolution rejecting the bill. వద్దు అని చెప్పి పంపించడం జరిగింది. Again on February 4th, the Union Cabinet has cleared the Bill. క్లియర్ చేసిదానిని ప్రెసిడెంటుకు పంపించడం జరిగింది. ఫిబ్రవరి13వ తేదీ, 2014న బిల్లును లోక్‌సభలో పెట్టారు. ఫిబ్రవరి 18 దాకా అక్కడ చర్చ జరిగి బిల్లు పాస్ అయింది. ఫిబ్రవరి 20న రాజ్యసభలో బిల్లు పాస్ అయ్యింది. లోక్‌సభలో బిల్లు మీద చర్చ జరిగినప్పుడు వెంకయ్య నాయుడు గారు తదితరులు కూడా రాష్ట్ర విభజన జరిగితే రెవిన్యూ డెఫిసిట్ వుంటుంది, ఈ రకంగా అన్యాయం జరుగుతుందని రకకాలుగా మాట్లాడడం జరిగింది.

...

కాబట్టి ప్రతి ఒక్కరికీ ఏమి జరుగుతోంది, వచ్చే నష్టాలు ఏమిటనే సంగతులు అందరికీ తెలిసినా జరిగింది. బాధాకరమేమిటంటే అన్నీ తెలిసి కూడా, నష్టం జరుగుతున్నదని తెలిసి కూడా దగ్గర ఉండి ఓట్లు వేయించి మరీ అన్యాయం చేయడం బాధాకరమైన విషయం. అన్యాయం జరుగుతుందని తెలిస్తే మీరెందుకు ఓట్లు వేయించారని అడుగుతున్నాను. అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా ఓట్లు వేయించి బిల్లు పాస్ చేయించారు. బిల్లు పాస్ కాగానే బయటకు వచ్చిన తరవాత మొట్టమొదటి ఓటు మేమే వేశామని చెప్పిన పరిస్థితులు కనిపించాయి.

ఈ మాదిరిగా మరలా మార్చి 1న ప్రణబ్ ముఖర్జీ గారు బిల్లుకు ఆమోదముద్ర వేయగానే రాష్ట్రపతి పాలన రావడం జరిగింది. తరవాత మార్చి 4వ తేదీన జూన్ 2వ తేదీని అపాయింటెడ్ డేగా నిర్ణయిస్తూ హోం మంత్రిత్వ శాఖ ప్రకటించడం జరిగింది. తరవాత మార్చి 31వ తేదీన నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌కు ఒకటి, తెలంగాణకు మరొకటి రెండు మేనిఫెస్టోలు విడుదల చేశారు. ఆ మేనిఫెస్టోలను ఒకసారి చూస్తే అందులో తాను రాసిందేమిటంటే, రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని, డ్వాక్రా సంఘాలలోని అక్కాచెల్లెళ్లు తీసుకున్న రుణాలను కూడా పూర్తిగా మాఫీ చేస్తామని, ఇంటింటికీ ఉద్యోగం ఇవ్వలేకపోతే ప్రతి ఇంటికి రెండు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని సెపరేట్‌గా రెండు మేనిఫెస్టోలు విడుదల చేశారు. ఇవి కాక చేనేత రుణాలు కూడా మాఫీ చేస్తామన్నారు.

ఏప్రిల్ 11, 2014న చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో కూడా రాశారు. ఆ లేఖను ఒకసారి చూస్తే ఈ విధంగా ఉంది. " These promises were also included in the manifesto accordingly. Further it is submitted that the TDP will

ensure the implementation of these promises irrespective of Caste, Creed and gender. The Financial implication of these promises were taken note of" అంటే పూర్తిగా మాకు వనరుల మీద అవగావన ఉన్న నేపథ్యంలో మేం ఎన్నికలలో ఇచ్చిన హామీలలను అమలుచేస్తామని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఆ తరవాత తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు గారు సంతకం పెట్టిన కరపత్రాలను పంచారు. ఆ కరపత్రాలలో ఏమున్నదంటే రైతులు బాగుండాలంటే రైతుల రుణాలు మాఫీపై మొట్టమొదటి సంతకం చేస్తామని చెప్పారు. ప్రతి కుటుంబం బాగుపడాలంటే నాఅక్కచెల్లెమ్మలు ఆర్థికంగా బలపడాలంటే డ్వాక్రా సంఘాల రుణాలన్నీ పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పారు. జాబు కావాలంటే బాబు రావాలి.

(ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాల్వ శ్రీనివాసులు తనకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ, ఒక్క నిమిషం ఆగండి. చీఫ్ విప్ గారూ, మాట్లాడండి.

శ్రీ కాల్వ శ్రీనివాసులు(రాయదుర్గం) : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు 2004 నుంచి 2014వరకు అభివృద్ధి అద్భుతంగా జరిగిందని చెబుతున్నారు. ఆ లెగసీకి మీరు వారసులో, కాదో స్పష్టం చేయాలి. ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డిగారి పరిపాలనలో విపరీతంగా దోపిడీ జరిగింది. సెజ్‌ల పేరుతో, మైనింగ్ పేరుతో రైతుల భూములను లాక్కొని కేవలం జిడిపి, జిఎస్‌డిపి గురించి అంకెల గారడీతో సాక్షి పత్రికలో విలువలు ఎలా పెంచుకున్నారో, జగన్‌మోహన్ రెడ్డి గారి ఆస్తులు 2004లో ఎట్లా రూ.11లక్షల నుంచి ఒకేసారి రూ.43వేల కోట్లకు పెరిగాయో, ఇంత భారీఎత్తున అభివృద్ధి ఎలా జరిగిందో, ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎట్లా సంపాదించగలిగారో కూడా చెబితే ప్రజానీకం తెలుసుకుంటారు. అంకెల గారడీ చేసి ఈ రోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మీద బురదజల్లి పబ్బం గడుపుకోవాలని వారు చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు పట్టం కట్టారు. ఆయన చల్లని పరిపాలనలో కచ్చితంగా బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుంది. బలహీనవర్గాల పేరుతో మీరు భోజనం చేసిన ఇళ్లు, పింఛన్లు, భూములు, ఖనిజ సంపద ఎంతో కూడా చెబితే సంతోషపడతాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కేవలం అంకెల గారడీతో, అసత్య ప్రచారంతో జగన్‌మోహన్‌రెడ్డి గారు చేస్తున్న ఈ ప్రసంగం పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి తప్ప మరొకటి కానే కాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

మీరెందుకు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు? మీరు మీ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈ రాష్ట్రంలో బ్రోకర్లు, మీ అనుయాయులు, మీ కుటుంబసభ్యులు, మీ చుట్టూ ఉన్నవారు బాగుపడ్డారు తప్ప ఎక్కడైనా ఒక్క పేదవాడికి న్యాయం జరిగిందా?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమ స్థానాలకు వెళ్లారు)

ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వారికైనా న్యాయం జరిగిందా? వారికి సెంటు భూమి ఇవ్వగలిగారా అని అడుగుతున్నాను. కేవలం ప్రభుత్వం మీద బురదజల్లి పబ్బం గడుపుకోవాలనుకుంటే సాధ్యం కాదు. ఈ ప్రభుత్వం పేదలకోసం ఉంది. కచ్చితంగా రైతుల రుణాలు మాఫీ చేస్తాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీ నాయకుడిని మాట్లాడనివ్వండి. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, ప్రజలకు ముఖ్యంగా రైతులకు సంబంధించిన విషయంలో, డ్వాక్రా అక్కచెల్లెళ్ల రుణ మాఫీ విషయంలో ఇంటింటికీ ఉద్యోగం రాకపోతే నిరుద్యోగ భృతి వస్తుందని ఎదురుచూస్తున్న కోటిన్నర మంది యువతీ యువకుల గురించి మాట్లాడేటప్పుడు కూడా ఇదే మాదిరిగా చేస్తుంటే ఇక అసెంబ్లీ జరపడమెందుకో మీరు ఆలోచించాలి. ఈ మాదిరిగా చంద్రబాబు నాయుడు గారు సంతకాలు చేసిన పాంప్లెట్లు తీసుకొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జాబు రావాలంటే బాబు రావాలి అన్నారు. ఉద్యోగం, ఉపాధి కావాలని కాంక్షిస్తున్న తమ్ముళ్లు, చెల్లెమ్మలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగం, ఉపాధి దొరకనివారికి నెలకు రెండు వేల రూపాయల నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఇంటింటికీ పాంప్లెట్లు పంచారు. (సిడి చూపిస్తూ) టెలివిజన్ ఛానళ్లలో ప్రకటనలిచ్చారు. అవి ఎలా ఉన్నాయంటే రుణదాతలు మంగళసూత్రం తీసుకెళుతుంటే బాబు వస్తాడు, బంగారం విడిపిస్తాడు అని ప్రకటనలిచ్చారు. (మరొక సిడి చూపిస్తూ) ఒక్కో సీడీలో ఇరవై, ఇరవై అయిదు సమావేశాల చిత్రీకరణలున్నాయి. ప్రతి మీటింగ్‌లో కూడా చంద్రబాబు నాయుడు గారు రుణాల మాఫీ మీద మాట్లాడిన మాటలున్నాయి. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నప్పుడు సభికులను ఉద్దేశించి అడిగేవాడు. బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన చెల్లెమ్మలు చేతులు పైకెత్తాలని అడగగా

మహిళలందరూ చేతులెత్తేవారు. చంద్రబాబు నాయుడు తాను అన్ని రుణాలు మాఫీ చేస్తానని చెప్పారు.

(రుణాలు మాఫీ చేస్తున్నాం కదా అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

నేనూ చేయమనే కదా అడుగుతున్నాను.

MR.SPEAKER: Please conclude.

…

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అడ్డగోలుగా హామీలిస్తూ పోతుంటే మేము కూడా చాలా విచారణ చేశాము. ఆయన చేయగలిగినప్పుడు మనమెందుకు చేయలేము మనం కూడా చెబుదామని పార్టీలో చాలా లోతుగా చర్చించాము. మావాళ్లు అందరూ చంద్రబాబు నాయుడు గారికి ఇదేమీ కొత్త కాదు. మాటివ్వడం, మాట తప్పడం ఆయనకు కొత్త కాదు. మనం 30 ఏళ్లు రాజకీయం చేయాలి. ప్రజల గుండెల్లో స్థానం కోసం రాజకీయం చేయాలి. మాట్లాడే ప్రతీ మాట ఆలోచన చేసి మాట్లాడాలన్నారు. (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకునితో సహా వారి సభ్యులు తమ స్థానం ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ డి.నరేంద్ర కుమార్ః స్పీకర్ సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలప్పుడు ప్రజల ముందు చాలా నటించారు. కానీ వారి యొక్క నటనాకౌశలాన్ని మొత్తం చూపెట్టినా ప్రజలు నమ్మలేదు. చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాటలను నమ్మారు కాబట్టే ఇవాళ తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గారిని ఈ రాష్ట్రంలో మరలా ముఖ్యమంత్రిని చేశారు. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు రుణమాఫీ కొరకు ఎప్పుడు హామీ ఇచ్చారంటే, ఆయన ఈ రాష్ట్రం కోసం సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చేసినప్పుడు అనంతపురం జిల్లాలో వారు పర్యటించినప్పుడు వారితో పాటు మేమున్నాం. అనంతపురం జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజల యొక్క జీవన విధానం, జీవితాలు చిన్నాభిన్నమై ప్రజలు వలసపోయి, బ్రతుకు భారమై మాకు ఆత్మహత్యలు తప్పితే శరణ్యం లేదని భావిస్తున్న తరుణంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అటువంటప్పుడు రుణమాఫీని మా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాము. జగోన్మోహన్ రెడ్డి గారు రుణ మాఫీ అసాధ్యమని చెప్పారు. రుణ మాఫీకి వ్యతిరేకమని చెప్పారు. రుణమాఫీకి వ్యతిరేకమని చెప్పిన వ్యక్తికి ఇవాళ మాట్లాడే అర్హత ఉందా అని నేనడుగుతున్నాను.

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

అధ్యక్షా, మేము ప్రజలకు హామీ ఇచ్చాము. మాకు మనసు ఉంది. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43,500 కోట్ల ప్రజా సంపద దోపిడీ చేయబడిందని.... అధ్యక్షా, ఇది సిబిఐ నివేదిక (పేపర్లను చూపిస్తూ). అధ్యక్షా, ఇందాక ఆయన పర్ క్యాపిటా ఇన్‌కమ్ గురించి మాట్లాడారు. జీఎస్‌డిపి గురించి మాట్లాడారు. ఇది ప్రభుత్వ అధికార ఏజెన్సీలకు సంబంధించినది. దీనిలో ఒక్క విషయం చెబుతున్నాను.

(ఈ సందర్భంలో వైసిపి సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు)

మిస్టర్ స్పీకర్: నరేంద్ర కుమార్ గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్: అధ్యక్షా, "It is all account of aforesaid quid pro quo arrangement . The income of the accused which was Rs.11,00,000/- in the year 2004, has risen to Rs.43,500 crores by the time of his father's demise " 2004వ సంవత్సరంలో రూ.11 లక్షలుగా ఉన్న వారి ఆదాయం రూ.43,500 కోట్లకు పెరిగిందని.....

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారూ ఇప్పటికే మీరు గంట మాట్లాడారు. తొందరగా ముగించండి. Please go back to your seats. Let your leader speak.

(అంతరాయం)

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి(పత్తికొండ): అధ్యక్షా, ప్రతిపక్షంలో ఉన్నవాళ్లకు సామాన్యంగా అధికారంలో ఉన్నవాళ్లు ఏమి చేసినా తప్పుగా కనబడుతుంది. కానీ ఒక్క విషయం మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడు తమ ధోరణి మార్చుకుంటే మంచిది. ఎందుకంటే మనం కొత్త రాష్ట్రాన్ని నిర్మించదలచుకున్నాం. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తున్నాం. ఆ సందర్భంలో ఎంటర్‌ప్రెన్యూర్స్ గానీ ఇండస్ట్రియలిస్టులు గానీ, కాంట్రాక్టర్లు గానీ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తహతహలాడుతుంటే అలాంటి సందర్భంలో మాపైన aspersions చేసి ఈ నవ్యాంధ్రప్రదేశ్‌ని అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తున్నారు తప్ప వేరే ఉద్దేశం లేదని మనవి చేస్తున్నాను. మమ్మల్ని గురించి విమర్శ చేయవచ్చు గానీ ఈరోజు ఆంధ్రప్రదేశ్‌ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడంలో సలహాలు ఇస్తే స్వాగతిస్తాం గానీ మాపైన లేనిపోని విషయాలన్నీ చెప్పడం కరెక్టు కాదని మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ డి.నరేంద్ర కుమార్ తిరిగి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, జరిగిన వాస్తవాలు ఏ విధంగా జరిగాయో చెప్పడానికి కూడా కష్టపడవలసిన పరిస్థితి వస్తుంటే సభను చూస్తున్న కోట్లాది మంది రైతన్నలు, కోట్లాది మంది డ్వాక్రా అక్క చెల్లెళ్లు, కోట్లాది మంది ఇళ్లల్లో రూ.2000 నిరుద్యోగ భృతి కోసం చూస్తున్న పిల్లలకు మీరు చూపిస్తున్న వైఖరి చూసి వారేమనుకుంటారో గమనించండి. అధ్యక్షా, ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా నేను మాపార్టీలో చర్చా కార్యక్రమం పెట్టినప్పుడు వాళ్లు ఇస్తామంటున్నారు, మనమెందుకు ఇవ్వలేమని గట్టిగా అడిగినప్పుడు మాట ఇస్తే మాట తప్పకూడదు, మాట మీద నిలబడాలని చెప్పినప్పుడు మా వాళ్లందరి సూచనలు, సలహాల మేరకు మేనిఫెస్టోలో మేము కూడా రాశాము. రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా వైఫల్యం చెందినందువలన అన్నదాతలు రుణాల ఊబిలో కూరుకుపోయారు. వీరిని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త రుణమాఫీ ప్రకటించాలని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పలుమార్లు కోరింది. మరొకసారి రుణ మాఫీ చేయాలని వత్తిడి....... (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో శ్రీ డి.నరేంద్ర కుమార్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని గట్టిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: నరేంద్ర కుమార్ గారూ ఏమి చెప్పాలనుకుంటున్నారు? తొందరగా ముగించండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్: స్పీకర్ సార్, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇందాక మాట్లాడుతూ జిఎస్‌డిపి గురించి, పర్‌క్యాపిటా ఇన్‌కమ్ గురించి చెప్పారు.

(వైసీపి సభ్యులు వెల్‌లోకి వెళ్లి అభ్యంతరం తెలుపసాగారు)

పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌లో గత పది సంవత్సరాల కాలంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్ర ఆదాయం కంటే వ్యక్తుల ఆదాయం పెరిగిన మాట వాస్తవమా, కాదా? దీనికి ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. ఇది అఫిషియల్ డాక్యుమెంటు. ఎవరైతే ప్రతిపక్ష నాయకులున్నారో, ఆయన 2003-04 సంవత్సరంలో ఇన్‌కం ట్యాక్సు రిటర్న్‌లో ఆదాయాన్ని రూ.9,19,951/- గా చూపించారు. వారు ఎంపీగా పోటీ చేసినప్పుడు రూ.77 కోటు గా డిక్లేర్ చేశారు. అంటే ఆ ప్రభుత్వం నేతృత్వంలో ప్రభుత్వ ఆదాయం కంటే వ్యక్తుల ఆదాయాలు వందల, వేల కోట్ల రూపాయలు పెరిగాయి. ప్రభుత్వ సంపద కంటే వ్యక్తుల సంపద వందల రెట్లు పెరిగిన మాట వాస్తవమా, కాదా చెప్పాల్సిన అవసరం ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఇంకో విషయం చెబుతున్నాను. ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు ట్యూటరింగ్ చెబుతున్నారు. దేనిలో ట్యూటరింగ్ మాకు చెబుతారు, దోచుకోవడంలో మాకు ట్యూటరింగ్ చెబుతారా, జలయజ్ఞాన్ని అడ్డు పెట్టుకుని వేల కోట్ల రూపాయల సంపదను ఎట్లా సంపాదించుకోవాలో మాకు చెబుతారా, అతి తక్కువ కాలంలో లక్ష కోట్ల రూపాయలు ఏవిధంగా దోచుకోవాలో చెబుతారా? అధ్యక్షా, దళిత మహిళకు సంబంధించిన భూములు కూడా ఏవిధంగా కబ్జా చేయాలో నేర్పుతారా చెప్పాలని అడుగుతున్నాను.

...

ఆంధ్రప్రదేశ్‌కి ఒక చరిత్ర ఉంది. ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఏమిటి? ఇ.డికి సంబంధించిన ఎటాచ్‌మెంట్ల విషయంలో దేశంలో అగ్రగామిగా ఉన్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమే.

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్ రెడ్డి గారూ.. మాట్లాడండి.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్ లో నుండి వెనుదిరిగి వారి స్థానాల్లోకి వెళ్లారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, టీవీ ప్రకటనలు అయిపోయిన తర్వాత, మీటింగులు అయిపోయిన తర్వాత, రైతులు ఋణాలు మాఫీ అవుతాయని, డ్వాక్రా అక్కచెల్లెమ్మలు డ్వాక్రా ఋణాలు మాఫీ అవుతాయని, విద్యార్థులందరూ ప్రతి ఇంటికి రూ.2000 నిరుద్యోగభృతి వస్తుందని అందరూ ఆశగా ఎదురు చూస్తున్న తరుణంలో బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు.

ఇది 184వ ఎస్ఎల్‌బిసి (ఎస్ఎల్‌బీసీకి సంబంధించిన ప్రతిని గౌరవ సభాపతికి చూపిస్తూ మాట్లాడారు) ఇది చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత జూన్ 30, 2014 నాడు చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన జరిగిన 184వ ఎస్ఎల్‌బిసి సమావేశానికి సంబంధించిన ప్రతి ఇది. ఆ సమావేశానికి చంద్రబాబు నాయుడు గారు కూడా హాజరయ్యారు. వ్యవసాయ ఋణాలు రూ.87,612 కోట్లు, స్వయం సహాయక బృందాల రుణాలు రూ.14,204 కోట్లు, ఇవన్నీ చంద్రబాబు నాయుడు గారి సమక్షంలోనే చర్చలు జరిగాయి. చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన బ్యాంకర్లందరూ చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చిన నివేదిక ఇది. The farmers are reluctant to repay the crop loans and other agricultural loans anticipating debt waiver. రైతులందరు debt waiver anticipate చేస్తూ రీపేమెంటు చేయకుండా ఉన్నారు. As the loans have not been renewed, the

farmers cannot be covered under the crop insurance schemes. రుణాలు రెన్యువల్ కాలేదు కాబట్టి రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ కవర్ కాలేదని చెబుతున్న అంశం.

The farmers are losing the benefit of interest subvention owing to non-repayment as subvention is linked to prompt repayment. రైతులకు ఇంత వరకు ఉన్న సున్నా శాతం వడ్డీ అందని పరిస్థితి. కారణమేమంటే, రైతులు వారు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించలేదు కాబట్టి.

ఈ విధంగా ఎస్ఎల్బీసీ సమావేశంలో చంద్రబాబు నాయుడు గారికి పూర్తిగా నివేదించారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి స్థాయిలో ఇంకా ఏదైనా ఎక్కువ సమాచారం కావాలంటే, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి రెండు మూడు రోజుల్లోనే ఏ బ్యాంకరైనా సమర్పిస్తాడు. కారణమేమంటే ప్రస్తుతం అన్నీ వ్యవహారాలు కూడా ఆన్‌లైన్లోనే జరుగుతున్నాయి గనుక. ఋణాలన్నీ అకౌంటెడ్ మనీ గనుక నివేదికలను ఎవరైనా ఇస్తారు. అయినా చంద్రబాబు నాయుడు గారు, ఆ రోజు ఎన్నికల వేళ ఒక మాట చెబుతారు, ప్రమాణ స్వీకారం తర్వాత ఒక మాట చెబుతారు, ఆ తర్వాత వరుసగా మాట మారుస్తూ వస్తున్నారు.

చివరికి మాటలు మార్చడంలో చంద్రబాబు నాయుడు గారు ఏలా తయారైయ్యారంటే, పూర్తిగా ఋణాలన్నింటినీ ఎలా తగ్గించాలి, ఎలా పరిమితులను పెట్టాలని ఆలోచిస్తున్నారు. ఈ మధ్య కాలంలో జీఓ నెం.174ను జారీ చేశారు. ఈ జీఓలో ఏముందంటే, To infuse fresh capital not exceeding Rs.1 lakh per DWCRA group in order to financially strengthen the groups. డ్వాక్రా అక్క చెల్లెమ్మలతో ఇక ఋణ మాఫీ గురించి మాట్లాడటం లేదు. క్రొత్తగా ఆయనకు వీలున్నప్పుడు ఒక లక్ష రూపాయలు ప్రతి గ్రూపుకి ఇస్తామని చెబుతున్నాడు. మరి ఆయనకు వీలెప్పుడు ఉంటుందో.. ఆయన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏ హామీ ఇచ్చాడో అన్న విషయాన్ని ఆయనే ఒక్కసారి విచారణ చేసుకోవాలి. అదే విధంగా రైతులకు సంబంధించి ఇదే జీఓలో తాను చెప్పుకొచ్చారు. To waive the agricultural crop loans and gold loans availed for agricultural purposes together not exceeding Rs.1.50 lakh per family. అదే జీఓలో తాను చెప్పుకొచ్చారు. కుటుంబానికి లక్షన్నర మాత్రమే ఇస్తానని, అది కూడా అన్ని లోన్లు కలిపి అని, అది కూడా వడ్డీతో కలిపని చెప్పాడు. ఆశ్చర్యమేమంటే తాను మాటల్లో చెప్పేటప్పుడు ఋణాలన్నీ మాఫీ అని, 31.03.2014 వరకు వర్తిస్తుందని చెప్పారు. కానీ జీఓ దగ్గరకు వచ్చేసరికి 31.12.2013 వరకే పరిమితమయ్యే పరిస్థితి.

MR.SPEAKER: Please wait for a minute. Yes, Ramakrishnudu Garu.

SRI YANAMALA RAMAKRISHNUDU: I am not making any allegations. I want to clarify the position of the Government. రుణ మాఫీ గురించి డెట్ రిలీఫ్

ఏదైతే ఉందో దాని గురించి స్పెసిఫిక్‌గా కొంత అమౌంట్‌ని కూడా మేము బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. Once again, I want to clarify on the Floor of the House. ఏవైతే హామీలను తెలుగుదేశం పార్టీ ఇచ్చిందో.. ఆయన చెప్పిన సిడిలు, ప్రకటనలు, కరపత్రాలు వాటన్నింటినీ కూడా మేము డినై చేయడం లేదు. మేము చాలా స్పష్టంగా రైతులకు హామీనిచ్చాం. మహిళలకు హామీనిచ్చాం. అదే విధంగా యువతకు హామీనిచ్చాం. ఏవైతే మా మ్యానిఫెస్టోలో పొందుపరచిన హామీలు ఉన్నాయో అవన్నీ కూడా తూచా తప్పకుండా అమలు జరుపుతామని మరొక్కసారి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మేము రెండు మ్యానిఫెస్టోలను ఇచ్చామని చెప్పారు. అవును, రెండు మ్యానిఫెస్టోలను ఇచ్చాము, ఇవ్వలేదని మేము చెప్పడం లేదు. రెండు మ్యానిఫెస్టోలను ఎందుకు ఇచ్చామంటే, ఒక రీజనల్ పార్టీగా ఉన్న మేము, జాతీయ పార్టీగా ఎదిగాము. రెండు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యల మీద రెండు మ్యానిఫెస్టోలను ఇచ్చాము. మీరు ఒక రీజనల్ పార్టీగా ప్రారంభించి ఒక సబ్ రీజనల్ పార్టీగా ఒక ప్రాంతానికే పరిమితమైన ఘనత మీది. జాతీయ పార్టీగా ఎదిగిన ఘనత మాది. ఏదిఏమైనప్పటికీ రైతాంగానికి, పేదవాళ్లకు, యువకులకు తమరి ద్వారా ఒక్కటే క్లారిఫై చేస్తున్నాను. వాళ్లందరికీ ఏది ఇవ్వరు అనే ఇంప్రెషన్‌ని కలిగించడానికి ప్రతిపక్ష నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. అందుచేత మొదటి నుంచి ప్రతిపక్ష నాయకులు గారికి ఏ విధంగానూ ఇంట్రస్ట్ లేదు. మాఫీ చేయడం ఇంట్రస్ట్ లేక ఈ విధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారు. ఒకే ఒక్క క్లారిఫికేషన్‌ని నేను ఇస్తున్నాను, మేమిచ్చిన మ్యానిఫెస్టోను బేస్ చేసుకొనే ఈనాడు బడ్జెట్‌లో వివిధ పద్దుల క్రింద పొందుపరచగలిగినన్ని అంకెలను పొందుపరచాము. అందుచేత భవిష్యత్తులో హామీలన్నింటినీ తూచా తప్పకుండా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం నెరవేరుస్తుంది మరొక్కసారి క్లారిఫై చేస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఏమేమో చెప్పారు. బడ్జెట్లో మాత్రం ఎక్కడా కేటాయింపులు కనిపించడం లేదు. అదే మాదిరిగా ఈ పరిమితులు ఇవన్నీ ఎంతగా మీరు పెట్టుకొస్తున్నారంటే, రోజుకొక మాట పూటకొక మాటగా చెప్పుకొచ్చారు. ఈ జీఓను ఒక్కసారి మీరు పరిశీలిస్తే ఆధార్ కార్డులు అంటారు. మొన్నటిదాక ఆధార్ కార్డులను తిట్టింది మీరే. ఆ రోజు న్యూస్ పేపర్లో మీరు మాట్లాడిన స్టేట్‌మెంట్. ఆ రోజున ఇది దోపిడీ ఆధార్ అన్నారు.

(అంతరాయం)

ఇలా రకరకాలుగా మాట్లాడారు. ఈ మాదిరిగా ఈనాడు దిన పత్రికలో ఆంధ్రజ్యోతిలో మీ అఫీషియల్ గెజిట్స్‌లో ఇవన్నీ ఉన్నాయి. జూలై 21న మీ క్యాబినెట్ మీటింగు జరిగిన తర్వాత

మీరు ఎలా మాట మార్చారంటే, జూలై 21న మీ క్యాబినెట్ మీటింగ్ జరిగింది, ఆ కేబినెట్ మీటింగులో మీరు అన్న మాటలు. "సోమవారం లేక్‌వ్యూ అతిథి గృహంలో జరిగిన క్యాబినెట్ భేటీ వివరాలను సీఎం చంద్రబాబు స్వయంగా విలేకర్లకు వెల్లడించారు. రైతు ఋణ మాఫీ ఈ ఏడాది మార్చి 31 లోగా ఋణాలను తీసుకున్న వారందరికీ వర్తిస్తుందని చెప్పారు" ఈనాడు దిన పత్రికలో కూడా దాదాపుగా అదే ప్రచురితమైయ్యింది. "31.03.2014 వరకు అప్పులు కట్టిన వారికి కట్టనివారికి ఋణ మాఫీ వర్తంపజేస్తాం" ఈ విధంగా జూలై 21వ తేదీ క్యాబినెట్ మీటింగు తర్వాత చంద్రబాబానాయుడు గారు స్వయంగా బయటకొచ్చి చెప్పిన తర్వాత మళ్లా జీఓలో మాత్రం మార్పు చేసి Crop loans and agricultural loans dispersed to proper persons only including the loans covered under MTL due to calamities upto 31-12-2013 మాత్రమేనని మళ్లీ ఈ విధంగా మెలిక పెట్టారు.

...

జి.ఓ. వచ్చిన తరువాత కూడా ఒక మెలిక పెట్టారు. ఎందుకు ప్రభుత్వం జి.ఓ.లో మెలిక పెట్టిందనే ఆలోచన నేను చేశాను. ఆ విషయమై నేను కూడా విచారణ చేయించాను. కారణమేమిటంటే, ఎన్నికలకు ముందేమో ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి బంగారు తాకట్టు పెట్టి బ్యాంకుల నుంచి ఋణాలు తెచ్చుకోండని మీరే చెప్పారు కాబట్టి అక్క, చెల్లెమ్మలందరూ ఉన్న బంగారును బ్యాంకులో తాకట్టు పెట్టి ఋణాలను పొందారు. ఆ మూడు నెలల కాలంలోనే బ్యాంకులు కూడా ఎక్కువ ఋణాలను ఇవ్వడం జరిగింది. బంగారం ఎక్కువగా తాకట్టు పెట్టి బ్యాంకుల నుంచి ఋణాలు పొందారన్న ఉద్దేశంతో ఆ మూడు నెలల కాలంలో మొత్తం ఎక్కువగా ఉందనే నెపంతో మూడు నెలల పాటు మొత్తాన్ని కుదించి డిశెంబర్ 31వ తేది, 2013కు కుదించారు. ఇలా ప్రతిచోట ఎక్కడ పడితే అక్కడ కత్తెర్లు. ఎక్కడ పడితే అక్కడ కత్తిరింపులు చేయడం జరిగింది.

అధ్యక్షా, (గౌరవ సభాపతి స్థానం వైపు కాగితాలను చూపిస్తూ) ఈ రకంగా ప్రభుత్వం ఫార్మెట్లను బ్యాంకర్లకు ఇచ్చారు. ఫార్మెట్‌లో "తండ్రి పేరు మరియు భర్త పేరు" అని చూపించారు. నేను ఒకే ఒక విషయం అడుగుతున్నాను. కుటుంబానికి ఒకటి చొప్పున తండ్రి పేరు ఒకటే ఉండాలని ఫార్మెట్‌లో చూపించారు. నేను ఈ సందర్భంగా ఒక చిన్న ఉదాహరణ చెప్పాలనుకుంటున్నాను.

చంద్రబాబు నాయుడు గారు మరియు రామ్మూర్తి నాయుడు ఇద్దరూ అన్నదమ్ములు. ఇద్దరన్నదమ్ములకు తండ్రి గారు స్వర్గీయ కర్జూరనాయుడు గారే కాబట్టి చంద్రబాబునాయుడు గారికి అప్పు రుణమాఫీ చేస్తే, రామూర్తి నాయుడు గారి రుణమాఫీ చేయరా, అని నేను అడుగుతున్నాను. వాళ్ల కుటుంబాలు వేరా అని కూడా నేను అడుగుతున్నాను. ఈ విధంగా ఫార్మెట్ ప్రకారం ప్రతి చోట కత్తిరింపులే జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఇవాళ రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది.

అధ్యక్షా, (గౌరవ సభాపతి స్థానం వైపు కాగితాలను చూపిస్తూ) ఇవాళ రైతులకు బ్యాంకర్లు నోటీసులిచ్చిన వివరాలు ఇవి. ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు నోటీసులు కాదు, ప్రతి గ్రామంలోనూ, ప్రతి మండలంలోనూ, ప్రతి జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంది. బ్యాంకుల నుంచి రైతులకు నోటీసులందుతున్నాయి. నోటీసుల సారాంశం ఈ విధంగా ఉంది.

"మీ బ్యాంకు శాఖలో మీరు 31.07.2012వ తేది బంగారు నగలు కుదువ పెట్టి రూ.80,000/- ల అప్పు తీసుకున్నారు. ఆ మొత్తాన్ని మీరు ఇంత వరకు చెల్లించలేదు. ఈరోజు వరకు మీరు తీసుకున్న అప్పులు అసలు, వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవల్సిందిగా మిమ్మల్ని బ్యాంకు కోరుతోంది. ఈ సందర్భంగానే బ్యాంకు గతంలోనే ఉత్తరాలు, నోటీసులు, టెలిఫోన్ ద్వారా మరియు వ్యక్తిగత విన్నపం ద్వారా మీరు తీసుకున్న ఋణాలను బ్యాంకుకు చెల్లించవల్సిందిగా కోరడం జరిగింది. ఈరోజు వరకు మీరు మొత్తం బకాయిలు చెల్లించలేదు. కావున మీరు పైన తెలిపిన మొత్తాన్ని పదహేను రోజుల లోపు వడ్డీతో సహా కట్టవలెను. లేని యెడల మీరు కుదువ పెట్టిన బంగారు ఆభరణాలు మా బ్యాంకు శాఖలో వేలం వేయబడునని తెలియజేస్తున్నాం. ఈ నోటీసుకు సంబంధించి వార్తా పత్రికల్లో ప్రచురితమైన వార్తా ఖర్చులు మరియు వేలం ఖర్చులకు మీరే బాధ్యులు".

అధ్యక్షా, ఈ విధమైన నోటీసులు అందిన కారణంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతులు తీసుకున్న బంగారు ఋణాలను చెల్లించకపోవడం వల్ల వేలం పరిస్థితిలో బ్యాంకులున్నాయి.

మిస్టర్ స్పీకర్: వ్యవసాయశాఖ మంత్రి గారు మాట్లాడతారు. దయచేసి కూర్చోండి జగన్మోహన్ రెడ్డి గారు. Minister for Agriculture............

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకుడైన శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు ఉదాహరణ క్రింద ఒక అంశాన్ని ప్రస్తావించారు. ఒక తండ్రికి ఇద్దరు పిల్లలుంటే ఒకరికే లోన్ వస్తుందనే విషయాన్ని వారు ప్రస్తావించారు. కానీ జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన అంశం మైనర్లకు మాత్రమే వర్తిస్తుంది. ఇద్దరూ మేజర్లైతే ఇద్దరికి లోన్ వర్తిస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారు ఒక విషయాన్ని గుర్తించాలి. వారి తండ్రి స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఎన్నికల సమయంలో ఒక హామీ రైతులకు ఇచ్చారు. "మా ప్రభుత్వం అధికారంలోకి తిరిగి వస్తే రైతు ఆత్మహత్య అంటూ ఉండదు" అని అసెంబ్లీలో ప్రకటించారు. కానీ రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాతనే రైతుల ఆత్మహత్యలు పెరిగినాయి. అందుకు కారణం ఏమిటనే విషయాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. 2004వ సంవత్సరం వరకు 300 రైతు ఆత్మహత్యలుంటే రాష్ట్రంలో 2004 నుంచి 2013వ సంవత్సరం వరకు 1,943 మందిగా

రికార్డుగా నమోదైనటువంటి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కనుక ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంది.

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జ్యోతుల నెహ్రూ): అధ్యక్షా,............

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: నెహ్రూ గారు మీరు కూడా నేను చెప్పే విషయం వినాలి. తెలుగు దేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఏమైతే చెప్పిందో, మా ప్రియతమ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏమైతే చెప్పారో ఆ హామీలన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా డ్వాక్రా మహిళా గ్రూపులు కూడా తీసుకున్న లక్ష రూపాయల ఋణం వరకు మాఫీ చేయబోతున్నాం. డ్వాక్రా మహిళా గ్రూపులకు ఋణ మాఫీ చేయడమే గాకుండా వడ్డీ మాఫీ వెసులుబాటును కూడా అదనంగా కల్పిస్తున్నాం. రైతు కుటుంబానికి లక్షన్నర రూపాయల ఋణమాఫీ ప్రకటించినట్టుగా 1.4.2014 వ తేదీ నుంచి వడ్డీతో సహా చెల్లించబోతున్నాం. ఈ విషయాన్ని ప్రతిపక్షం గుర్తించాలి.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు, బడ్జెట్ పైన ఎక్స్‌క్లూజివ్‌గా మీ స్పీచ్ ఒక గంట ఇరవై నిమిషాలు దాటింది. దయచేసి ముగించండి.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, దాదాపుగా 45 నిమిషాల పాటు నా స్పీచ్‌కు ఆటంకం కల్గించిన కారణంగా ఆ వృథా అయిన సమయాన్ని కూడా మా అకౌంట్‌లో వేస్తే రేపొద్దున చంద్రబాబు నాయుడు గారు మాట్లాడే సమయంలో ఇదే సాంప్రదాయాన్ని ప్రతిపక్షం కూడా కొనసాగిస్తే అది సత్‌సాంప్రదాయం అవుతుందో, లేదో అన్నది కూడా ఒకసారి గమనించవల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రజలకు సంబంధించిన అంశాలు, సమస్యల మీద, ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న విషయాలమీద ప్రతిపక్షం మాట్లాడేటప్పుడు కూడా ఇంత దారుణంగా సమయాన్ని కత్తిరించడం, ఇంత దారుణంగా అడ్డగోలుగా ప్రసంగాన్ని అడ్డుకోవడాన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారు. చెప్పవలిసిన సమయంలో బుద్ధి చెబుతారనే సంగతిని మర్చిపోవద్దండనే విషయాన్ని ఇవాళ చెబుతున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రైతులకు కొత్తగా బ్యాంకులు ఋణాలివ్వడం లేదు. పాత ఋణాలు కడితే తప్ప కొతఋణాలు అందని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉంది. ఇవాల్టికి సగం ఖరీఫ్ సీజన్ అయిపోయింది. బ్యాంకుల దగ్గరకు ఇవాళ ఏ ఒక రైతు పోలేనిపరిస్థితి కనబడుతోంది. ఇవాళ

అంతో- ఇంతో, కాస్తో - కూస్తో వర్షాలు కురిస్తే పంటలు వేసుకోవాలనే ఆలోచన చేసిన రైతులు బ్యాంకుల వద్దకు పోలేక, బయట నూటికి రెండు, మూడు రూపాయల చొప్పున వడ్డీకి ఋణం తెచ్చుకుని వ్యవసాయం చేసుకోవాల్సిన అన్యాయమైన పరిస్థితిలో రైతులున్నారు. మీరిచ్చిన మాట మేరకు రైతులు ఋణాలు కట్టకుండా ఉన్నందుకు రైతులకు మొన్నటి వరకు కూడా సున్నా పర్సెంట్ వడ్డీ కట్టాల్సిన పరిస్థితి నుంచి ఇవాళ ముక్కు పిండి బ్యాంకర్లు 12, 13% వడ్డీతో సహా అసలును వసూలు చేస్తున్న పరిస్థితి కనబడుతోంది. రైతులు బంగారాన్ని తాకట్టు పెడితే, ఆ బంగారాన్ని రైతులకు చెప్పకుండానే ఏకంగా రైతులకు నోటీసులిచ్చి బంగారాన్ని వేలం పాడేస్తున్న పరిస్థితులు కూడా కనబడుతున్నాయి. క్రాప్ ఇన్సూరెన్స్ మొత్తం అందని పరిస్థితుల్లో రైతులు ఇవాళ వ్యవసాయం చేస్తున్నారు. ఇంతకు ముందు రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్‌ను బ్యాంకులు కట్టే పరిస్థితి ఉండేది. లోన్ రెన్యూవల్ చేసి, ఆ ఇంట్రెస్ట్ ప్రీమియమ్‌ను బ్యాంకులే చెల్లించి క్రాప్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని నేరుగా రైతులకే ఇచ్చే పరిస్థితి ఉండేది. కానీ ఇవాళ ఆ పరిస్థితి కనబడడం లేదు. ఇవాళ రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే అంత దారుణంగా ఉంది. అయినా రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకునే దాఖలాలు లేవు.

అధ్యక్షా, డ్వాక్రా మహిళా గ్రూపు అక్క చెల్లెళ్ల పరిస్థితి అయితే ఇంకా దారుణంగా ఉంది. ఆ గ్రూపులకు తెలియకుండానే పొదుపు అకౌంట్ల నుంచి ఏకంగా సొమ్మే డ్రా చేసే పరిస్థితికి ఇవాళ బ్యాంకర్లు తీసుకుపోతున్నారు. ఇదే విషయాన్ని నేను సభాముఖంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో రైతులున్నప్పుడు, రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన సమయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌లో రూ.1,02,000.00 కోట్లు పెట్టాల్సిన చోట ఇవాళ ప్రభుత్వం రైతులనుద్దేశించి బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.5,000.00 కోట్లు. బాధెక్కడ అనిపిస్తోందంటే, మీ మాటలను నమ్మి, మీరు ఋణ సొమ్మును బ్యాంకులకు చెల్లించవద్దని చెప్పిన కారణంగా రైతులు ఋణాలను చెల్లించలేదు. అలా ఋణ సొమ్మును కట్టనందుకు బ్యాంకు నుంచి రైతు తీసుకున్న లక్ష రూపాయల సొమ్ముకు గాను పన్నెండు, పదమూడు వేల రూపాయలను వడ్డీ రూపేణ చెల్లించమని బ్యాంకులు రైతులకు నోటీసులిస్తున్నాయి. ఆ పరిస్థితి మొన్నటి దాకా ఉండేది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా వ్యవసాయానికి సరిగా రూ.5,000.00 కోట్లు కూడా కేటాయించలేని పరిస్థితుల్లో ఈ సంవత్సరానికి మళ్లీ రైతు తీసుకున్న లక్ష రూపాయల ఋణం మీద మళ్లీ 12 శాతం చొప్పున మరో పన్నెండు, పదమూడు వేల రూపాయల వడ్డీని చెల్లించాల్సిన పరిస్థితి కనబడుతోంది. అంటే మొన్నటి దాక రైతు తీసుకున్న ఋణానికి గాను వడ్డీ క్రింద పన్నెండు, పదమూడు వేల రూపాయలు, ఈ సంవత్సరంలో ప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు అవసరమైన మేరకు చేయని కారణాన మరో పన్నెండు వేల రూపాయల చొప్పున మొత్తం తీసుకున్న లక్ష రూపాయల మొత్తానికి రూ.24,000/- ల వంతున బ్యాంకులకు వడ్డీని ఎవరు చెల్లిస్తారని ఇవాళ నేను గట్టిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

MR. SPEAKER: Please conclude Jagan Mohan Reddy garu...........

SRI Y.S.JAGANMOHAN REDDY: Speaker sir, I am not yielding. నేను ప్రతిపక్షనాయకుడిని. బడ్జెట్‌పైన చర్చను నేను సభలో ఇనిషియేట్ చేశాను. త్వరగా ప్రసంగాన్ని ముగించండి అంటూ పదే పదే నన్ను కోరడం మీకు ఎంత వరకు ధర్మం.

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, you have taken more than One Hour Twenty Minutes time for Budget discussion. Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, Leader of Opposition బడ్జెట్ పైన చర్చను ఇనిషియేట్ చేయడం జరిగింది. బడ్జెట్ పైన చర్చకు మీరు కేటాయించిన సమయంలో ఎంతైనా ప్రతిపక్షం వినియోగించుకోవడానికి అవకాశం ఉంది. ఈ మాదిరిగా పదే పదే రిక్వెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదు.

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జ్యోతుల నెహ్రూ): అధ్యక్షా,...........

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి నెహ్రూ గారు. జగన్మోహన్ రెడ్డి గారు త్వరగా ముగించండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఇంతగా భయపడడానికి కారణమేమిటో తెలుసా? ఇంతగా రైతులు ఎందుకు భయపడుతున్నారంటే అందుకు కారణాలున్నాయి. డ్వాక్రా చెల్లెమ్మలు కూడా ఎందుకు భయపడుతున్నారంటే అందుకు కూడా కారణాలున్నాయి.

...

అధ్యక్షా ఇంతగా భయపడడానికి గల కారణం ఏమిటంటే, రైతులు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలు ఇంతగా భయపడుతున్నారు అంటే దానికి కారణాలు ఉన్నాయి. కారణం గత చరిత్ర అధ్యక్షా. 1994వ సంవత్సరంలో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఏం చెప్పింది, బాబు ఏమి చేశాడు అన్నది గతానికి ఒక్కసారిపోతే, 1994వ సంవత్సరంలో కిలో బియ్యం రూ.2లకే అందిస్తామని, సంపూర్ణ మద్య నిషేధం విధిస్తామని, వ్యవసాయానికి యూనిట్ విద్యుత్ హార్స్ పవర్ రూ.50లకే ఇస్తామని ఎన్నికలకు వెళ్లారు. రూ.2లకే కిలో బియ్యం 1996వ సంవత్సరం వచ్చే సరికే పక్కకు వెళ్లిపోయింది. సంపూర్ణ మద్య నిషేధం 1997వ సంవత్సరం వచ్చే సరికే పక్కకు వెళ్లిపోయింది. వ్యవసాయానికి యూనిట్ విద్యుత్ హార్స్ పవర్ రూ.50లకే అన్నది పక్కకు వెళ్లి 1996వ సంవత్సరానికి అది రూ.600కు పాకింది. ఒకసారి ఎందుకు ఇంతగా ప్రజలు భయపడుతున్నారు, మేము ఎందుకు ఇంతగా అడుగుతున్నామంటే కారణమేమిటంటే మద్యపాన నిషేధం ఉంది కాబట్టి. రెండు రూపాయల కిలో బియ్యం ఉంది కాబట్టి రాష్ట్రం అధోగతి పాలు అవుతుందని చెప్పి పన్నుల బాదుడు బాదారు. అధ్యక్షా ఇది 25-07-1996వ సంవత్సరం ఒకే రోజు రూ.2150కోట్ల వనరుల సేకరణ, కరెంట్ షార్ట్ రూ.850 కోట్లు ఆగస్ట్

ఒకటి నుండి అమలు. తెల్ల కార్డులపై ఇక 20 కిలోలే. సబ్సిడి బియ్యం కిలోరూ.3.50పైసలు నీటి తీరువా పంటకు ఎకరాకు ఒక బస్తా. వ్యవసాయ ఛార్జీలు భారీగా పెంపు.

వ్యవసాయ విద్యుత్ ఛార్జీలు భారీగా పెంపు, గృహావసర విద్యుత్ పైన వడ్డింపు, టర్నోవర్ ఎంట్రీ లగ్జరీ ఛార్జీలు, వృత్తిపన్ను హెచ్చింపు, మంత్రుల వ్యయం 10శాతం కోత, జీత భత్యాలు తీసుకోని సిఎం. ఇలా ఒకటేదో గట్టిగా చూపించి ఈ మాదిరిగా ట్యాక్స్‌ల బాదుడు వేసిన చరిత్ర ఉంది కాబట్టి భయపడుతున్నాం.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మైకు లేకుండా సార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్ అంటూ వారి స్థానం నుండి లేచారు. )

( అంతరాయం)

అంతా మీ ఈనాడు దినపత్రికలో వచ్చింది సార్. 22-07-1996న వ్యవసాయ విద్యుత్ ఛార్జీల పెంపుదలతో అఫిషియల్ గెజిట్‌తో వచ్చిన స్టేట్‌మెంట్ సార్. మద్య నిషేధం, సబ్సిడి బియ్యం అమలు వల్లే అభివృద్ధికి అరకొర నిధులు. ఇది చంద్రబాబు గారి స్టేట్‌మెంట్.

(ప్రభుత్వ ఛీప్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు, సభ్యులు శ్రీ కిమిడి కళా వెంకటరావు, కిమిడి మృణాళిని తమ స్థానం నుండి పైకి లేచి అభ్యంతరం వ్యక్తం చేశారు. )

(అంతరాయం )

ప్రజలు చూస్తా ఉన్నారు వినండి. చంద్రబాబు నాయుడు గారి స్టేట్ మెంట్ అఫిషియల్ గెజిట్‌లో వచ్చిన స్టేట్ మెంట్ తల్లీ వినండి, ప్రజలు చూస్తా ఉన్నారు. చంద్రబాబు నాయుడు గారు తేది 27.02.1997 న చంద్రబాబు గారి స్టేట్‌మెంట్. అఫిషియల్ గెజిట్‌లో వచ్చిన స్టేట్‌మెంట్ తల్లీ చూడాలి. ఈ రెండు పత్రాల గురించి మాట్లాడాలంటే అసెంబ్లీకి రానవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది గతం అధ్యక్షా, 19 రకాల సరుకులపై వ్యాట్, అపార్ట్‌మెంట్స్ రిజిస్ట్రేషన్స్ రేట్ల నిర్ధారణ, శాసనసభలో బిల్లులు. ఇవన్నీ జరుగుతున్న రోజున ( సభ్యులు శ్రీ జి.బుచ్చయ్య చౌదరి పాయింటాఫ్ ఆర్డర్ ఇవ్వాలి సార్ అంటు తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు. )

( దశలో మంత్రులు శ్రీ రావెళ్ల కిశోర్ గారు మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు.)

MR.SPEAKER; What do you want. ?

శ్రీ రావెళ్ల కిషోర్ బాబు(ప్రత్తిపాడు) ః అధ్యక్షా గౌరవ ప్రతిపక్ష నాయకుల మాట్లాడుతూ పునాదులు లేకుండా గాలి మేడలు కట్టాలని అనుకున్నట్లు వారి స్పీచ్ ఉంది.

(ఈ దశలో వైఎస్ఆర్. పార్టీ సభ్యులచే అంతరాయం)

ఒక దళితుణ్ని, ఒక ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖా మంత్రిగా నేను మాట్లాడుతున్నాను వినండి. ఎందుకంటే, భారతదేశంలో 1991 ఆనాటి ప్రధాన మంత్రి శ్రీ పీవి.నరసింహారావు గారి నుండి ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి.

ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణలు ఏవైతే ఉన్నాయో, లిబరలైజేషన్ గానీ ప్రైవేటైజేషన్ గానీ, గ్లోబలైజేషన్ గానీ, అన్నీ దేశాలతోపాటు భారతదేశంలో కూడా ఆర్థిక సంస్కరణలు మొదలైనాయి. తరువాత ఈ ఆర్థిక సంస్కరణల ద్వారా అన్నీ దేశాల్లో జీడిపి, గ్రోత్ రేటు పెరిగింది, అభివృద్ధి కూడా పెరిగింది. ఈ అభివృద్ధి ఫలాలు ఎవరికి దక్కాయి అన్న విషయాన్ని ఒక్క మాట కూడా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడలేదు. ఈ అభివృద్ధి ఫలితాలు కేవలం దోపిడి చేసే వాళ్లకు మాత్రమే అందినాయి. బడుగు బలహీన వర్గాలకు ఈ అభివృద్ధి ఫలాలు అందలేదు. గతంలో కూడా నేను చెప్పాను, రూ45వేల కోట్ల రూపాయల ఎస్సీ, ఎస్టీ నిధులను దారి మళ్లించిన ఘనత వైఎస్.రాజశేఖరరెడ్డి గారికి దక్కింది అని మరొక సారి మీకు తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్. పార్టీ సభ్యులచే అంతరాయం)

పేద వానికి సెంటు భూమి కూడా లేకుండా ల్యాండ్ అలయన్స్ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకొచ్చి దళితుల భూమిని కూడా ప్రభుత్వాలు తీసుకొని ఎస్ఇజెడ్‌ల పేరుతో 16.00 లక్షల ఎకరాల్ని ఆయా, ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిన కారణంగా పేద వారికి ఒక్క సెంటు భూమి కూడా లేకుండా పోయింది. 2008వ సంవత్సరంలో ఎంఎస్ఎఫ్ పిసీ లోన్స్‌ను సఫాయి, కర్మ చారి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లోన్సును, ట్రైబల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లోన్స్‌ను భారత ప్రభుత్వం ఇచ్చిన లోన్స్‌ను కూడా మాకు వద్దని చెప్పి వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగులకు లబ్ధిదార్లకు అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వాలదీ, ముఖ్యంగా రాజశేఖర రెడ్డి గారిది అని చెప్పి ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అవినీతితో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించిన వ్యవస్థ కూడా ఈ రోజు కుప్పకూలి పోయింది. పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయింది. దళితులు అనేక రకాలుగా బాధపడుతున్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షోభం గురించి మాట్లాడ లేదు. ప్రతిపక్ష నాయకులు పేదరికం గురించి దళితుల గురించి వారి సంక్షేమాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

(ఈ దశలో వైఎస్ఆర్. పార్టీ సభ్యులచే అంతరాయం)

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు తమ స్థానం నుండి లేచారు)

శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి : నేను చెప్పిన మాదిరిగా, గతంలో చంద్రబాబు నాయుడు గారు ట్యాక్స్‌లు వడ్డింపులు చేశారు,ఇవన్నీ చేశారు. స్కీమ్‌లన్నీ యాక్షన్ మాత్రం అలాగే ఉన్నాయి, కానీ స్కీమ్‌లు అన్నీ పోయిన పరిస్థితిని చూశాం. చూశాం కాబట్టి అందరం భయపడుతున్నాం. చివరిలో ఇంతకు మునుపు రాసిన ఇటువంటి లెటరు మరలా రాస్తారేమో నన్న భయం కలుగుతుంది. చంద్రబాబు నాయుడు గారు 27-3-97న రాసిన లెటర్ అధ్యక్షా ఈ లెటర్. ఈ లెటర్ లో చంద్రబాబు నాయుడు గారు పాలకులు తీసుకున్న నిర్ణయం అర్థం చేసుకొని సహాకరించండి అని రాశారు. మళ్లీ అదే మాదిరిగా రాస్తాడేమోనని అందరం భయపడుతున్నాం.

(ఈ దశలో అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

గ్రామాలల్లో ప్రజలు ఎందుకు ఇంతగా భయపడుతున్నారు. రైతులు, అక్కచెల్లెమ్మలు ఎందుకు ఇంతగా భయపడుతున్నారంటే, మళ్లీ ఆరోజు చేసింది మళ్లీ ఈ రోజు మొదలు పెడుతున్నారు కాబట్టే నేను ఇంతగా చెబుతున్నాను. గ్రామాలల్లో ఉన్న ప్రజల భయాన్ని మాత్రమే నేను తెలియజేస్తున్నాను.

( సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : (మైకు లేకుండా ) స్పీకర్ సార్, ఆర్‌బిఐ గవర్నర్ గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ సార్ అది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలా చేస్తున్నారు సార్ అన్నారు. )

ఈ మధ్యనే ఆగస్ట్ 21వ తేదీ ఈనాడు పత్రికలో వచ్చిన కథనం అధ్యక్షా మాఫీకన్నా రీషెడ్యుల్ మేలు అని మీ అఫిషియల్ గెజిట్ మీ అఫిషియల్ కథనాన్ని కూడా ఈ విధంగా బిల్డప్ చేస్తున్నారు కాబట్టే భయపడుతున్నాం. అదే మాదిరిగా 1999వ సంవత్సరంలో ఎన్నికల వేళ ఇచ్చిన హామీల పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. మహిళలకు మంగళ సూత్రాలిస్తాం, పిజీ. వరకు ఉచిత విద్య మహిళా బ్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. 5సంవత్సరాలలో 35లక్షల ఇళ్లను నిర్మిస్తాం, కోటి మందికి ఉద్యోగాలిస్తామన్నారు. 2001నాటికి 60 ప్రభుత్వ రంగసంస్థల్ని మూసేయించడం చేశారు. 25వేల ఎకరాలకు సాగు నీరు అని చెప్పి 5లక్షల ఎకరాలకు కూడా సాగు నీరు ఇవ్వలేని పరిస్థితికి వ్యవసాయాన్ని నెట్టేశారు. అందుకనే భయపడుతున్నాం.

...

అధ్యక్షా, అదేవిధంగా ఒక్కసారి ఇరిగేషన్ విషయానికొస్తే, రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన సోష్యో ఎకనామిక్ సర్వేలో వచ్చిన ఈ పారాగ్రాఫ్‌ని ఒక్కసారి చదివి వినిపిస్తాను. "Presently in the Residuary State of Andhra Pradesh, 54 Projects were existing, 26 Major, 18

Medium, Four Flood banks, and Six Modernization are being considered under the Jalayagnam. The completion of the above projects will create a new Irrigation potential of 52.05 lakh acres and stabilize 21.18 lakh acres. During 2004-2013, 2013-2014, 13 projects were completed and water released for 14 more projects creating partial irrigation potential . From 2004-2005, to 2013-2014 , 19.69 lakh acres of new Irrigation potential was created under major and medium Irrigation projects. 3.03 lakh acres of stabilized ayacut under Major Medium and Minor sources of A.P. State Irrigation projects are shown". సోషియో ఎకనామిక్ సర్వేల ప్రకారం చెప్పినది డాటా ఇది. 20 లక్షల ఆయకట్టు కొత్తది క్రియేట్ అయింది. 3 లక్షల ఆయకట్టు స్టెబిలైజేషన్ జరిగిందని ఈ రిపోర్ట్ చెబుతుంది.

MR. SPEAKER: Please conclude..

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః మీ వైట్‌పేపర్స్‌లో వచ్చినదాని గురించే చెబుతున్నాను. అధ్యక్షా, ఈ విషయాలన్నీ అన్నీ కూడా ఎందుకు చెబుతున్నానంటే, 1994 నుంచి 2004వ సంవత్సరం వరకు మీ రిపోర్టుల్లోనే 5.37 లక్షల ఎకరాలకు ఐ.పి. వచ్చిందని చెబుతున్నారు. ఈ రిపోర్టులో మీరు ఇంకా రాస్తూ, 54 ప్రాజెక్టులకు గాను రూ.80,000 కోట్లు అవుతుంది. ఇందులో 13 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. మరో 14 ప్రాజెక్టులకు నీళ్లు కూడా పాక్షికంగా ఇచ్చే పరిస్థితులున్నాయి. మొత్తం ఈ 27 ప్రాజెక్టులూ, పాక్షికంగా పూర్తయ్యాయే 14 ప్రాజెక్టులు, అన్నీ కలుపుకుంటే 41 ప్రాజెక్టులు ...

(మైకు కట్ చేయబడింది)

(సభ్యులు శ్రీ కిమిడి కళా వెంకటరావుగారు మైకు ఇవ్వమని సభాపతిని కోరారు)

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

MR. SPEAKER: Venkat Rao garu, what is your point of order? Jaganmohan Reddy garu one minute please.

శ్రీ కె. కళా వెంకటరావు (ఎచ్చెర్ల)ః అధ్యక్షా, జలయజ్ఞం గురించి చెబుతున్నారు. జలయజ్ఞంలో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 20 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. ఇదే అసెంబ్లీలో తమరు కూడా ఉన్నారు. 2006వ సంవత్సరం బడ్జెట్ సెషన్‌లో అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు జలయజ్ఞాన్ని ప్రవేశపెట్టి, తోటపల్లి రిజర్వాయరు రూ.480 కోట్లది 2007వ సంవత్సరం, జూలై నెల కల్లా ఖరీఫ్‌కు నీళ్లు ఇస్తామని

చెప్పిన ఈ పెద్దమనుషులు లక్షకోట్లు రూపాయలు ఖర్చుపెట్టి, ఈరోజుకి కూడా ఒక ఎకరానికి నీరు లేదు. ఇంకా 130 కోట్లు రిలీజ్ చేయాలి సార్...

(ప్రతిపక్ష సభ్యులు కొంతమంది లేచి తన సీట్ల వద్ద నిలబడ్డారు)

MR. SPEAKER: Please be seated..

శ్రీ కె. కళా వెంకటరావుః అందుకోసం జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసిన వీళ్లు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని మీ ద్వారా ప్రజలకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డిగారూ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మీ సహకారంతో ఏదో ఒక విధంగా అడ్డు తగలాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు చాలా కష్టపడుతున్నారు.

(అధికార పార్టీ సభ్యులు కొంతమంది లేచి తమ సీట్ల వద్ద నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ః (జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) మీరు బాధ్యతాయుతంగా మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః మీరే మీ వైట్ పేపర్స్‌లో రాశారు. 41 ప్రాజెక్టులు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులున్నాయని...

(అధికార పార్టీ సభ్యులు కొంతమంది లేచి తమ సీట్ల వద్ద నిలబడ్డారు)

MR.SPEAKER: Jagan Mohan garu. I just advice you to be careful while making a comment. జగన్మోహన్‌రెడ్డిగారూ, మీరు బాధ్యతాయుతంగా మాట్లాడాలి.

(Interruptions from both the Parties)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఇందులో పోలవరం, ఉత్తరాంధ్ర సుజలాశ్రవంతికి సంబంధించి, రెండు ప్రాజెక్టులూ నేషనల్ ప్రాజెక్ట్స్ కింద వస్తున్నాయి కాబట్టి, వాటిని పక్కన పెడితే, ఈ 39 ప్రాజెక్టులున్నాయని, ఈ 39 ప్రాజెక్టులకు గానూ రూ.17,368 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే చాలు ప్రాజెక్టులు పూర్తవుతాయని చెప్పి, మీరే మీ వైట్‌పేపర్లో చెప్పారు.

(మైకు కట్ చేయబడింది)

(గౌరవ మంత్రిగారు శ్రీ కె. అచ్చెన్నాయుడుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారిని ఉద్దేశించి) మీరు బాధ్యతాయుతంగా మాట్లాడాలి. అచ్చెన్నాయుడుగారూ మాట్లాడండి.

శ్రీ కె. అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, గౌరవ సభాపతిని ప్రతీరోజూ కామెంట్ చేయడం ప్రతిపక్ష నాయకునికి అలవాటయింది. నిన్న కూడా కామెంట్ చేశారు. ఇంతవరకూ, ఈ శాసనసభలో సభ్యులుగా చూసుకుంటే ప్రతిపక్షనాయకులకు ఒక గంట సమయం మాత్రమే దొరుకుతుంది. ఈరోజు మీరు కేటాయించిన సమయం ఒక గంట. ఉ. 11 గంటలకు మొదలుపెట్టి ఇప్పుడు సమయం మధ్యాహ్నం 1.30 అవుతుంది. రెండు గంటలు సేపు మాట్లాడి, ఈరోజు మళ్లీ మీ మీద కామెంట్ చేస్తున్నారు. ఈరోజు స్పీకర్‌గారిని ఏదో భయపెట్టి, కామెంట్లు చేసి, అసెంబ్లీని లోబరుచుకోవాలని, మొత్తం సమయాన్నంతా తీసుకోవాలని చూస్తున్నారు. ఇది సరైన విధానం కాదు. మీరు కూడా కఠినంగా ఉండాలి. మీరు ఆయనమీద తప్పనిసరిగా యాక్షన్ తీసుకోవాలని ఈ సందర్భంగా మేం కోరుతున్నాం. ఎందుకంటే, ప్రతిపక్షానికి కేటాయించిన సమయం ఒక గంటే, కానీ రెండు గంటల వరకు మాట్లాడారు. ఉన్నది లేనట్టుగా, అన్నీ ***మాట్లాడారు. శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారికి గాని, ఆయన తండ్రికి గాని రుణమాఫీ మీద గానీ, రైతుల గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు వాళ్లకు లేదు. రుణమాఫీ వద్దన్నటువంటి వ్యక్తులు వాళ్లు. రుణమాఫీ చేయలేం అనే వ్యక్తులు. రాష్ట్రంలో ఉన్న రైతాంగం, ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మీరు చూడండి. మేం చేసి నిరూపిస్తాం. రుణమాఫీ చేయలేని వ్యక్తులు ఈరోజు మాట్లాడటం భావ్యం కాదు. ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. తప్పనిసరిగా ఈ అధికారాన్ని ఉపయోగించుకుని రైతాంగానికి, మహిళలకు ఏదైతే మాట ఇచ్చామో.. ఒక వేళ మాట తప్పితే, ఇది ప్రజాస్వామ్యం. రేపు ఎన్నికలకు వెళ్తాం. ప్రజలే నిర్ణయిస్తారు, అంతవరకు మీరు ఓపిక పట్టండి. మేం తప్పనిసరిగా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షనాయకులు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ః (శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారిని ఉద్దేశించి) Please conclude. I will just give you only Five minutes.

(అధికార పార్టీ సభ్యులు కొంతమంది లేచి తమ సీట్ల వద్ద నిలబడ్డారు)

MR. SPEAKER: Please co-operate, please be seated.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మామూలుగా సంవత్సరం మొత్తానికి బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ అనేది మోస్ట్ ఇంపార్టెంట్ పార్ట్. అటువంటి బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ గురించి మాట్లాడుతుంటే వినే ఓపిక కూడా లేకపోతే, దాన్ని కూడా వక్రీకరిస్తే..

(సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిగారిని కోరారు)

MR.SPEKAER: You have taken enough time Mr.Jagan Mohan Reddy garu. Please be seated.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ ప్రజలందరూ చూస్తున్నారనే విషయాన్ని మర్చిపోవద్దు. వైట్ పేపర్స్‌ను ప్రభుత్వమే రిలీజ్ చేస్తూ చెప్పింది. 39 ప్రాజెక్టులున్నాయి. 54లో 13 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, 14 ప్రాజెక్టులు పాక్షికంగా నీళ్లు ఇచ్చేవి, ఇవి గాక, ఇంకా పాక్షికంగా ఉన్న 14 ప్రాజెక్టులను కలుపుకుంటే 41 ప్రాజెక్టులవుతాయని. వీటిలో పోలవరం, ఉత్తరాంధ్ర సుజలాశ్రవంతి నేషనల్ ప్రాజెక్టులుగా ఉన్నాయి కాబట్టి, వాటిని పక్కన పెడితే 39 ప్రాజెక్టులవుతాయి. ఈ 39 ప్రాజెక్టులను పూర్తిచేయాలంటే రూ.17,368 కోట్లు కావాలని మీరే మీ వైట్ పేపర్లలో రాశారు. వైట్ పేపర్లరో ఇప్పటికి రూ.41,434 కోట్లు పూర్తిగా ఖర్చు చేశారని రాశారు. మిగతా రూ.17,368 కోట్లు మాత్రం ఖర్చు చేస్తే చాలు. మరో 26 లక్షల ఎకరాల ఆయుకట్టు కొత్తది వస్తుందని మీరే రాశారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే 70 శాతం ఆల్‌రెడీ అయిపోయింది. కేవలం 30 శాతం ఉన్నాయి. ఈ 30 శాతం మీద కాస్త దృష్టి పెడితే రైతులకు మంచి జరుగుతుంది కాబట్టి చెబుతున్నాను.

(మైకు కట్ చేయబడింది.)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please be seated. I told you to conclude. Please conclude. You have taken two hours time.

....

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిః అధ్యక్షా, దాదాపుగా 50 నిముషాలపాటు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతుంటే అడ్డుతగిలి, ఇక సమయమైపోయింది అని ప్రతిపక్ష నాయకుడినే మాట్లాడించే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఒక wrong precedent ....

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, జగన్ మోహన్ రెడ్డి గారూ... ప్లీజ్.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిః రేపొద్దున్న మీరు ఇటువైపుకు వస్తారు, మేము అటువైపుకు వస్తాం. అప్పుడు స్పీకర్ ఛైర్‌లో మావాళ్ళుంటారు...

మిస్టర్ స్పీకర్ః దట్స్ ఓకే. ప్లీజ్. జగన్ మోహన్ రెడ్డి గారూ, మీ హుందాతనాన్ని కాపాడుకోవాలి. Please. You are an opposition leader. You have to observe your dignity.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిః అధ్యక్షా, లీడర్ ఆఫ్ ద అపోజిషన్ బడ్జెట్‌ను ఇనిషియేట్ చేస్తూ మాట్లాడేటప్పుడు కూడా, మీరు సమయాన్ని కేటాయించని పరిస్థితి చూస్తూంటే....

మిస్టర్ స్పీకర్ః మీకు ఇప్పటికే రెండు గంటల సమయమిచ్చాను.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిః ఎక్కడ అధ్యక్షా, 50 నిముషాలపాటు మీరు ఇంటరప్షన్స్‌కి ఇచ్చారు. ఇచ్చిన తరువాత మీరు మాట్లాడమంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?

మిస్టర్ స్పీకర్ః ఓకే. ప్లీజ్. మీరు 10 నిముషాల్లో కంప్లీట్ చేయండి. ప్లీజ్ కోఆపరేట్. దయచేసి కూర్చోండి. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి).

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిః అధ్యక్షా, 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం క్రింద, 52 లక్షల ఎకరాలు ఆయకట్టుక్రిందకు తీసుకురావడం, 21 లక్షలు స్టెబిలైజేషన్, 54 ప్రాజెక్టులు అని ఇంతకుముందే చెప్పారు. ఇప్పటివరకు 13 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, 14 పాక్షికంగా పూర్తయ్యాయని కూడా చెప్పారు. అధ్యక్షా, కేవలం రూ.4500 కోట్లు ఖర్చు చేస్తే, 9 ప్రాజెక్టులు పూర్తవుతాయి. 15 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుంది. ఆ ప్రాజెక్టుల పేర్లు చెప్తాను. మంత్రులెవరైనా ఉంటే దయచేసి నోట్ చేసుకోవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

అధ్యక్షా, తోటపల్లి బ్యారేజ్ అంచనా వ్యయం రూ.851.90 కోట్లు, ఖర్చు చేసింది రూ. 609 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 93 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది 76 శాతం, కావలసిన నిధులు రూ.242 కోట్లు, మీరు కేటాయించింది కేవలం

రూ.20 కోట్లు. ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు 70,000 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

వెంకటగిరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్-అంచనా వ్యయం రూ.124 కోట్లు, ఖర్చు చేసింది రూ. 85 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 100 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది 73 శాతం, కావలసిన నిధులు రూ.32 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రు.15 కోట్లు. ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు 19,109 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

వెలిగొండ ప్రాజెక్టు- అంచనా వ్యయం రూ.5,550 కోట్లు, ఖర్చు చేసింది రూ. 3,501 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 66.39 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది 53.54 శాతం, కావలసిన నిధులు రూ.1,649 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రూ.76 కోట్లు.ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు 4,47,300 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

గుండ్లకమ్మ ప్రాజెక్టు - అంచనా వ్యయం రూ.592 కోట్లు, ఖర్చు చేసింది రూ. 579 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 100 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది 100 శాతం, కావలసిన నిధులు రూ.12.20 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రూ.5 లక్షలు. ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు 20,000 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

హంద్రీనీవా ప్రాజెక్టు-రెండవ దశ - అంచనా వ్యయం రూ.6850 కోట్లు, ఖర్చు చేసింది రూ. 6518 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది ఫేజ్1-86 శాతం, ఫేజ్2-62 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది ఫేజ్1-99 శాతం, ఫేజ్2-67 శాతం, కావలసిన నిధులు రూ.332 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రు.100 కోట్లు మాత్రమే. దీనివల్ల ఫేజ్1 లో 1,85,000 ఎకరాలు కొత్త ఆయకట్టు వినియోగంలోకి వస్తుంది, ఫేజ్2లో 4,40,000 ఎకరాలు కొత్త ఆయకట్టు వినియోగంలోకి వస్తుంది. దయచేసి, ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాను.

పులివెందుల బ్రాంచ్ కెనాల్ - అంచనా వ్యయం రూ.657 కోట్లు, ఖర్చు చేసింది రూ.204 కోట్లు, హెడ్‌వర్క్స్ పనులు ఇంకా జరగలేదు, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది 88 శాతం, కావలసిన నిధులు రూ.433 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రూ.27 కోట్లు. ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు దాదాపుగా 15,000 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

గురు రాఘవేంద్ర ప్రాజెక్టు - అంచనా వ్యయం రూ.508 కోట్లు, ఖర్చు చేసింది రూ.384 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 60 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది

5 శాతం, కావలసిన నిధులు రూ.123 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రూ.15 కోట్లు. ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు 19,406 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

గాలేరు-నగరి ప్రాజెక్టు-రెండు దశలుః- అంచనా వ్యయం రూ.7,465 కోట్లు, ఖర్చు చేసింది రూ. 3,918 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 100 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది ఫేజ్1-97 శాతం, ఫేజ్2-23 శాతం, కావలసిన నిధులు రూ.989 కోట్లు, మీరు కేటాయించింది కేవలం రు.55 కోట్లు మాత్రమే. దీనివల్ల ఫేజ్1 లో 1,55,000 ఎకరాలు కొత్త ఆయకట్టు వినియోగంలోకి వస్తుంది, ఫేజ్2లో 1,03,000 ఎకరాలు కొత్త ఆయకట్టు వినియోగంలోకి వస్తుంది. దయచేసి, ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాను.

గండికోట ప్రాజెక్టు – అంచనా వ్యయం రూ.2,059 కోట్లు, ఖర్చు చేసింది రూ.1,398 కోట్లు, హెడ్‌వర్క్స్ కంప్లీట్ అయ్యింది 70 శాతం, మెయిన్ కెనాల్ కంప్లీట్ అయ్యింది 84 శాతం, కావలసిన నిధులు రూ.661 కోట్లు, మీరు కేటాయించింది సున్నా. ఈ ప్రాజెక్టువల్ల వినియోగంలోకి వచ్చే ఆయకట్టు 56,900 ఎకరాలు. దయచేసి ఆలోచించండి.

అధ్యక్షా, ఇవన్నీ నేను ఎందుకు చెప్తున్నానంటే, రూ.4,500 కోట్లు ఖర్చు చేస్తే, 15 లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తది వచ్చే పరిస్థితి ఉంటే, మీరు కేటాయింపులు చేసింది కేవలం రూ.310 కోట్లు మాత్రమే. కాబట్టి దయయుంచి ఆలోచన చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఎస్. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అదేమాదిరిగా అధ్యక్షా, ఎఐబిపి క్రింద కూడా కొన్ని ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.

(గౌరవ నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసినదిగా గౌరవ సభాపతిగారిని కోరసాగారు)

ఎఐబిపి క్రింద కొనసాగుతున్న ఈ ప్రాజెక్టుల్లో, దాదాపుగా ....

మిస్టర్ స్పీకర్ః వన్ మినిట్ ప్లీజ్.... ఎస్ మినిస్టర్ ఫర్ ఇరిగేషన్.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, జగన్ మోహన్‌రెడ్డి గారు, జలయజ్ఞం పేరు మీద లక్ష కోట్లు ఖర్చు పెట్టామని చాలా గొప్పగా చెప్తున్నారు. ఈరోజు వెనకబడ్డ కరువు సీమ రాయలసీమ ప్రాంతానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 10,000 క్యూసెక్కులు

పంపిద్దామంటే, ఆ కాలువల్లో నీరు వెళ్ళడం లేదు. వెనకబడ్డ అనంతపురం ప్రాంతంలో వెయ్యి క్యూసెక్కులు పంపిద్దామంటే... హంద్రీ-నీవా, గాలేరు-నగరిలో నీళ్ళు వెళ్ళడంలేదు. గాలేరు-నగరిలో కనీసం 100 క్యూసెక్కులు పంపిద్దామంటే... వీళ్ళు *** కాంట్రాక్టర్లు దళారుల్లాగా...

(ప్రతిపక్ష సభ్యులందరూ ఒక్కసారిగా వారి వారి సీట్లలోంచి లేచి నిలబడి తీవ్రమైన అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

దోచుకుని... ఇవాళ నీతి కబుర్లు చెప్తున్నారు. ఇవాళ వెనకబడ్డ ప్రాంతమైన రాయలసీమ ప్రాంతాల్లో నీళ్ళు వెళ్ళలేని పరిస్థితి ఉంటే, ఎవరైతే కొంతమంది దళారులు దోచుకున్నారో, వాళ్ళు *** దోచుకున్నారు. అధ్యక్షా, ఇవాళ జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు. అవన్నీ కక్కిస్తాం.

(ప్రతిపక్ష సభ్యులందరూ వెల్‌లోనికి వచ్చి శాసనసభ్యులను *** అంటూ గౌరవ సభాపతి గారికి తెలియపరచసాగారు.)

మిస్టర్ స్పీకర్ః మీరు క్లారిఫికేషన్ ఇచ్చేటప్పుడు... (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారినుద్దేశించి) watch your language. Please watch your language. Unparliamentary words will be removed from the records. Yes. Jagan Mohan Reddy garu. Only few minutes.

(ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతి గారిని కోరారు)

Yes, Minister for Finance. Please be brief.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నాను. గత బి.ఏ.సి. సమావేశంలో టైం-అలాట్‌మెంట్ గురించి డిస్కస్ చేశాం. మంత్రులకు ఇచ్చిన సమయాన్ని తీసివేయగా, మిగిలిన సమయాన్ని, మిగతా పొలిటికల్ పార్టీలకు ప్రపోర్షనేట్‌గా ఇవ్వమని అడిగారు. అలాగే ఇవ్వాలని కూడా నిర్ణయించడం జరిగింది. అలా ప్రపోర్షనేట్‌గా సమయాన్ని కేటాయించినట్లైతే, వైఎస్సార్‌సీపీకి ఎంత సమయం కేటాయించవచ్చు? తెలుగుదేశం పార్టీకి ఎంత సమయం కేటాయించవచ్చో కూడా అంచనాకు రావడం జరిగింది. ఇప్పటికే గౌరవ ప్రతిపక్ష నాయకులు దాదాపు రెండు గంటల సమయానికి మించి మాట్లాడారు.

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారు గౌరవ సభాపతి వారి చైర్ వద్దకు వెళ్ళి, వారికి దగ్గరగా, చిన్నగా ఏదో చెప్పడం కనిపించింది)

అందుచేత, వాళ్ళకు కేటాయించబడిన సమయమెంత? ఆ సమయంలో ప్రతిపక్ష నాయకులు ఒక్కరే మాట్లాడతారా? సమయం లేకపోతే వారి సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వరా?... ఎందుకంటే, మా సభ్యులు కూడా మాట్లాడాలి. మా సమయాన్ని మేము కూడా ఉపయోగించుకోవాలి. బడ్జెట్‌పై చర్చించడానికి ఇవాళ చివరి రోజు. రేపు సమాధానం ఇవ్వాలి. అందుచేత, సమయాన్ని రెగ్యులేట్ చేయవలసిందిగా గౌరవ సభాపతిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దయచేసి వినండి. నెహ్రూ గారూ..., మీ పార్టీకి కేటాయించబడిన సమయం దాదాపు రెండున్నర గంటలు వచ్చింది. ఆ సమయం మొత్తం మా నాయకుడే మాట్లాడతారని మీరు అన్నారు. ఇది సమంజసం కాదు. Maximum time he can take. But, let other members of your party also have to speak.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు మా అందరి బదులుగా మా నాయకుడు మాట్లాడతారు. మాకేమే అభ్యంతరం లేదు అని గౌరవ సభాపతిగారికి వారి వారి స్థానాల్లో నిలబడి తెలుపసాగారు)

అది మీక్కూడా మంచిది కాదు. జగన్ మోహన్ రెడ్డి గారూ, please conclude in another 3-4 minutes.

...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: బడ్జెట్ సమావేశాలు జరుగుతూ ఉంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మాట్లాతుంటే మైక్ కట్ చేసే పరిస్థితి నేను ఎక్కడా చూడలేదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులు వాదోపవాదాలు చేసుకున్నారు)

MR.SPEAKER: There is a convention.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: మంత్రి గారు ఏదేదో మాట్లాడారు. వారి మాటలను ప్రజలు కూడా వింటున్నారు. రూ.4,500 కోట్లు ఖర్చు చేస్తే 15 లక్షల ఎకరాలు ఆయకట్టు వస్తుందని అడుగుతున్నాం. కాని రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారు. రైతులను ఆదుకోవాలని అంటే సంబంధం లేని మాటలు మాట్లాడుతున్నారు. వాటిని వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను.

ఏఐబీపీ క్రింద కొన్ని ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. వీటిపై కూడా శ్రద్ధ వహించాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మూడింట రెండు వంతులు కేంద్రప్రభుత్వ నిధులు వస్తాయి, మూడింట ఒక వంతు మాత్రమే మనం పెట్టుకోవాలి.

గుండ్లకమ్మ ప్రాజెక్టుకు సంబంధించి అంచనా వ్యయం రూ.592 కోట్లు అయితే రూ.579 కోట్లు ఖర్చు చేశారు. వందశాతం హెడ్ వర్క్ పూర్తి అయ్యాయి, మెయిన్ కెనాల్ వంద శాతం పూర్తి అయ్యింది. కాని కావలసిన నిధులు రూ.12.20 కోట్లు, కేటాయింపు చేసింది రూ.5 కోట్లు మాత్రమే. ఈ ప్రాజెక్టు వినియోగంలోకి వస్తే 20,000 ఎకరాలకు నీరు వస్తుంది.

తోటపల్లి ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.851 కోట్లు, ఖర్చు చేసింది రూ.609 కోట్లు. . .

(బెల్)

మిస్టర్ స్పీకర్ః శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు మీరు అడిగిన సమయం కూడా ఇచ్చేశాను, సమయం మించిపోయింది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి వారి నాయకుడు మాట్లాటడానికి ఇంకా సమయం కేటాయించాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, పద్నాల్గవ శాసనసభా సమావేశాలు, ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత. . . . .

(ప్రతిపక్ష సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః మీరు (వెల్‌లోకి వచ్చిన ప్రతిపక్షసభ్యులనుద్దేశించి)తీసుకున్న సమయం తీసుకున్నారు. ఇంకా సమయం కేటాయించలంటే ప్రధాన ప్రతిపక్షంలో చాలా మంది సీనియర్ సభ్యులున్నారు. సభా ప్రతిపక్ష నాయకుడు అంతులేని సమయాన్ని తీసుకుంటానంటే Leader of the House also observes his time. kindly you have to observe your time ఇందాక నేను పొరపాటున కోట్ చేశాను, మీకు ఇచ్చిన సమయం గంటన్నర, దానికి మీరు ఒప్పుకున్నారు. మీరు సమయాన్ని పాటించకుంటే బడ్జెట్ చర్చ పూర్తి కాదు. ఎందుకంటే చాలా సబ్జెక్ట్స్ ఉన్నాయి.

(Interruptions from both the Parties)

You have to co-operate. This is not the way. You are given totally one and half hour time. How much more time do you want to take? Excluding interventions you have taken 1.45 minutes time.

(YSRC Party Members trooped into the Well of the House)

ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఎంతైనా సమయం తీసుకుంటానంటే అది సరైనా పద్ధతి కాదు. Leader of the House also observes his time. Already two days of time has been wasted. You have to conclude and allow others also to speak. మీకున్న రైట్ వారికీ ఉంది. మీ సమయాన్ని మీరు ఉపయోగించుకున్నారు. ఎంత సమయం కావాలనుకుంటున్నారు. You conclude in three minutes, otherwise you can not. . శ్రీ జ్యోతుల నెహ్రూ గారు మీ నాయకుడు 10 నిమిషాలలో చర్చ పూర్తి చేస్తానన్నారు 10 నిమిషాలే గాక అదనంగా 10 నిమిషాలు తీసుకున్నారు. Let your Leader conclude within five minutes. Ask him to complete in five minutes. ప్రతిఒక్కరికీ సమయం ఉంటుంది. ఎవరికి వచ్చిన సమయం వారు ఉపయోగించుకోవాలే తప్ప ఎవరికి తోచినంత సమయం వారు తీసుకోడానికి వీలు లేదు. Everyone has right in the House.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, శాఖల వారీగా కేటాయింపులు అన్నది బడ్జెట్‌లో చాలా ప్రాముఖ్యత గల విషయం. ఏయే శాఖలకు ఎంత బడ్జెట్ కావాలో ప్రజలకు తెలియాల్సిన అవసరం చాలా ఉంది. ఈ పాయింట్ ప్రధాన ప్రతిపక్షంగా మేము చెప్పాల్సిన ధర్మం ఉంది, వినాల్సిన బాధ్యత అధికారపక్షానికి ఉంది. అది వినే ఓపిక లేకుంటే బడ్జెట్‌కు అర్థం ఏముంటుంది?

MR.SPEAKER: Complete it in time. Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, తోటపల్లి ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.851.90 కోట్లు, ఖర్చు చేసిసింది రూ.609 కోట్లు. . . . .

(ఈ సందర్భంలో ఆర్థికశాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడడానికి తనకు అవకాశమివ్వాలని సభాపతిని కోరసాగారు)

SRI. YANAMALA RAMAKRISHNUDU: My point of clarification is very clear. బడ్జెట్ చర్చ, బడ్జెట్ సమాధానం ఇచ్చేటప్పుడు ఆర్థికశాఖా మంత్రికి టైం లిమిట్ ఉండదు, ప్రతిపక్ష నాయకుడికి, సభ్యులందరికీ సమయపాలన పాటించాల్సి ఉంటుంది. That's what our Rule says. This has to be followed by the Opposition Leader.

(ప్రతిపక్షసభ్యుల నుంచి సభకు అంతరాయం)

MR.SPEAKER: Please, utilize your time.

(ప్రతిపక్షసభ్యులు వెల్‌లో నుంచి తిరిగి వారి వారి స్థానాల్లో కూర్చున్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఇప్పుడు అధికారపక్షం వారు ఏదైతే చెపుతున్నారో రేపు వారికి కూడా ఇదే వర్తిస్తుంది. తోటపల్లి ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.851.90 కోట్లు, ఖర్చు చేసింది రూ.609 కోట్లు, కావలసింది రూ.240 కోట్లు, కేటాయింపు చేసింది రూ.20 కోట్లు. ఈ ప్రాజెక్టు వలన 77 వేల ఎకరాలు వినియోగంలోకి వస్తాయి. తాటిపూడి ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ.526 కోట్లు, ఖర్చు చేసింది రూ.470 కోట్లు, హెడ్ వర్క్ పూర్తిగా అయిపోయాయి. మెయిన్ కెనాల్ 99 శాతం పూర్తి అయినది. కావలసింది రూ.55 కోట్లు, కేటాయింపు చేసింది రూ.15 కోట్లు. ఈ ప్రాజెక్టు వలన 61,600 వేల ఎకరాలు వినియోగంలోకి వస్తాయి. తారకరామ ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ.220 కోట్లు, ఖర్చు చేసింది రూ.121 కోట్లు, హెడ్ వర్క్ 54 శాతం పూర్తి అయ్యింది. మెయిన్ కెనాల్ 41 శాతం పూర్తి అయినది. కావలసింది రూ.98 కోట్లు, కేటాయింపు చేసింది రూ.37 కోట్లు. ఈ ప్రాజెక్టు వలన 16,000 వేల ఎకరాలు వినియోగంలోకి వస్తాయి. ఈ ప్రాజెక్టులన్నీ ఏఐబీపీ ప్రాజెక్టులు కనుక శ్రద్ధ చూపించాల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: That's O.K. All the objections whatever you have please send to the Government.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు మరలా వెల్‌లోకి వచ్చి వారి నాయకుడు మాట్లాటడానికి ఇంకా సమయం కేటాయించాలని సభాపతిని కోరసాగారు)

No more time please. మీరన్న మాట మీరు ఫాలో కావాలి. Please withdraw. What is this? మీరన్న మాటపై మీరు నిలబడకపోతే ఎలా? మీ దగ్గర ఏమైనా సూచనలు ఉంటే లిఖితపూర్వకంగా ప్రభుత్వానికి పంపండి. They will take. Please withdraw. Kindly confine to five minutes please. Only five minutes will be given.

(ప్రధాన ప్రతిపక్షసభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

…

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మాకు కేటాయించిన టైమ్‌లో ఎవరెవరు మాట్లాడతారు, ఎంత సేపు మాట్లాడతారు అన్నది మేం డిసైడ్ చేసుకునే అంశం. దాని గురించి వాళ్లెవరు చెప్పడానికి? అలా చెప్పే అధికారం వాళ్లకు లేదు. చంద్ర బాబు నాయుడు గారు ఇంత సేపు మాట్లాడాలి అని మేమంటే వాళ్లు ఒప్పుకుంటారా?

( పలువురు వైయస్సార్సీపీ సభ్యులు వెల్‌లోకి ప్రవేశించి అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Please be seated. దయచేసి వెళ్లి కూర్చోండి. Please listen. దయచేసి కూర్చోండి....

(Interruptions)

No, please. దయచేసి కూర్చోండి.... ప్లీజ్ దయచేసి కూర్చోండి...

MR. SPEAKER: I request all the Members to withdraw from the Well of the House. Please... దయచేసి మీ స్థానాల్లో కూర్చోండి. Please withdraw. Please withdraw from the Well of the House. దయచేసి కూర్చోండి..... దయచేసి కూర్చోండి.... ప్లీజ్......

(Interruptions)

Jagan Mohan Reddy garu, you are the Leader of the Opposition. జగన్మోహన్ రెడ్డి గారూ, ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మీకు కేటాయించిన టైమ్‌ను మీరొక్కరే వాడుకుంటామంటున్నారు. It is a democracy. జగన్మోహన్ రెడ్డి గారూ మీరు ఎక్కువ టైమ్ తీసుకోవచ్చు కాని మిగతా సభ్యులెవ్వరూ మాట్లాడరు నేనొక్కణ్ణే మాట్లాడతాననేది కరెక్ట్ కాదు. You have to conclude within three to four minutes. Please conclude within three to four minutes.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నేను దయవుంచి తెలుగుదేశం సభ్యులకు ఒక విషయం చెప్పదలచుకున్నాను. మా పార్టీలో ఎవరు మాట్లాడాలనేది మేం డిసైడ్ చేసుకుంటాము. మా పార్టీలో ఎవరు మాట్లాడాలి, ఎంత సేపు మాట్లాడాలని చెప్పే అధికారం ఏ ఒక్కరికీ లేదని మాత్రం ఆన్ రికార్డ్ నేను చెప్పదలచుకున్నాను.

MR. SPEAKER: Please. No.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మేం కూడా ఇదేమాదిరిగానే చంద్ర బాబు నాయుడు గారు ఇంతసేపే మాట్లాడాలంటే ఒప్పుకుంటారా అధ్యక్షా? వాళ్లు ఒప్పుకోనప్పుడు మేం ఎందుకు ఒప్పుకోవాలి అధ్యక్షా,? మా పార్టీకిచ్చే టైమ్ మాకివ్వండి. మా పార్టీకిచ్చే టైమ్ మాకిచ్చినప్పుడు ఎవరు మాట్లాడాలో మేం డిసైడ్ చేస్తాం. వేరే వాళ్లు ఎట్లా చెప్పగలుగుతారు అధ్యక్షా?

MR. SPEAKER: Please listen to me. కాని ఇంతవరకు పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో కాని, అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌లో కాని ఇది గుడ్ ప్రాక్టీస్ కాదు. మీకిచ్చిన టైమ్ మీరు ఉపయోగించుకోవచ్చు. కాని నేనొక్కణ్ణే మాట్లాడతాననడం మంచి పద్ధతి కాదు. దయచేసి గమనించండి. Kindly go back to the records. You have taken the maximum time

to speak. But other Members also have to speak. You have to allow other Members also to speak.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఈ పర్టిక్యులర్ టాపిక్ మీద అవసరమైతే నేను ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధంగా వున్నాను. ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్దంగా వున్నాను. మా పార్టీ మా ఇష్టం. మాకు చెప్పే అధికారం ఏ ఒక్కరికీ కూడా లేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః మీ మెంబర్స్ చెప్పారు మా లీడర్‌కి ఫైవ్ మినిట్స్ టైమ్ ఇవ్వమని. అందుకే మీకు టైమ్ ఇవ్వడం జరిగింది. మీరు సహకరించాలి. మీకు కేటాయించిన టైమ్‌ను ఏ విధంగా వాడుకుంటారో మీ ఇష్టం. మిగతా పార్టీ వారికి కూడా అవకాశమివ్వాలి కాబట్టి మీరు కన్‌క్లూడ్ చెయ్యాల్సిన అవసరముంది.

SRI Y.S. JAGAN MOHAN REDDY: I am not yielding. సభ జరపాలని మీకుంటే, ఇలా చెప్పడం మంచిదికాదు.

MR. SPEAKER: No. తప్పకుండా సభ జరగాలి. సభ జరగడానికి మీరు కూడా సహకరించాలి.

(Interruptions)

Whatever time allotted to you is misused. You have wasted your time.

Please conclude within five minutes. Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, గంట పాటు నాకు అంతరాయం కలిగించారు. మేము గమ్మనున్నాము. అలాగే మాటి మాటికీ నాకు మైకు కట్ చేస్తున్నారు. మీరుకావాలంటే లెక్క వేయండి. ఇలాంటిది డెమోక్రసీలో ఎక్కడైనా వుంటుందా? ఇంటరప్షన్స్ పోను నేను ఎంత సేపు మాట్లాడానో లెక్క చూడండి ఒక్కసారి.

MR. SPEAKER: Leader of the Opposition, please conclude. Please co-operate and conclude. Please co-operate.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అదేవిధంగా అధ్యక్షా, ఒకసారి డిపార్ట్‌మెంట్‌వైజ్‌గా కేటాయింపులు చూసినట్లయితే..... నిజంగా ప్రజలు ఎదురు చూస్తున్నారు అధ్యక్షా, దయచేసి వినండి.... వడ్డీ లేని రుణాల విషయంలో మీరు కేటాయింపులు చేసింది రు. 599 కోట్లు. అధ్యక్షా, నాకు తెలియకఅడుగుతున్నాను. బడ్జెట్ స్పీచ్‌లో శ్రీ యనమల రామకృష్ణుడు గారు మాట్లాడుతూ బ్యాంకులు ఈ సంవత్సరానికి రు. 56 వేల కోట్లు రుణాలుగా ఇవ్వడానికి సిద్ధంగా వున్నారని చెప్పారు. వాళు సిద్ధంగా వున్నారన్న అంశం గమనంలోకి తీసుకున్నా 56

వేల కోట్ల క్రాప్ లోన్స్ వున్నాయి. రు. 14 కోట్ల డ్వాక్రారుణాలు, రెండు కలిపి వడ్డీలతో సహా కనీసం రు. 64 కోట్లని అనుకున్నా, ఇందులో స్టేట్ గవర్నమెంటు గతంలో ఇస్తామన్న విధంగా వడ్డీ లేని రుణాలపై నాలుగు శాతం వడ్డీ పోగాకనీసం స్టేట్ గవర్నమెంటు కట్టవలసివున్నది మొత్తం 64 వేల కోట్లు ఇన్‌టూ నాలుగు శాతం లెక్కేస్తే రు.2560 కోట్ల ను వడ్డీ కింద ఇవ్వాల్సివస్తుంది. కాని కేటాయింపులు చూస్తే మాత్రం రు. 599 కోట్లుంది. దయచేసి కరెక్ట్ చేసుకోవలసిందిగాప్రార్థిస్తున్నాను.

ఇక పెన్షన్ల విషయానికొస్తే రూరల్ డెవలప్‌మెంట్ వెబ్‌సైట్ నుంచి తీసుకొచ్చిన వివరాల ప్రకారం రాష్ట్రంలో ఇవ్వాళ 43,11,680 మంది పెన్షన్‌దార్లున్నారు. అయితే బడ్జెట్‌లో వాళ్లకు మీరు కేటాయించిన మొత్తం రు. 130 కోట్లు మాత్రమే. దీని ప్రకారం చూస్తే ఇప్పటికే ఐదు నెలలు అయిపోయింది కాబట్టి 130 కోట్ల చొప్పున ఐదు నెలలకు రు. 650 కోట్లు అవుతుంది. అక్టోబర్ నుంచి నెలకు వెయ్యిరూపాయలు చేస్తామని మీరు చెప్పడంజరిగింది. దాని ప్రకారం నెలకు రు. 440 కోట్లవుతుంది. 15 లక్షల కొత్త పెన్షన్ల గురించి నేను మాట్లడడం లేదు. ఉన్న వాటి గురించే నేను మాట్లాడుతున్నాను కాబట్టి రు.440 కోట్ల చొప్పున ఏడు నెలలకు రు.3,080 కోట్లు ప్లస్ గత ఐదు నెలలకు సంబంధించిన రు.650 కోట్లు వేసుకుంటే రు. 3,730 కోట్లు బడ్జెట్‌లో కేటాయించవలసి వుండగా మీరు కేవలం రు. 1,338 కోట్లు మాత్రమే కేటాయిచారు. దానిని పెంచాల్సిన అవసరమున్నది.

అధ్యక్షా, పదవ పిఆర్‌సి ప్రస్తావన బడ్జెట్‌లో ఎక్కడా కనపడలేదు. ధరలు మండిపోతున్నందువల్ల సగటు ఉద్యోగి బ్రతుకు భారమవుతున్నది. జూలై ఒకటి, 2013 నుంచి పదవ పిఆర్‌సి అమలు కావలసివున్నా సంవత్సరం దాటిపోయినా కొత్త పిఆర్‌సి ఎప్పుడు వస్తుందోనని ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కొత్త వేతనాలు అందుతాయని, కొత్త రాష్ట్రంలో కొత్త బడ్జెట్ కొత్త పిఆర్‌సి అమలుకు నిధులు కేటాయిస్తారని ఎదురు చూస్తున్న ఉద్యోగులకు తీవ్ర నిరాశే మిగిలింది. నివేదిక ప్రభుత్వానికి అంది రెండు నెలలు దాటింది. ఇప్పటికీ ప్రభుత్వం దానిని బయటపెట్టలేదు. వెంటనే నివేదిక బయటపెట్టి ఉద్యోగ సంఘలతో చర్చలు ప్రారంభించండి. వీలైనంత త్వరగా పిఆర్‌సి అమలు చేసి నాలుగు లక్షల మంది ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఆసరాగా నిలబడమని నేను ప్రార్థిస్తున్నాను. పెన్షనర్ల పరిస్థితి మరీ ఘోరంగా వుంది. జీవితం మలిసంధ్యలో జరాభారాలు మోయలేక రాష్ట్రంలో 3,58,000 మంది పెన్షన్‌దార్లు సతమతమవుతున్నారు. పిఆర్‌సి కోసం వాళ్లుకూడా ఎదురు చూస్తున్నారు.

అధ్యక్షా, పవర్ సబ్సిడీకి సంబంధించి ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం 14,54,000 మోటార్ పంపుసెట్లున్నాయి. వీటిలో మూడు హార్స్‌పవర్ నుంచి పది హార్స్ పవర్ దాకా కరెంటు వినియోగిస్తున్నారు. యావరేజ్ కింద ఐదు హార్స్ పవర్ అని మనం అనుకున్నప్పటికీ

మీరంటున్నట్లు తొమ్మిది గంటల సరఫరా కాకున్నా ఏడుగంటల సరఫరా వేసుకున్నప్పటికీ గంటకు 5.2 యూనిట్లు ఖర్చవుతుంది. సగటున 5హెచ్.పి. గా తీసుకుంటే ముందు అనుకున్నట్లుగా రోజుకు తొమ్మిది గంటలు కాకపోయినా రోజుకు ఏడు గంటలు వేసుకొన్నా గంటకు **(బెల్)** హెచ్.పి. కి సుమారు 0.75 యూనిట్లు వినియోగమవుతుంది. **(బెల్)** ...

MR. SPEAKER: Please conclude. Please conclude. Your time is over. Please conclude. Your time is over.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః ఏమిటి అధ్యక్షా, డిపార్టుమెంటల్‌పరంగా చెబుతున్నా కూడా ఇలా చేస్తే ఎలా? రోజుకు ఏడు గంటల చొప్పున ఒక్కో హార్స్‌పవర్‌కు 0.75 యూనిట్లు చొప్పున 5 హెచ్.పి.కి గంటలకు 5.25యూనిట్లు అవుతుంది. ఈ లెక్కన హెచ్.పి.కి రోజుకు 26.25యూనిట్లు వినియోగం అవుతుంది. ఏడాదికి 300 రోజుల లెక్కన ఒక్కో పంపుసెట్టుకు 7,875యూనిట్లు కావాలి. ఈ లెక్కల రాష్ట్రంలోని పంపుసెట్లకు 14,54,000 యూనిట్లు కావాలి. యూనిట్ రూ.4 లెక్కన 14,54,000 యూనిట్లకు రూ.4,580 కోట్ల రూపాయలు కావాలి. కానీ మీరు బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ.3750కోట్లు మాత్రమే.

MR.SPEAKER: Please be stead.

(At this juncture, most of the Hon'ble Members belonging to YSR CP were on their legs.)

MR. SPEAKER: Yes. Please be seated. There is a limit. Gollapalli Surya Rao garu.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, బడ్జెట్ అంటే ప్రజలు చూసేది దీని కోసమే. డిపార్టుమెంట్ వారీగా ప్రభుత్వం కేటాయింపులు వినడానికి ఓపిక లేకపోతే నేను ఇక ఏమి చెప్పాలి.

(Interruptions)

Yes. Jagan Mohan Reddy garu, last words. Please conclude.

SRI Y.S. JAGAN MOHAN REDDY: This is not right. We are not yielding.

(At this juncture, most of the Hon'ble Members belonging to YSR CP entered the Well of the House.)

MR. SPEAKER: Please withdraw from the Well of the House. Please co-operate. దయచేసి కూర్చోండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, 14వ శాసనసభ................

MR. SPEAKER: I request all the Members to withdraw from the Well of the House and be seated in their seats.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు-ఎస్‌సి)ః అధ్యక్షా, రాష్ట్రం విభజించిన తర్వాత మొట్టమొదటి నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టబడిన మొట్టమొదటి బడ్జెట్ ఇది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగారు)

MR. SPEAKER: You have to co-operate with the Chair please.

(Interruptions)

మీరు చెప్పినంత సమయం ఇచ్చాను.

(Interruptions)

I am sorry.....

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, పరిపూర్ణమైన బడ్జెట్‌ను చదివిన తర్వాత సుమారు 173 వివిధ అంశాలతో....................

మిస్టర్ స్పీకర్ః నేను ఎన్నో సార్లు చెప్పాను. మీరు సహకరించండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, 173 అంశాల తర్వాత 174వ మాటగా ఈ రాష్ట్రం యొక్క బడ్జెట్‌ను మీరు ఆమోదించండి అని గొప్ప సూక్తిని ఉదహరిస్తూ విశ్రమించడానికి ముందు పయనించాల్సిన ఎన్నో మైళ్లు అనే మాటతో ఈ శాసనసభ ఈ నవ్యాంధ్రప్రదేశ్‌ను భావితరాలకు అందించే ఈ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రజలు ఆమోదిస్తున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి గౌరవ సభాపతితో వాగ్వాదం కొనసాగింపు)

ఈ బడ్జెట్‌లో అనేక మంది ఈ భారతదేశాన్ని ఏక మాటతో స్వాతంత్ర్యమే మనందరి లక్ష్యంగా.......

(అంతరాయం)

బ్రిటీష్ వారి చేతుల్లో నుంచి మన భారతదేశాన్ని మనం రక్షించుకోవాలని..............

MR. SPEAKER: You have to co-operate with the Chair please.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: మనల్ని మనమే పరిపాలించుకోవాలని స్వతంత్ర భారతదేశంగా ఉండాలనే మహాత్మా గాంధీ గారి స్ఫూర్తితో, గ్రామ స్వరాజ్యమే దేశానికి గొప్ప...............

MR.SPEAKER: All the members are requested.............

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: మహాత్మా గాంధీ గారి ఆలోచనతో గ్రామ స్వరాజ్య లక్ష్య సాధనలో నిర్మితమైన ఈ బడ్జెట్....................

(At this juncture the Hon'ble Members belonging to YSR CP were still standing in the Well of the House and started arguing with the Chair.)

మిస్టర్ స్పీకర్: మీ విధానంపై మీకు స్పష్టత ఉండాలి.

(అంతరాయం)

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: సమసమాజ స్థాపనే ధ్యేయంగా సమతాభావం, సమవాదం, మానవీయతతో ముందుకు సాగాలనే ఆలోచనతో క్రీస్తు పుట్టక ముందే గౌతమబుద్ధుడు ఇచ్చిన మహోన్నతమైన మాటలకు ఉటంకిస్తూ, ఆ సందేశాన్ని ఆధారంగా చేసుకొని నిర్మితమైనటువంటి ఈ బడ్జెట్, అదే విధంగా ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం శాసనసభకు జవాబుదారీగా ఉండాలనే...........

(అంతరాయం)

**MR. SPEAKER: Please withdraw from the Well of the House.**

**Now, the House stands adjourned to meet again at 9.00 A.M tomorrow.**

**(The House then adjourned at 1.45 P.M to meet again at 9.00 A.M on Tuesday, the 26th of August, 2014.)**